



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 27 మే 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 178

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం బహుళ. చవితి సా.4.52, పూర్వాషాఢ ఉ.10.25, వర్జ్యం సా.6.11 నుంచి 7.44 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం మ.12.22 నుంచి 1.14 వరకు తిరిగి మ.2.56 నుంచి 3.48 వరకు

## చైనాతో కలిసి
# పనిచేస్తాం

- దూకుడు తగ్గించిన తైవాన్ అధ్యక్షుడు
- ద్వీపదేశం చుట్టు చైనా సైనిక విన్యాసాలు
- తైవాన్ జలసంధిలో అలజడులను అంతర్జాతీయ సమాజం అంగీకరించదు



తైవాన్ కు నూతన అధ్యక్షుడు లాయ్ చింగ్-తె బాధ్యతలు స్వీకరిస్తూ చేసిన ప్రసంగంలో చైనా పై విరుచుకుపడ్డారు. ఈ విషయం బీజింగ్‌కు ఆగ్రహం తెప్పించిన విషయం తెలిసిందే. దీనికి ప్రతిస్పందనగా ఆ ద్వీపదీశం చుట్టూ డ్రాగన్ భారీ ఎత్తున సైనిక విన్యాసాలు చేపట్టింది. దీంతో లాయ్ చింగ్ దూకుడు కాస్త తగ్గించారు.చైనాతో కలిసి సమన్వయం చేసుకొంటూ.. పని చేసేందుకు సిద్ధమేనన్నారు. ఆదివారం ఓ సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.



## ఐపీఎల్-17 విజేత
# కోల్‌కతా

- సన్ రైజర్స్‌కు తీవ్ర నిరాశ
- ఫైనల్లో సన్ రైజర్స్ ఘోర పరాజయం
- 8 వికెట్ల తేడాతో గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్
- 114 పరుగుల లక్ష్యాన్ని 10.3 ఓవర్లలో ఛేదించిన కేకేఆర్
- విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన వెంకటేశ్ అయ్యర్
- అన్ని రంగాల్లో విఫలమైన సన్ రైజర్స్

ఐపీఎల్-2024 విజేతగా నిలవాలన్న సన్ రైజర్స్ హైదరాబాద్ ఆశలు నెరవేరలేదు. ఈ ఏడాది ఐపీఎల్ చాంపియన్‌గా కోల్‌కతా నైట్ రైడర్స్ అవతరించింది. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన ఫైనల్లో పాట్ కమిన్స్ నాయకత్వంలోని సన్ రైజర్స్ అన్ని రంగాల్లో విఫలమైంది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో కోల్‌కతా 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ టైటిల్ సమరంలో టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ 18.3 ఓవర్లలో 113 పరుగులకే ఆలౌట్ అయింది. ఆ స్వల్ప స్కోరును కాపాడుకునేందుకు సన్ రైజర్స్ విఫలయత్నం చేసింది.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్‌కు సర్వం సిద్ధం



- నేడు ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక
- ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- జూన్ 5న ఓట్ల లెక్కింపు

వివరాలు-6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఎన్డీయే కూటమి దే
# అధికారం

- కులతత్వం, మతతత్వంతో కూరుకు పోయిన ఇండియా కూటమి
- ఆరు దశల ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపే మొగ్గు చూపారు
- ఓటు బ్యాంకుకే పరిమితమయిన విపక్ష పార్టీలు
- మూడో సారి కూడా బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటు ఖాయం
- రాజ్యాంగాన్ని మార్చాలని ఎస్పీ చెబుతోంది ఇది దారుణం
- ఉత్తరప్రదేశ్ - మిర్జాపూర్ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోడీ



2లో

భారతదేశంలో మూడోసారి భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమినే అధికారంలోకి వస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. దేశ ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని అన్నారు. ఉత్తర్రపదేశ్‌లోని మిర్జాపూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. ఇప్పటి వరకు జరిగిన ఆరు దశల ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపే మొగ్గు చూపారని చెప్పుకొచ్చారు.

## తెలంగాణలో
# గుట్కా నిషేధం

- విక్రయాలపై నిషేధం విధిస్తూ తాజాగా నోటిఫికేషన్ జారీ
- తయారీ, నిల్వ, పంపిణీ, రవాణా, విక్రయాలపై నిషేధం
- 24వ తేదీ నుంచి ఏడాది పాటు నిషేధం అమలు
- తెలంగాణ ఆహార భద్రత కమిషనర్



6లో

## అంతా ఇంతే!



ఎన్నికల టైంలో మీకు భలే గుర్తుకొస్తున్నాయి సార్

## పౌర సరఫరాల శాఖలో
# భారీ స్కాం

- 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పేరుతో 700 నుంచి 750 కోట్లు
- మధ్యాహ్న భోజన పథకం కింద 2.20 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కొనుగోలు పేరిట మరో 300 కోట్లు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



6లో

పౌర సరఫరాల శాఖలో భారీ స్కాం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పేరుతో 700 నుంచి 750 కోట్లు, మధ్యాహ్న భోజన పథకం కింద 2.20 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కొనుగోలు పేరిట మరో 300 కోట్లు.. మొత్తంగా వెయ్యి కోట్ల కుంభకోణం చేశారని అన్నారు.

## ఏపీలో
# గెలుపెవరిది?



2లో

- అందరి చూపు ఆ సెగ్మెంట్లపైనే
- గోదావరి జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీదే అధికారం
- 46 ఏళ్లుగా వస్తున్న సెంటిమెంట్
- అక్కడ ఎవరు గెలిస్తే వారిదే అధికారం

## కాంగ్రెస్ సీనియర్లు షర్మిలకు
# సినిమా చూపిస్తారా?

- ఉమ్మడి ఏపీ నుంచి ఒక సెక్షన్ వైఎస్సార్‌కి వ్యతిరేకం
- జగన్‌ని సీఎం కాకుండా అడ్డుకుందని ప్రచారం
- ఎన్నికలకు రెండు నెలల ముందు బాధ్యతలు స్వీకరించడం షర్మిల దుస్సాహసం
- 175 స్థానాల్లో రాజకీయ కమిటీలు ఉన్నా ఎవరితోనూ సంప్రదించలేదని ఆరోపణలు



2లో

విభజన తరువాత కాంగ్రెస్‌లో మిగిలిన నాయకులలో వైసీపీని జగన్ ని తీవ్రంగా వ్యతిరేకించిన వారే ఎక్కువ. వీరంతా సమయం వస్తే టీడీపీని అయినా పొగుడుతారు కానీ జగన్ ని అసలు మెచ్చరు. దాని వెనక కారణాలు వైఎస్సార్ హయాంలో వారి అనుభవాలు రాజకీయాలు కావచ్చు. ఇక కాంగ్రెస్ లో అనూహ్యంగా షర్మిల చేరి ఏపీ పగ్గాలు చేపట్టింది.

## బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా మారిన 'రెమాల్'

అమరావతి : ఉత్తర బంగాళాఖాతంలో కొనసాగుతున్న 'రెమాల్' తుపాను నేడు తీవ్ర తుపానుగా రూపాంతరం చెంది. ప్రస్తుతం ఇది పశ్చిమ బెంగాల్ లోని కానింగ్ ప్రాంతానికి దక్షిణ ఆగ్నేయంగా 230 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. రెమాల్ తీవ్ర తుపాను ఈ రాత్రికి పశ్చిమ బెంగాల్ లోని సాగర్ ఐలాండ్స్, బంగ్లాదేశ్ లోని ఖేపుపారా మధ్య తీరం దాటనుందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది.

ఈ తీవ్ర తుపాను ప్రభావం పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీర ప్రాంతాలపై అధికంగా ఉండనుంది. ఈ తుపాను ప్రభావంతో గరిష్ఠంగా 135 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని ఐఎండీ చెబుతోంది. దీని ప్రభావం ఏపీపై లేనప్పటికీ, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని స్పష్టం చేసింది.




## మరో వైసీపీ నేత అరెస్ట్‌కు రంగం సిద్ధం?

అమరావతి : నరసావురంఏపీలో మే 13న ఎన్నికలు జరిగాయి. అయితే నరసారావుపేటలో చెదురుమదురు ఘటనలు చోటు చేసుకున్నాయి. వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. దీంతో పోలీసులు భారీగా మోహరించి పరిస్థితి అదువులోకి తీసుకొచ్చారు. అంతా ప్రశాంతం అనుకునే సమయంలో వైసీపీకి చెందిన నాయకుడు నెహమియా రెచ్చ గొట్టే వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ఫలితాలు ముగిసిన తర్వాత ఓ పార్టీకి చెందిన వారిని ఇళ్లకెళ్లి కొడతామని హెచ్చరించారు. బూతులు తిడుతూ బెదిరించారు. దీంతో నరసరావుపేట డీఎస్పీ సుధాకర్ రావు సీరియస్ అయ్యారు. నెహమియాపై 188, 153ఏ, 505, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. త్వరలోనే అరెస్ట్ చేస్తామని చెప్పారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఎవరు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు



# ఏపీలో గెలుపెవరిది?

- అందరి చూపు ఆ సెగ్మెంట్లపైనే
- గోదావరి జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీదే అధికారం
- 46 ఏళ్లుగా వస్తున్న సెంటిమెంట్
- అక్కడ ఎవరు గెలిస్తే వారిదే అధికారం




అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : సార్వత్రిక ఎన్నికల్లో గెలువు ఎవరిదన్న పై ఉత్కంఠ నెలకొంది. పార్టీ అభ్యర్థులు విహార యాత్రల పేరుతో విదేశాల్లో విహరిస్తున్నా మనసంతా కౌంటింగ్ పైనే ఉంది. ప్రస్తుతం అందరి చూవు ఆ సెగ్మెంట్లపైనే ఉంది. మరి సెంటిమెంట్ నియోజకవర్గాలు ఏవి? ఏ పార్టీ గెలిచే అవకాశాలు ఉన్నాయి?

*46 ఏళ్లుగా వస్తున్న సెంటిమెంట్ :* ప్రజలు, పార్టీల్లో సెంటిమెంట్ అంటే ఒక నమ్మకం, విశ్వాసం. ఇదే సెంటిమెంట్ ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో తెలియజేయబోతోంది. అవును.. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీదే అధికారం. ఈ సెంటిమెంట్ ఇప్పటిది కాదు. నాలుగున్నర దశాబ్దాల నుంచి వస్తున్నది. అందుకే ఆ నాలుగు నియోజకవర్గాల్లో గెలిస్తే అధికారంలోకి వచ్చినట్లే అన్నట్లు పార్టీలు భావిస్తాయి.

*అక్కడ ఎవరు గెలిస్తే వారిదే అధికారం :* పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు, భీమవరం, ఉంగుటూరు, పోలవరం నియోజకవర్గాల్లో గత 46ఏళ్లుగా ఒకే పార్టీ గెలుస్తూ వస్తోంది. విచిత్రం ఏంటంటే.. ఇక్కడ గెలిచిన పార్టీయే రాష్ట్రంలో అధికారంలోకి వస్తోంది.

*1978లో అధికారంలోకి కాంగ్రెస్..1983, 85లో టీడీపీ :* 1978 ఎన్నికల్లో ఈ నాలుగు చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులే గెలిచారు. రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 1983, 85 ఎన్నికల్లోనూ ఇక్కడ టీడీపీ అభ్యర్థులు గెలవగా ఆ పార్టీయే అధికారాన్ని దక్కించుకుంది. 1989లో మళ్లీ కాంగ్రెస్ అభ్యర్థులే గెలవగా.. అధికారం హస్తగతమైంది. 1994, 1999లలో టీడీపీ అభ్యర్థులు గెలవగా.. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రతో ఈ నాలుగు నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. దీంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వైఎస్ఆర్ సీఎం అయ్యారు. 2009లో ఇదే సెంటిమెంట్ రిపీట్ అయ్యింది. కాంగ్రెస్ అభ్యర్థులు గెలవగా, మరోమారు రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యారు.



***2019లో వైసీపీ గెలువు :*** ఏపీ విభజన తర్వాత కూడా ఈ నాలుగు సెంటర్లలో సెంటిమెంట్ వర్కౌట్ అయ్యింది. 2014లో ఇక్కడ టీడీపీ అభ్యర్థులే గెలవగా.. చంద్రబాబు మూడోసారి ముఖ్యమంత్రి అయ్యారు. 2019లో ఈ నాలుగింటిలో వైసీపీ అభ్యర్థులు గెలిచారు. దీంతో రాష్ట్రంలోనూ వైసీపీ ప్రభుత్వమే ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఈ నాలుగు నియోజకవర్గాల్లో ఏ పార్టీ అభ్యర్థులు గెలుస్తారన్న ఆసక్తి ప్రజల్లో నెలకొంది.

ఏలూరు, భీమవరం, ఉంగుటూరులో కూటమి అభ్యర్థులదే గెలువు? : ఈ ఎన్నికల్లో అధికార వైసీపీ ఒంటరిగా పోటీ చేస్తుంటే.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా బరిలోకి దిగాయి. అయితే, ఈ నాలుగు నియోజకవర్గాల్లో కేవలం ఏలూరులో మాత్రమే టీడీపీ పోటీలో ఉంది. మిగిలిన మూడు స్థానాల్లోనూ జనసేన అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఏలూరులో టీడీపీ అభ్యర్థి బడేటి చంటి, భీమవరంలో జనసేన అభ్యర్థి వులవర్తి రామాంజనేయులుకు గెలువు అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఉంగుటూరులో జనసేన అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు వైసీపీ అభ్యర్థిపై పైచేయి సాధిస్తారని ప్రచారం జరుగుతోంది. అటు పోలవరంలో మాత్రం వైసీపీ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి గెలుస్తారంటూ భారీగా బెట్టింగ్ లు జరుగుతున్నాయి.

*ఈసారి గెలిచేది ఎవరు? :* సర్వేలు, బెట్టింగ్ ల ప్రకారం పోలవరం వైసీపీ గెలిస్తే.. మిగిలిన మూడు కూటమి గెలిస్తే 46ఏళ్ల సెంటింట్ కు బ్రేక్ పడే ఛాన్స్ ఉంది. అయితే అందరి అంచనాలు తలకిందులు చేస్తూ వైసీపీ గెలిస్తే.. దాదావు ఆ పార్టీయే అధికారం చేపడుతుంది. లేకపోతే నాలుగింటిలోనూ కూటమి అభ్యర్థులే గెలిస్తే.. సెంటిమెంట్ రిపీట్ అవుతుంది.



ఈ ఎన్నికల్లో 46ఏళ్ల సెంటిమెంట్ రిపీట్ అవుతుందా? : ఈ నాలుగు నియోజకవర్గాలు కూడా విభిన్న ప్రాంతాలు. ఏలూరు నగరం కాగా, భీమవరం పట్టణం, ఉంగుటూరు గ్రామీణ ప్రాంతం కాగా పోలవరం ఏజెన్సీ ప్రాంతం. ఇలా నాలుగు నియోజకవర్గాల్లోనూ విభిన్న ప్రాంత ఓటర్లు ఉన్నారు. విభిన్న ఓటర్లు ఉన్నా తీర్పు మాత్రం విలక్షణంగా ఒకే రిజల్ట్ ఉండటంతో ప్రస్తుతం అందరి చూవు ఈ నియోజకవర్గాలపైనే ఉంది. మరి ఈ ఎన్నికల్లో 46ఏళ్ల సెంటిమెంట్ రిపీట్ అవుతుంది? లేక అంచనాలను తలకిందులు చేస్తూ సెంటిమెంట్ కు బ్రేక్ పడుతుందా? తెలియాలంటే జూన్ 4వరకు ఆగాల్సిందే.




## నాకైతే నమ్మకం లేదు



నెల్లూరు: నెల్లూరు జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింవు సజావుగా జరుగుతుందనే నమ్మకం తమకు లేదని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగానే జిల్లా కలెక్టర్ పక్షపాత వైఖరితో వ్యవహరించారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం పూర్తిగా విఫలమయ్యిందని మండిపడ్డారు. జిల్లా ఎన్నికల యంత్రాంగ తీరుపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని వెల్లడించారు. జూన్4 న కౌంటింగ్ నిర్వహణకు అబ్జర్వర్ లను నియమించాలని కోరారు. ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులను ఉద్దేశపూర్వకంగానే బదిలీ చేశారని ఆరోపించారు. అంతే కాకుండా కొత్తగా బాధ్యతలు చేపట్టిన పోలీస్ అధికారులు ఉద్రిక్తతలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించారని అన్నారు.

## ఎన్డీయే కూటమి దే అధికారం



మీర్జావూర్... భారతదేశంలో మూడోసారి భారతీయ జనతా పార్టీ నేతృాఎత్వంలోని ఎన్డీయే కూటమినే అధికారంలోకి వస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. దేశ ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని మిర్జావూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. ఇప్పటి వరకు జరిగిన ఆరు దశల ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపే మొగ్గు చూపారని చెప్పుకొచ్చారు. భారత్ లో బీజేపీ-ఎన్డీయే తుఫాన్ వీస్తోందన్నారు. ఇండియా కూటమి కులతత్వం, మతతత్వంతో కూరుకు పోయిందని విమర్శలు గుప్పించారు. భారత కూటమి అధికారంలోకి వస్తే ఐదేళ్లలో ఐదుగురు ప్రధాన మంత్రులు అవుతారని ఎద్దేవా చేశారు. అలాంటి వారు దేశాన్ని బలోపేతం చేయగలరా అంటూ నరేంద్ర మోడీ ప్రశ్నించారు. సమాజ్ వాదీ పార్టీ(ఎస్పీ), కాంగ్రెస్‌లు ఓటు బ్యాంకుకే పరిమితమయ్యారని ఆరోపించారు. కానీ మోడీ మాత్రం దేశంలోని పేదలు, దళితులు, వెనుకబడిన ప్రజల అభివృాఎద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారని తెలిపారు. బీజేపీ అనుసరించిన విధానాల కారణంగానే దేశంలో మూడో సారి కూడా బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుందన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రజలు రాజకీయాలకు అర్థం చేసుకున్నారని, ఎవరివైపు మొగ్గు చూపాలో వారికి తెలుసని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని మార్చాలని ఎస్పీ చెబుతోంది, దీని కన్నా దారుణమైన అభిప్రాయం మరొకటి ఉండదు అని విమర్శించారు. బాబా సాహెబ్‌ని వెన్నుపోటు పొడిచేందుకు అనుమతిస్తారా అని ప్రశ్నించారు.

## తాడిపత్రి అల్లర్ల ఘటనలో సీఐపై చర్యలు



అమరావతి : ఏపీలో ఎన్నికల రోజున, ఎన్నికల అనంతరం జరిగిన హింసాత్మక ఘటనలపై బాధ్యులతో పాటు విధుల్లో నిర్లక్ష్యం వహించిన పోలీసు, ప్రభుత్వ అధికారులపై చర్యలను ముమ్మరం చేశారు. అనంతవురం జిల్లా తాడిపత్రి అల్లర్ల ఘటన లో స్పెషల్ బ్రాంచ్ సీఐ జాకీర్ హుస్సేన్ ను విధుల నుంచి తొలగించారు. వెంటనే డీఐజీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ముఖ్యంగా తాడిపత్రిలో పోలింగ్ రోజు ఓం శాంతి నగర్‌లో జరిగిన రాళ్లదాడి జరిగింది. మరుసటి రోజు టీడీపీ నాయకుడు సూర్యముని ఇంటిపై రాళ్లదాడి జరిగిన అనంతరం పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేకేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంట్లో పోలీసుల దాడులపై కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. సిట్ దర్యాప్తు చేపట్టాలని ఆదేశించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వం బ్రిజ్‌లాల్ నాయకత్వంలో 13 మంది సభ్యుల బృాఎందంతో సిట్‌ను ఏర్పాటు చేసింది. అల్లర్లు జరిగిన ప్రదేశాన్నిఈ బృాఎందం పర్యటించి నివేదికను అందజేసింది. హింస్మాతక ఘటనలకు పాల్పడ్డ నిందితులపై కేసులు విధించి అరెస్టు చేయగా మరికొందరి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అయితే అల్లర్లపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులు సమాచారం ఇవ్వకపోవడంతో సీఐ జాకీర్ హుస్సేన్‌పై చర్యలు తీసుకుంటూ ఆదేశాలు వెలువడ్డాయి.

# పిన్నెల్లి హత్యకు కుట్ర..పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు



అమరావతి: మాజీ మంత్రి పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. పిన్నెల్లిని హత్య చేయడానికి టీడీపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అధికారులు బరి తెగించి ప్రవర్తిస్తున్నారని అన్నారు. కూటమి నేతలు ఎవరిని నియమించాలని కోరితే అధికారులు కూడా వారినే నియమించారని తెలిపారు. ఏపీలో అనేక ప్రాంతాల్లో అల్లర్లు జరిగిన తర్వాత కూడా పోలీసులు స్పందించలేదని మండిపడ్డారు. వైసీపీ నేతలు ఏక పక్షంగా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. పాల్వాయి గేటు దగ్గర దౌర్జన్యం జరిగితే అడ్డుకోలేదని అన్నారు. పిన్నెల్లి ఈవీఎంలు ధ్వంసం చేయలేదని ఈ నెల 15న ఫిర్యాదు చేసినట్లు గుర్తు చేశారు. మరి 13వ తేదీన ఎందుకు ఫిర్యాదు చేయలేదని టీడీపీని ప్రశ్నించారు. సిట్ అధికారులు డీజీపీకి ఇచ్చిన నివేదికలో కూడా పిన్నెల్లి ప్రస్తావన లేదన్నారు. పిన్నెల్లిపై ఈసీ దుర్మార్గంగా ప్రవర్తిస్తుందని ధ్వజమెత్తారు. ఈ నెల 12న ఎమ్మెల్యే పిన్నెల్లిని అరెస్టు చేయాలని ఈసీ ఆదేశించిందని చెప్పారు. పోలింగ్ ఆగినట్లు ప్రిసైడింగ్ ఆఫీసర్ బుక్ లో ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. వివిధ ఛానళ్లలో చూసిన తర్వాతే ఈసీ అధికారులు స్పందిస్తారా అని అన్నారు. నిజంగానే ఎమ్మెల్యే ఈవీఎంలు ధ్వంసం చేస్తే వారు ఈసీ అధికారులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదన్నారు.

టీడీపీ నేతలు హత్యాయత్నం చేసే వారిపై కేసులు ఎందుకు పెట్టలేదని ఈసీని ప్రశ్నించారు. అసలు ముద్దాయిలను వదిలేసి తప్పులు చేయని వారిపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హత్య చేయాలనే ఆలోచనతోనే పిన్నెల్లి ఇంటి దగ్గర బలగాలను తొలగించారని అనుమానం వ్యక్తం చేశారు. పిన్నెల్లికి హాని జరిగితే ఐజీ, ఎస్పీ, డీజీపీదే బాధ్యత అని హెచ్చరించారు. వైసీపీ బలంగా ఉన్న ప్రాంతాల్లో భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. మాచర్ల ఘటన వీడియో ఎలా భయటకు వచ్చిందో చెప్పలేని దుస్థితిలో ఎన్నికల కమీషన్ ఉందని ఆరోపించారు. మాజీ మంత్రి సోమిరెడ్డి పట్టపగలు ఓటర్లకు డబ్బులు పంచితే ..దానిపై ఫిర్యాదు చేస్తే ఆర్వో కనీసం పట్టించుకోలేదని అన్నారు. మావవతా దక్పథంతో సోమిరెడ్డి డబ్బులు పంచారని జిల్లా ఎన్నికల అధికారి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు.

# ఫేక్ కాల్స్‌పై టెలికాం ఆపరేటర్లకు కేంద్రం కీలక ఆదేశాలు

- విదేశాల్లో ఉంటూనే భారత నెంబర్లతో ఫోన్ చేసి ఏమార్చుతున్న మోసగాళ్లు
- కాలింగ్ లైన్ ఐడెంటిటీ (సీఎల్ఐ) మార్చుతున్నారన్న కేంద్ర టెలికాం విభాగం
- ఈ ఫేక్ కాల్స్‌ను బ్లాక్ చేయాలని టెలికాం సంస్థలకు ఆదేశాలు



న్యూఢిల్లీ... ఇటీవల కాలంలో విదేశాల్లోని సైబర్ నేరగాళ్లు కొత్త ఎత్తుగడలకు పాల్పడుతున్నారు. కాలింగ్ లైన్ ఐడెంటిటీ (సీఎల్ఐ)ని మార్చడం ద్వారా భారత్ నుంచే కాల్స్ చేస్తున్నట్టు భ్రమింపజేస్తున్నారు. తద్వారా ఫేక్ కాల్స్ చేస్తూ అమాయకులను బురిడీ కొట్టిస్తున్నారు. సైబర్ మోసగాళ్లు విదేశాల నుంచి కాల్ చేస్తున్నప్పటికీ, అది భారతీయ మొబైల్ నెంబర్ లానే కనిపిస్తుంది. ఇలా స్థానిక ఫోన్ నెంబర్ల సాయంతో అంతర్జాతీయ ఫేక్ కాల్స్ చేస్తుండడం పట్ల కేంద్రం అప్రమత్తమైంది. ప్రముఖ టెలికాం సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. భారతీయ మొబైల్ నెంబర్లతో వచ్చే అంతర్జాతీయ ఫేక్ కాల్స్ ను బ్లాక్ చేయాలని టెలికాం ఆపరేటర్లకు స్పష్టం చేసింది.స్థానిక నెంబర్ల సాయంతో అంతర్జాతీయ కాల్స్ చేస్తున్న సైబర్ నేరగాళ్లు ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారని ప్రభుత్వ రంగ టెలికాం విభాగం వెల్లడించింది. నేరగాళ్లు విదేశాల్లో ఉంటూనే సీఎల్ఐ మార్పుతో స్థానిక నెంబర్లను ఉపయోగించుకుని కాల్స్ చేయగలుగుతున్నారని... ప్రభుత్వ, పోలీసు అధికారులమని చెప్పి బెదిరింవులకు పాల్పడుతున్నారని వివరించింది. వర్చువల్ కిడ్నాప్ లు, కొరియర్ లో డ్రగ్స్ పార్సెల్ మోసాలు, ఫెడెక్స్ స్కాంలకు పాల్పడుతున్నారని టెలికాం విభాగం తెలిపింది. ఈ క్రమంలో, తాము సర్వీస్ ప్రొవైడర్లు, టెలికాం సంస్థలతో కలిసి ఇలాంటి ఫేక్ కాల్స్ ను బ్లాక్ చేసేందుకు ఓ వ్యవస్థను రూపొందించామని, ఇప్పుడు ఆ వ్యవస్థను అమలు చేసేందుకే తాజా ఆదేశాలు ఇచ్చినట్టు కేంద్ర టెలికాం విభాగం స్పష్టం చేసింది. ఈ వ్యవస్థ ద్వారా... ఇప్పటికే ల్యాండ్ లైన్లకు వచ్చే ఫేక్ కాల్స్ ను సమర్థంగా కట్టడి చేశామని పేర్కొంది.

## కాంగ్రెస్ సీనియర్లు షర్మిలకు సినిమా చూపిస్తారా?



అమరావతి.. ఉమ్మడి ఏపీ నుంచి ఒక సెక్షన్ వైఎస్సార్ ని వ్యతిరేకిస్తూ వచ్చింది. అదే సెక్షన్ ఆయన మరణాంతరం జగన్ ని సీఎం కాకుండా అడ్డుకుందని ప్రచారం సాగింది. విభజన తరువాత కాంగ్రెస్ లో మిగిలిన నాయకులలో వైసీపీని జగన్ ని తీవ్రంగా వ్యతిరేకించిన వారే ఎక్కువ. వీరంతా సమయం వస్తే టీడీపీని అయినా పొగుడుతారు కానీ జగన్ ని అసలు మెచ్చరు. దాని వెనక కారణాలు వైఎస్సార్ హయాంలో వారి అనుభవాలు రాజకీయాలు కావచ్చు. ఇక కాంగ్రెస్ లో అనూహ్యంగా షర్మిల చేరి ఏపీ పగ్గాలు చేపట్టింది. ఆమె ప్రతీ అడుగులోనూ వ్యూహాత్మక తప్పిదాలే కనిపించాయి. ఒక స్ట్రాటజీ వరకూ తీసుకుంటే కాంగ్రెస్ బాధ్యతలు ఆమె 2024 ఎన్నికల ఫలితాల తరువాత స్వీకరించవచ్చు.

అయిదేళ్ళ నిండు కాలం ఉంటుంది. పార్టీని పూర్తి స్థాయిలో అభివృాఎద్ధి చేసుకుంటే 2029 నాటికి ఆమె కష్టానికి తగిన ఫలితం కనిపించేది అన్నది ఒక వాదన ఉంది. అలా కాదు 2024 ఎన్నికలే టార్గెట్ అనుకుంటే కనీసం ఏడాది ముందు అయినా ఆమె వచ్చి ఏపీ కాంగ్రెస్ పగ్గాలు అందుకోవాల్సింది. ఎటూ కాకుండా ఎన్నికలకు రెండు నెలల ముందు పార్టీ బాధ్యతలు స్వీకరించడం ద్వారా షర్మిల దుస్సాహసం చేసింది అని అంటున్నారు. పైగా ఆమె కడప నుంచి ఎంపీగా పోటీ చేయడం మరో రిస్క్ ఫ్యాక్టర్ గా చూస్తున్నారు. ఇవన్నీ చివరికి కాంగ్రెస్ లో ఆమె రాజకీయాన్ని ఏ మలువు తిప్పుతాయో అన్న చర్చ ఉండనే ఉంది. దానికి తోడు అన్నట్లుగా గత రెండు ఎన్నికల్లో పార్టీ కునారిల్లినా కూడా పార్టీ నేతల మధ్య పూర్తి స్థాయిలో ఐక్యత అయితే లేదు అన్నట్లుగా సీన్ ఉంది. చిత్తూరు జిల్లాకు చెందిన కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ అయితే అవుడే షర్మిల మీద ఘాటు విమర్శలు చేశారు. ఆమె ఒంటెద్దు పోకడలు పోయిందని నిందించారు. ఈసారి ఏపీలో కాంగ్రెస్ దశ తిరుగుతుందని, కనీసంగా అయిదు నుంచి పది అసెంబ్లీ సీట్లు రెండు నుంచి అయిదు ఎంపీ సీట్లు గెలిచేలా వాతావరణం ఉందని భావించామని కానీ ఇవుడు సీన్ రివర్స్ అయింది అని ఆయన అంటున్నారు. షర్మిల తప్పుడు వ్యూహాల మూలంగానే కాంగ్రెస్ కి ఏపీలో ఇబ్బందులు ఎదురయ్యాయని ఆయన విమర్శించారు. పార్టీలో అందరినీ కలువుకుని వెళ్లలేదని అన్నారు. ఏపీలో మొత్తం 175 స్థానాల్లో రాజకీయ కమిటీలు ఉన్నా కూడా ఎవరితోనూ సంప్రదించినట్లుగా లేదని ఆయన ఫైర్ అయ్యారు. అంతే కాదు ప్రజాస్వామ్యబద్ధంగా టికెట్లు ఇవ్వలేదని తాను చెప్పింది నూరు శాతం వాస్తవం అని చింతా మోహన్ అంటున్నారు. పార్టీలో చాలా మంది ఇదే రకమైన అభిప్రాయంతో ఉన్నారని కానీ వాళ్లు బయటకు మాట్లాడలేకపోతున్నారని. ఇవన్నీ ఒక ఎత్తు అయితే ఇది వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ కాదని, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అని వైఎస్ షర్మిలకు ఆయన గుర్తు చేయడమే అసలైన పంచ్ అంటున్నారు. అంటే వైఎస్సార్ తనయ అన్న ట్యాగ్ తో కాంగ్రెస్ లో చేరి ఏదో చేద్దామనుకుంటే కుదరదు అని ఆయన స్పష్టం చేశారు అని అంటున్నారు. అంతే కాదు కాంగ్రెస్ పార్టీలో ఎక్కడా ప్రజాస్వామ్య వాతావరణం లేదని అన్నారు. మరో భారీ ఆరోపణ కూడా ఆయన చేశారు. పార్టీ టికెట్ల విషయంలో డబ్బులు మారాయని అంతా అనుకుంటున్నారని బాంబు పేల్చిన చింతా ఎవరు తీసుకున్నారో తెలియదని అనడమే విశేషం. మొత్తానికి చూస్తే ఈ సీనియర్ నేత షర్మిల మీద నేరుగానే విరుచుకుపడ్డారు అని అంటున్నారు. ఇక రాజమండ్రికి చెందిన మరో కాంగ్రెస్ నేత మాజీ ఎంపీ హర్ష కుమార్ ఉన్నారు. ఆయన కూడా తనకు కాంగ్రెస్ ఏపీ నాయకత్వం నుంచి ఎలాంటి పిలువులూ లేవని చెప్పడం జరిగింది. ఏపీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా షర్మిల నియామకాన్ని కూడా ఆయన విమర్శించారు. ఇదంతా అన్నా చెల్లెలు సాగించిన వ్యూహం అని కూడా అప్పట్లో అన్నారు. మొత్తానికి కీలక సామాజిక వర్గానికి చెందిన ఈ ఇద్దరు నేతలూ షర్మిల నాయకత్వాన్ని బాహాటంగానే వ్యతిరేకిస్తున్నారు. మరి కొందరు సీనియర్లు కేంద్ర మాజీ మంత్రులు కూడా షర్మిల పార్టీ ప్రెసిడెంట్ కావడం వల్ల ఏమీ ఉపయోగం లేదని అంతర్గతంగా అంటున్నారు. ఆమె ప్రసంగాలలో పరిణతి లేదని కూడా వారు చెబుతున్నారు. ఇక ఆమె అందరినీ కలువుకుని పోవడం లేదు అన్నది కామన్ విమర్శ. ఇవన్నీ పక్కన పెడితే ఏపీలో కాంగ్రెస్ పార్టీకి 2019లో నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. ఈసారి కనీసంగా రెండు నుంచి నాలుగు శాతం ఓటు షేర్ వస్తే కనుక షర్మిల మాట కాంగ్రెస్ హై కమాండ్ వద్ద చెల్లుతుంది. లేకపోతే ఆమెను పక్కన పెట్టాలని పార్టీలో నేతలు కోరినా ఆశ్చర్యం లేదు అంటున్నారు. వైసీపీ గెలువు ఓటములతో సంబంధం లేకుండా షర్మిలకు కాంగ్రెస్ లో అయితే కేవలం వైఎస్సార్ తనయ అని నిలదొక్కుకోవడం చాలా కష్టం అని అంటున్నారు. కాంగ్రెస్ ఒక మహా సముద్రం. సీనియర్లు చాలా మంది ఉంటారు.

# ఏపీ,ఒడిశాలలో ప్రభుత్వాలు మావే

- త్వరలో జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హెూదా
- ప్రస్తుతం జమ్మూ కశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికలు పూర్తి
- సెప్టెంబర్ 30 నాటికి జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తాం
- కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రకటన



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలు చివరిదశకు చేరుకున్నాయి. జూన్ 1న చివరిదైన ఏడో విడత ఎన్నికలు జరగబోతున్నాయి. జూన్ 4న ఫలితాలు వెలువడబోతున్నాయి. ఎంపీ ఎన్నికలతో పాటు ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. లోక్‌సభ ఎన్నికల తో పాటు మూడు రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని, అలాగే మిత్రపక్షం చంద్రబాబు నాయుడితో కలిసి ఏపీలో కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన ఆదివారం పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు.

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృాఎత్వంలోని ఎన్డీయే తప్పకుండా 400 సీట్లను దాటుతుందని, ఒడిశా, ఏపీ, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అమిత్ షా చెప్పారు.ప్రతిపక్షాలు పాలించే రాష్ట్రాల్లో బీజేపీ మంచి పనితీరు కనబరుస్తుందని, ప్రధాని మోడీ నేతృాఎత్వంలోని కేంద్ర ప్రభుత్వ పనితీరే కారణమని ఆయన అన్నారు.

147 స్థానాలు ఉన్న ఒడిశా అసెంబ్లీలో 75 సీట్లు, రాష్ట్రంలోని 21 లోక్‌సభ స్థానాల్లో 16-17 సీట్లు గెలుచుకుంటామని బీజేపీ అంచనా వేస్తోంది. బెంగాల్‌లో 42 లోక్‌సభ స్థానాలకు గానూ ఈ సారి 24-30 మధ్య సీట్లు సాధిస్తామని చెబుతోంది. ఏపీలో 25 ఎంపీ స్థానాలకు దాదావుగా 17 ఎన్డీయే కూటమి ఖాతాలో పడతాయని ధీమా వ్యక్తం చేస్తోంది.

అవినీతి, గోవులు-బొగ్గు అక్రమ రవాణా, చొరబాట్లపై ప్రజలు మమతా బెనర్జీ నేతృాఎత్వంలోని తృాఎణమూల్ సర్కార్‌పై ఆగ్రహంతో ఉన్నారని అమిత్ షా అన్నారు. సందేశ్‌ఖాలీ వివాదం, మమతా బెనర్జీ బుజ్జగింవు రాజకీయాల ఫలితమే అని చెప్పారు. తమిళనాడులో బీజేపీ గట్టిపోటీ ఇచ్చిందని, మాకు ఆ రాష్ట్రంలో కొత్త టీం ఉందని, ఆ రాష్ట్రంలో బీజేపీ సీట్లు, ఓట్లశాతం పెరుగుతుందని, తమిళనాడులో ఖచ్చితంగా బలమైన వునాది వేస్తామని చెప్పారు. కేరళలో పార్టీ ఈ సారి ఖాతా తెరుస్తుందని, మూడు స్థానాల్లో విజయం సాధిస్తామని చెప్పారు.

కాశ్మీర్ .. ఆర్టికల్ 370 రద్దు నాటి నుంచి రాష్ట్రపతి పాలనలో ఉన్న జమ్మూకశ్మీర్ ప్రాంతానికి త్వరలోనే రాష్ట్ర హోదా కల్పిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. లోక్ సభ ఎన్నికల ఆరో విడతలో భాగంగా జమ్మూకశ్మీర్ లోని ఎంపీ స్థానాలకు ప్రశాంతంగా ఎన్నికలు వూర్తయ్యాయని ఆయన తెలిపారు.

తమ ప్రభుత్వం కశ్మీర్ విషయంలో అనుసరించిన విధానం సరైనదేనని ఇది నిరూపిస్తోందని చెప్పారు. ఇది ఎన్డీయే ప్రభుత్వం సాధించిన అతి పెద్ద విజయమని వ్యాఖ్యానించారు.

లోక్ సభ ఎన్నికల ఆరో విడత పోలింగ్ వూర్తయిన నేపథ్యంలో అమిత్ షా తాజాగా ప్రముఖ వార్తాసంస్థ పీటీఐకి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా జమ్మూ కశ్మీర్ కు సంబంధించిన అంశాలపై మాట్లాడారు. జమ్మూ కశ్మీర్ లో లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా జరగడంపై హర్షం వ్యక్తం చేశారు.

లోక్ సభ ఎన్నికల్లో కశ్మీర్ లోని వేర్పాటు వాదులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని ఓటు వేశారని.. అత్యధిక పోలింగ్ శాతం నమోదైందని అమిత్ షా చెప్పారు.

ఇది చాలు ముఖ్యమైన పరిణామమని అభివర్ణించారు. జమ్మూ కశ్మీర్ ప్రాంతంలో ప్రశాంతంగా, అత్యధిక స్థాయిలో పోలింగ్ జరగడమనేది మోదీ ప్రభుత్వం సాధించిన పెద్ద విజయమన్నారు.

తమ ప్రణాళిక ప్రకారం.. జమ్మూకశ్మీర్ లో అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల వునర్విభజన సర్వేలు జరుగుతున్నాయని తెలిపారు.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ ఏడాది సెప్టెంబరు 30 నాటికి జమ్మూ కశ్మీర్ కు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

ఇటీవలి లోక్ సభ ఎన్నికల్లో జమ్మూ కశ్మీర్ లో బీజేపీ అభ్యర్థిని బరిలోకి దింపకపోవడానికి పలు కారణాలు ఉన్నాయని చెప్పారు. తమ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామని.. భవిష్యత్తులో తమ అభ్యర్థులను పోటీకి పెడతామని తెలిపారు.

## తిరుమలలో జూన్ 1 నుంచి 5వ తేదీ వరకు హనుమాన్ జయంతి ఉత్సవాలు



తిరుమల : జూన్ 1 నుంచి 5వ తేదీ వరకు అంజనాద్రి ఆకాశ గంగ ఆలయం, జపాలి తీర్థంలో హనుమాన్ జయంతి ని ఘనంగా నిర్వహించేందుకు టీటీడీ సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా ఐదు రోజులు ఆకాశ గంగలో బాలాంజనేయ స్వామి అంజనాదేవికి ప్రత్యేక అభిషేకం నిర్వహించడంతోపాటు జపాలి తీర్థంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఆకాశ గంగలోని అంజనాద్రి ఆలయంలో ఐదురోజుల పాటు ఉదయం 8.30 నుంచి 10 గంటల వరకు అభిషేకం జరుగుతుందని ఆలయ అర్చకులు వివరించారు. తొలిరోజు మల్లెపూలతో, జూన్ 2న తమల పాకులతో, 8న ఎర్ర నేరియం, కనకాంబరం పూలతో అమ్మవారికి మహా అభిషేకం, నాల్గవ రోజు చామంతితో, చివరి రోజు సింధూరంతో అభిషేకం కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.

తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న స్వామివారిని 83,866 మంది భక్తులు దర్శించుకోగా, 44,479 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. హుండీ ఆదాయం రూ. 4.15 కోట్లు వచ్చిందని టీటీడీ అధికారులు తెలిపారు.

# ఫలితాలపై పందేల జోరు



● రాష్ట్రంలో కూటమి వైపు పెరిగిన పందేలు ● రాష్ట్రంలో వైసీపీ, టీడీపీలకు లభించే సీట్లపై చేతులు మారుతున్న డబ్బు
● కోవూరు, గూడూరు, వేంకటగిరి ఆ తర్వాత సర్వేపల్లి పైనే అధికం ● ఇప్పటికే రూ.వందల కోట్లు దాటిన వైనం

నెల్లూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్లు ఊపందుకున్నాయి. ఇటు టీడీపీ కూటమి, అటు వైసీపీ రాష్ట్రస్థాయి నేతల స్పందనలు కూడా అందుకు దోహదపడ్డాయి. రెండు రోజుల నుంచి ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పందేల జోరు పెరిగింది. ఇప్పటికే వందల కోట్ల బెట్టింగ్ జరిగింది. రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారం చేజిక్కించుకుంటుందన్న వైపు అధికంగా పందేలు నడుస్తున్నాయి. రాష్ట్రంలో టీడీపీ, వైసీపీలకు లభించే స్థానాలపైనా బెట్టింగ్లు పెరిగాయి. జిల్లాలో ఏ పార్టీకి ఎన్ని స్థానాలు వస్తాయన్న విషయంపైనా పందేలు కాస్తున్నారు. కిందిస్థాయిలో సర్వేపల్లి, వేంకటగిరి, నెల్లూరు రూరల్, కోవూరు, గూడూరు, ఆత్మకూరు, కావలి,ఉదయగిరి లాంటి స్థానాల్లో ఎవరు విజయం సాధిస్తారన్న దానిపై బెట్టింగ్లు ఎక్కువగా జరుగుతున్నాయి. మిగిలిన నియోజకవర్గాల్లో గెలుపోటములకన్నా ఆధిక్యతలపైనే పందేలు కడుతున్నారు. కొన్నిచోట్ల డబ్బుతోపాటు వారిచేతిలో ఉన్న పదవులపై కూడా పందేలు నడుస్తుండటం విశేషం. నెల్లూరు లోక్సభ స్థానంలో గెలుపోటములపై కూడా బెట్టింగ్లు పెరిగాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 10 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్లు జోరుగా నడుస్తున్నాయి. రాష్ట్రస్థాయిలో గెలుపోటములపై సీఎం జగన్ ప్రకటన అనంతరం ఇవి మరింత ఊపందుకున్నాయి. ఎన్నికల సమరం ప్రారంభానికి ముందు రాష్ట్రంలో టీడీపీ కూటమికి 88 స్థానాలు కూడా రావని వైసీపీ అనుకూల బెట్టింగ్ సాగింది. సర్వేపల్లి, కోవూరు నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులు కొందరు ముందుకొచ్చి రూ.కోటి పందెం కాశారు. అనంతరం వైసీపీ అనుకూల బెట్టింగ్లు తగ్గాయి. తిరిగి జగన్ సిద్ధం సభల నిర్వహణ తర్వాత వైసీపీ అనుకూల పందేలు పెరిగాయి. నామినేషన్ల దాఖలు కార్యక్రమం అనంతరం వారివైపు నుంచి తగ్గాయి. ఎన్నికల ప్రచార కార్యక్రమం ముమ్మరంగా జరిగేటప్పుడు వైసీపీ శ్రేణులు మరోసారి బెట్టింగ్లకు ముందుకొచ్చాయి. పోల్ చివరికొచ్చేసరికి వెనుకడుగు వేశారు. పోలింగ్ రోజు కూడా ఇదే పరిస్థితి కనిపించింది. అయితే ఐప్యాక్ ప్రతినిధులతో సీఎం జగన్ సమావేశం అనంతరం రాష్ట్రంలో వైసీపీ గెలుస్తుందన్న సంకేతాలతో పందేలు పెరిగాయి. టీడీపీ కూటమి వైపు పందెంరాయుళ్లు తగ్గకపోవడంతో మళ్లీ వారిలో ఆలోచన ప్రారంభమైంది. తాజాగా రాష్ట్రస్థాయిలో గెలుపోటములను పక్కనపెట్టి కూటమిలో టీడీపీకి వచ్చేసీట్ల కన్నా వైసీపీకి అదనం గా వస్తాయంటూ వైసీపీ అనుకూలురు బెట్టింగ్లు ప్రారంభించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోఈఈవ్యవహారం సాగుతోంది. మొత్తం రాష్ట్రస్థాయి గెలుపోటములపై టీడీపీ కూటమి గెలిస్తే రూ.లక్షలకు లక్ష, వైసీపీ గెలిస్తే లక్షకు లక్షన్నర అన్న పందెం నడుస్తోంది. ఆదివారం మధ్యాహ్నం నుంచి వైసీపీ అనుకూల బెట్టింగ్దారులు పంథాను మార్చి కూటమితో సంబంధం లేకుండా టీడీపీకన్నా వైసీపీకి ఒక్క సీటైనా అధికంగా వస్తుందంటూ పందేలు కట్టడం ప్రారంభించారు. ఈ విషయంలోనూ బెట్టింగ్లు జోరందుకోవడంతో రాష్ట్రస్థాయిలో అధికారం ఎవరిదన్న విషయంలో కూటమి వైపే ఎక్కువ బెట్టింగ్లు జరుగుతున్న విషయం తేటతెల్లమైంది.

జిల్లాలో మెజారిటీ స్థానాలపై ఎక్కువగా పందేలు : ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలుండగా వాటిలో మెజారిటీ స్థానాలు ఎవరికి వస్తాయన్న అంశంపై ఎక్కువగా పందేలు జరుగుతున్నాయి. పోలింగ్కు ముందు ఉమ్మడి జిల్లాలో టీడీపీకి 7 స్థానాలు వస్తాయా? రావా? అన్న దానిపై బెట్టింగ్లు సాగాయి. టీడీపీ అనుకూలురు లక్ష పందెం కాస్తే వైసీపీ అనుకూలురు కూడా సమాన స్థాయిలో పెట్టేందుకు ముందుకు వచ్చారు. తాజాగా టీడీపీకి ఉమ్మడి జిల్లాలో 7 స్థానాలు రావన్న విషయంలో వైసీపీ వారు బెట్టింగ్లకు రాకపోతుండటం గమనార్హం. అయితే ఆదివారం నుంచి వైసీపీ అనుకూలురు జిల్లాలో అత్యధిక స్థానాలను పక్కనపెట్టి వైసీపీకి ఐదు స్థానాలు వస్తాయన్న విషయంపై బెట్టింగ్లకు దిగారు. ఆప్రకారం టీడీపీకి 6, వైసీపీకి 4 అన్న స్థాయిలో వారి పందెం కనిపించింది.

నియోజకవర్గాల వారీ ఇలా : ఉమ్మడి జిల్లాలో నియోజకవర్గాల వారీ చూస్తే కోవూరు, సర్వేపల్లి, వేంకటగిరి, గూడూరు, నెల్లూరు రూరల్, నెల్లూరు సిటీ లాంటి అసెంబ్లీ స్థానాలపైనే గెలుపోటములపై బెట్టింగ్లు జరుగుతున్నాయి. సర్వేపల్లి లో వైసీపీ అభ్యర్థి కాకాణి గెలుస్తారని గతంలో ముందుకు వచ్చిన వారు తాజాగా ఒకటికి ఒకటిన్నర పెడితేనే బెట్టింగ్ కాస్తామని చెవుతున్నారు. నెల్లూరు రూరల్ ఇరుపార్టీల మధ్య గెలుపోటములపై పందేలు జోరుగా సాగుతున్నాయి. తొలి రెండు రోజుల్లో వైసీపీకి 10వేలు మెజారిటీ వస్తుందని బెట్టింగ్లు కాసినవారు తాజాగా 2వేలు మెజారిటీపై పందెం కడుతున్నారు. టీడీపీ అనుకూల బెట్టింగ్లు కాసేవారు మాత్రం ఆరంభం నుంచి ఇప్పటి వరకు విజయంపై బెట్టింగ్లలో ముందున్నారు. కోవూరు, వెంకటగిరి గెలుపోటములపై కూడా స్థానికంగా పందేలు అధికంగా జరుగుతున్నాయి. సర్వే పల్లి నియోజకవర్గం పొదలకూరు, తోట పల్లి గూడూరు, మనుబోలు, సర్వేపల్లి, టీడీపీ కూటమి కీ అధికంగా మెజారిటీ ఖాయమని, ఆధిక్యతలపైన మాత్రమే బెట్టింగ్లు జరుగుతున్నాయి. పొదలకూరు మండలంలో ఎన్నడూ లేనివిధంగా ఇరు పార్టీలకు చెందిన నాయకులు గెలుపోటములపై తమ పదవులకు సైతం రాజీనామా చేయడానికి అగ్రిమెంట్లు సైతం రాసుకున్నారు. కోవూరు నియోజకవర్గంలో వైసీపీ గెలుపునకు అనుకూలంగా ఎక్కువగా పందెం కడుతున్నారు. గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాల్లో పోటాపోటీ బెట్టింగ్లు జరుగుతున్నాయి. గూడూరు విషయంలో మాత్రం విభిన్న రకాల బెట్టింగ్లు సాగుతున్నాయి. కిందిస్థాయిలో మండలాల వారీ, గ్రామాల వారీ కూడా బెట్టింగ్ రాయుళ్లు పందేల జోరుపెంచడం కనిపిస్తోంది.

గూడూరులో కూటమి, వైసీపీ పై బెట్టింగ్ లు : గూడూరు నియోజకవర్గం లో ఎన్నడూ లేని విధంగా ఈ ఎన్నికల్లో కూటమి, వైసీపీ అభ్యర్థులు గెలువు పై ఉత్కంత నెలకొంది. ఈ సారి క్రాస్ ఓటింగ్ బాగా పడటం తో కూటమి అభ్యర్థి గెలువు నల్లేరు పై నడక అంటున్నారు. వైసీపీ కూడ నియోజకవర్గం వైసీపీ కీ కంచు కోట అని గెలువు పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇపుడు గూడూరు ఎస్సి నియోజకవర్గం జనరల్ స్థానం తో పోటీ పడుతుంది. గూడూరు కూటమి గెలువు అంటూ బెట్టింగ్ లు ఓ రేంజ్ లో సాగుతున్నాయి. వైసీపీ గెలువు పై పెద్దగా బెట్టింగ్ సాగడం లేదని తెలుస్తుంది. జూన్ 4 వరకు ఈ ఉత్కంత తప్పదు.

# సీల్ లేదని పోస్టల్ బ్యాలెట్ ఇన్వ్యాలిడ్ చేయకూడదు

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : బ్యాలెట్ పేపర్ వెనక రిటర్నింగ్ అధికారి సంతకమున్నా సీల్ లేదని పోస్టల్ బ్యాలెట్ ఇన్వ్యాలిడ్ చేయకూడదంటూ ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ఆదేశాలు జారీ చేశారు. రిటర్నింగ్ అధికారి సంతకానికి, బ్యాలెట్ చెల్లుబాటుకు సంబంధం లేదని సీఈవో స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్పైనా గెజిటెడ్ అధికారి సంతకం ఉంటే సీల్ లేదని వాటిని ఇన్వ్యాలిడ్గా పరిగణించకూడదని పేర్కొన్నారు. ఓటర్ తమ ఓటును బ్యాలెట్ పేపర్లో సక్రమంగా వేశారా? లేదా? అని మాత్రమే చూడాలని ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్రంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు పంపినట్లు సీఈవో మీనా వెల్లడించారు. దీనిపై రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సిబ్బంది, సూపర్ వైజర్లకు జిల్లా ఎన్నికల అధికారులు వెంటనే సమాచారం ఇవ్వాలంటూ ఆదేశాల్లో పేర్కొన్నారు. అవసరమైతే శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ వెనక రిటర్నింగ్ అధికారి సీల్ వేయడం ఆయన బాధ్యతే అని స్పష్టం చేశారు. అదే విధంగా ఫెసిలిటేషన్ సెంటర్లో గెజిటెడ్ అధికారి సంతకం చేయడం, సీల్ వేయడం కూడా అక్కడి అధికారులు బాధ్యతే అని గుర్తు చేశారు. వీటిని అడ్డుగా చూపి ఇన్వ్యాలిడ్గా పరిణించకూడదన్నారు.సీఈవో ఆదేశాలతో ప్రతిపక్షాలు, టీడీపీ కూటమికి భారీ ఊరట లభించినట్లు అయ్యింది. ప్రభుత్వ ఉద్యోగులంతా తమ వెంటే ఉన్నారంటూ టీడీపీ శ్రేణులు చెవుతున్నారు. ఈ ఆదేశాలతో తమ ఓటు శాతం పెరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పోస్టల్ బ్యాలెట్ లెక్కింపులో వైసీపీకి భారీ ఊరట : ఏపీలో ఓట్ల లెక్కింపు కోసం ఎన్నికల సంఘం సమాయత్తం అవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏర్పాట్లు చేస్తోంది.

**ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా**




కౌంటింగ్, ఫలితంపైన రాజకీయంగా ఉత్కంఠ కొనసాగుతోంది. ఓట్ల లెక్కింపు వేళ ముందుగా పోస్టల్ బ్యాలెట్ ను లెక్కిస్తారు. ఆ తరువాత ఈవీఎంల లెక్కింపు మొదలవుతుంది. పోస్టల్ బ్యాలెట్ లో ఉద్యోగులు ఎవరికి ఓటు వేసారనే దాని పైన భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఈ దశలో ఈ ఓట్ల లెక్కింపు పైన తాజాగా సీఈవో కీలక ఆదేశాలు ఇచ్చారు. తాజా ఆదేశాలు బ్యాలెట్ పేపర్ వెనక రిటర్నింగ్ అధికారి సంతకమున్నా సీల్ లేదని పోస్టల్ బ్యాలెట్ ఇన్వ్యాలిడ్ చేయకూడదంటూ ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ఆదేశాలు జారీ చేశారు. రిటర్నింగ్ అధికారి సంతకానికి, బ్యాలెట్ చెల్లుబాటుకు సంబంధం లేదని సీఈవో స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్పైనా గెజిటెడ్ అధికారి సంతకం ఉంటే సీల్ లేదని వాటిని ఇన్వ్యాలిడ్గా పరిగణించకూడదని పేర్కొన్నారు. ఓటర్ తమ ఓటును బ్యాలెట్ పేపర్లో సక్రమంగా వేశారా, లేదా అని మాత్రమే చూడాలని మీనా ఆదేశించారు.

కలెక్టర్లకు మార్గదర్శకాలు : ఈ మేరకు రాష్ట్రంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు పంపినట్లు సీఈవో మీనా వెల్లడించారు. దీనిపై రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సిబ్బంది, సూపర్ వైజర్లకు జిల్లా ఎన్నికల అధికారులు వెంటనే సమాచారం ఇవ్వాలంటూ ఆదేశాల్లో పేర్కొన్నారు. అవసరమైతే శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ వెనక రిటర్నింగ్ అధికారి సీల్ వేయడం.. ఆయన బాధ్యతే అని స్పష్టం చేశారు. అదే విధంగా ఫెసిలిటేషన్ సెంటర్లో గెజిటెడ్ అధికారి సంతకం చేయడం, సీల్ వేయడం కూడా అక్కడి అధికారులు బాధ్యతే అని గుర్తు చేశారు. వీటిని అడ్డుగా చూపి ఇన్వ్యాలిడ్గా పరిణించకూడదన్నారు.

ఎవరికి కలిసొచ్చేను : సీఈవో ఆదేశాలతో పార్టీలకి భారీ ఊరట లభించినట్లయ్యింది. ప్రభుత్వ ఉద్యోగులంతా తమ వెంటే ఉన్నారంటూ టీడీపీ శ్రేణులు చెవుతున్నారు. తమ హయంలో ఇచ్చిన ఉద్యోగాలతోనే ఈ సారి పోస్టల్ బ్యాలెట్ సంఖ్య పెరిగిందని వైసీపీ నేతలు వాదిస్తున్నారు. టీడీపీ కూటమి చెబుతున్నట్లుగా ఏకపక్షంగా పోస్టల్ బ్యాలెట్ ఉండదని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ ఆమోదం పైన వస్తున్న కొన్ని సందేహాలకు సమాధానం వచ్చింది. ఈ తాజా ఆదేశాలతో తమ ఓటు శాతం పెరిగే అవకాశం ఉందని వైసీపీ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### కాకినాడ ఉప్పాడ తీరంలో ఎగిసిపడుతున్న రాకాసి అలలు



అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన రెమాల్తు ఫాను ప్రభావం ఆంధ్రప్రదేశ్ పై ఉండదని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. అయితే ఈ ప్రభావం కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ ) తీరంపై ప్రభావం కనిపించింది. సముద్రంలో రాకాసి అలలు ఎగసి పడుతూ అల్లకల్లోలం సృష్టిస్తున్నాయి. ఉప్పాడ నుంచి కాకినాడ వెళ్లే రహదారిపైకి కెరటాలు దూసుకొస్తుండడంతో ప్రయాణికులు రాకపోకలు సాగించటానికి ఇబ్బంది పడ్డారు. అధికారులు ముందు జాగ్రత్తగా రహదారిని మూసేశారు. ఉప్పాడ, కొనపాపపేట, మాయపట్నం తదితర గ్రామాలపై సముద్రపు అలలు ప్రభావం కనిపించింది.తీరం వెంబడి ఉన్న గృహాలు కోతకు గురయ్యాయి. తుఫాన్ ప్రభావం వల్ల పలుచోట్ల చెదురు ముదురు వర్షాలు, ఒకటి రెండు చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మరికొన్ని ప్రాంతాల్లో ఉదయం పూట అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని పేర్కొన్నారు.

## ఈవీఎంను ధ్వంసం చేసిన బీజేపీ అభ్యర్థి : అరెస్ట్ చేసిన పోలీసులు



భువనేశ్వర్: ఓటు వేసే సందర్భంగా బీజేపీ అభ్యర్థి ఈవీఎంను ధ్వంసం చేశాడు. దీంతో పోలింగ్కు అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో బీజేపీ ఎమ్మెల్యే అయిన ఆ అభ్యర్థిపై ప్రిసైడింగ్ అధికారి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఒడిశాలోని ఖుర్దా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చిలికా బీజేపీ ఎమ్మెల్యే ప్రశాంత్ జగ్దేవ్ ఈసారి ఖుర్దా అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి పోటీ చేశారు. బెగునియా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కౌనిపట్నలో ఓటరుగా ఆయన ఉన్నారు.

కాగా, శనివారం ఆరో దశ పోలింగ్ సందర్భంగా ప్రశాంత్ జగ్దేవ్ తన భార్యతో కలిసి పోలింగ్ బూత్కు వెళ్లారు. ఈవీఎం మొరాయించడంతో ఓటు వేసేందుకు కొంత సమయం వేచి ఉండాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రిసైడింగ్ అధికారి, ఆయన మధ్య వాగ్వాదం జరిగింది. ఆగ్రహించిన ప్రశాంత్, టేబుల్పై ఉన్న ఈవీఎంను లాగడంతో అది కిందపడి పగిలింది. దీంతో పోలింగ్కు విఘాతం కలిగింది.

మరోవైపు ఈవీఎంను ధ్వంసం చేసిన బీజేపీ ఎమ్మెల్యే, ఆ పార్టీ అభ్యర్థి ప్రశాంత్ జగ్దేవ్పై ప్రిసైడింగ్ అధికారి ఫిర్యాదు చేశారు. దీంతో ప్రజాప్రాతినిధ్య చట్టంతో పాటు ఐపీసీలోని పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రశాంత్ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. కోర్టు జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో ఖుర్దా జైలుకు ఆయనను తరలించారు.

# అప్పుల్లో ఏపీ సరికొత్త రికార్డు




● కిందటి ఆర్థిక సంవత్సరం చెల్లింపులను చాలావరకు పెండింగ్ ● ఈ ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలల్లోనే ఏకంగా 21 వేల కోట్ల అప్పు ● ఏకంగా నెలకు 10వేల కోట్లు రుణాలు సమీకరించడం గమనార్హం.

అమరావతి.. కొత్త ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలల్లోనే రూ. 21 వేల కోట్ల అప్పు... రూ. లక్ష కోట్లు దాటనున్న బహిరంగ రుణం ఆంధ్రప్రదేశ్ అప్పులు తేవడంలో తన రికార్డును తానే తిరగరాస్తోంది. ఏటికేడు లక్షల కోట్లు అప్పులు చేస్తోంది. అది ఎంతలా అంటే... కొత్త ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలల్లోనే ఏకంగా 21 వేల కోట్ల అప్పు చేసింది. వీటిని బహిరంగ మార్కెట్ నుంచి తెచ్చింది. ఈ లెక్క ఇలాగే సాగిపోతే... బహిరంగ రుణమే ఏడాదికి లక్ష కోట్లు దాటిపోనుంది. కొత్త ఆర్థిక సంవత్సరంలో ఏపీ ప్రభుత్వం కనీవినీ ఎరగని రీతిలో అప్పులు చేస్తోంది. గత ఆర్థిక సంవత్సరం బకాయిలనూ కొత్త ఏడాది చెల్లించేలా ఆర్థికశాఖ అధికారులు ప్రణాళిక రచించడంతో తొలి రెండు నెలల్లోనే విచ్చలవిడి అప్పులకు పచ్చజెండా ఊపేశారు. ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లోనే బహిరంగ మార్కెట్ రుణం మొత్తం 21వేల కోట్లకు చేరిపోయింది. ఈ స్థాయిలో రిజర్వ్బ్యాంకు నుంచి రుణాలు తీసుకోవడం చర్చనీయాంశమవుతోంది. గతంలో సగటున నెలకు 5,000 కోట్లకు మించి రుణాలు తీసుకున్న సందర్భాలు లేవు. జగన్ సర్కార్లో నెలకు అవి 7,000 కోట్లకు చేరి రికార్డు సృష్టించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏకంగా నెలకు 10వేల కోట్లు రుణాలు సమీకరించడం గమనార్హం. ఏప్రిల్లో 10వేల కోట్లే రికార్డు అనుకుంటే మే నెలలో దాన్ని 11వేల కోట్లకు చేర్చారు. ఇలా అయితే ఏడాది మొత్తానికి ఒక్క బహిరంగ మార్కెట్ రుణమే లక్ష కోట్లకు మించిపోనుంది. మార్చి నెలాఖరులో రాష్ట్ర ప్రభుత్వం రిజర్వు బ్యాంకుకు ఇండికేటివ్ క్యాలెండర్ పంపింది.

తొలి మూడు నెలల్లో ఏ వారం ఎంత రుణం తీసుకోనున్నారో తెలియజేసింది. ఏప్రిల్లో 13వేల కోట్లు, మే నెలలో 5,000 కోట్లు రుణం తీసుకుంటామని రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన ప్రతిపాదనలే విస్మయం కలిగించాయి. కానీ వాస్తవానికి 21వేల కోట్ల మేర అప్పులు పుట్టిస్తున్నారు. ఈ నెలలో చివరి మంగళవారం మే 28న మరో 2వేల కోట్ల రుణం కావాలని ఆర్బీఐకి ప్రభుత్వం వర్తమానం పంపింది. అదీ కలిపితే ఈ ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలల్లో అప్పు 21 వేల కోట్లకు చేరిపోతుంది. కేంద్రం ప్రతి ఆర్థిక సంవత్సరంలోనూ తొలి తొమ్మిది నెలలకు రుణపరిమితి నిర్ణయిస్తుంది. ఈసారి తొలి ఆరు నెలలకే అనుమతులు ఇచ్చింది.

రాష్ట్ర స్థూల ఉత్పత్తి అంచనాల ఆధారంగా ఈ అప్పుల మొత్తం తేలుస్తారు. స్థూల ఉత్పత్తి మొత్తాన్ని పెంచి చూపి, అదనపు అప్పులకు అనుమతులు సంపాదిస్తున్న ఉదంతాలూ ఉన్నాయి. కిందటి ఆర్థిక సంవత్సరం చెల్లింపులను చాలావరకు జగన్ ప్రభుత్వం పెండింగ్లో ఉంచేసింది.

కొత్త ఏడాది అప్పులతో వాటిని చెల్లించవచ్చనే ప్రణాళికే ఇందులో భాగం. వివిధ డీబీటీ పథకాలకు 14వేల కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇవ్వాలనే ప్రణాళిక రూపొందించినట్లు ప్రభుత్వమే అంగీకరించింది. కేంద్రం ఆరు నెలల్లో 47 వేల కోట్ల రుణ అనుమతులు ఇచ్చింది. ఆ లెక్కన నెలకు సగటున 8వేల కోట్ల వరకు రుణం తీసుకునే అవకాశం ఉంది. అంతకుమించి పోయి మరీ అప్పులు తెస్తుండటం గమనార్హం.మరోవైపు 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సొంత పన్నుల రూపంలో వచ్చిన రాబడి లక్ష 30వేల కోట్ల వరకు ఉంది. అంటే సగటున నెలకు 10వేల800 కోట్లు. పన్నుల రాబడికి మించిపోయి మరీ అప్పులు తెస్తున్న ప్రభుత్వం వాటిని తీర్చే మార్గాలను మాత్రం అన్వేషించట్లేదు.

### సీఎస్ దురాగతాలపై
## సిబిఐ విచారణ జరపాలి

● అసైన్డ్ చట్టాన్ని కాపాడాలి
● బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్. డి. విల్సన్



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : దళిత కార్పొరేషన్ల రద్దుకు, నరేంద్ర మోడీ ఢిల్లీ నుంచి పంపించే దళితుల నిధులు డైవర్ట్ కావడానికి పూర్తి బాధ్యత సీ.ఎస్ జవహర్ రెడ్డి భరించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిజెపి అధికార ప్రతినిధి ఆర్డీవిల్సన్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఎస్ఆర్ శంకరన్, కాకి మాధవరావు, సుజాత రావు వంటి అధికారులు కష్టపడి రూపొందించిన అసైన్డ్ చట్టం రద్దు వెనక కారకుడు జవహర్ రెడ్డి అని విల్సన్ అన్నారు. జవహర్ రెడ్డి ని సస్పెండ్ చేసి సిబిఐ విచారణ జరపాలన్నారు. ముఖ్యమంత్రి తప్పు చేసినా సరైన మార్గదర్శకత్వం వహించాల్సిన చీఫ్ సెక్రటరీ దళితుల పట్ల వ్యవహరించిన వైఖరి అగ్రకుల అహంభావాన్ని తెలియజేస్తుందని విల్సన్ దుయ్య బట్టారు. దళితుల జీవితాల్లో మార్పు రావడానికి ఉపకరించే భూమి కొనుగోలు పథకం, పండ్ల తోటలు పెంపకం, నర్సరీ ఏర్పాట్లు లిడ్ క్యాప్ ద్వారా చర్మకారులకు ఉపకరించే అనేక పథకాలు రద్దుకు జగన్మోహన్ రెడ్డి ఎంత కారకుడో సిఎస్ జవహర్ రెడ్డి కూడా అంతే కాకుడని జవహర్ రెడ్డి పై అట్రాసిటీ కేసు నమోదు చేసి విచారణ జరపాలన్నారు. దళితుల భూమి మరి ఎవరికి దక్కకుండా పటిష్టమైన అసైన్ చట్టం తీసుకొస్తే దాన్ని తుంగలో తొక్కడానికి జవహర్ రెడ్డి కూడా ఒక కారకుడు అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ పథకాల రద్దు పై గత ఐదేళ్లుగా పోరాటం చేస్తున్న చీఫ్ సెక్రటరీకి చీమకుట్టినట్టు కూడా లేకపోవడం దళిత వ్యతిరేక భావజాలమే అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో దళిత గిరిజన బలహీన వర్గాల విద్యార్థులకు విద్య కు అవకాశం కల్పించలేకపోవడం దగ్గర నుంచి, దళిత విద్యార్థులకు విదేశాలకు వెళ్లే అవకాశాన్ని కూడా గండి కొ ట్టింది జవహరే అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తాను తీసుకొచ్చిన దళిత పారిశ్రామిక విధానానికి కూడా తూట్లు పొడిచింది జగన్, జవహర్ రెడ్డి అన్నారు. దళితులైన డాక్టర్ సుధాకర్ నుండి, మాస్క్ పెట్టుకోలేదని కొట్టి చంపేసిన కిరణ్ వరకూ దళితులేనని ఏనాడు వాళ్ళ కుటుంబాల్ని అటు జగన్ రెడ్డి కానీ, ఇటు జవహర్ రెడ్డి సందర్శించలేదని, ఇద్దరి పైన అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. దళితుడు సుబ్రమణ్యాన్ని హత్య చేసిన అనంతబాబుని జగన్ రెడ్డి వెంటేసుకొని తిరుగుతుంటే అది తప్పని ఏ రోజు జవహర్ రెడ్డి సూచించలేదని, రాజ్యాంగపరంగా ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సూచనలు ఏమీ ఆయన ఇవ్వలేదన్నారు. శిరోముండనం సంఘటనలో వరప్రసాద్ కి మద్దతుగా రాష్ట్రపతి నుండి ఆదేశాలు వచ్చినా జవహర్ రెడ్డి అమలు చేయలేదన్నారు. జవహర్ రెడ్డి దురాగతాలపై బిజెపి అంతర్గత చర్చల్లో తాను చర్చిస్తానని ఈ మేరకు ప్రధాని కూడా లేఖ రాస్తానని అన్నారు.

స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి : గత ఐదేళ్లుగా అనేక అవకాశాలు కోల్పోయిన ఆంధ్రప్రదేశ్ లోని దళిత, గిరిజన బహుజనులకు ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయాల్సి ఉందన్నారు. గతంలో అమలు చేసిన భూమి కొనుగోలు పథకం నుండి వాహనాల పంపిణీ వరకు స్పెషల్ డ్రైవ్ ద్వారా అమలు చేయాలన్నారు.

నమ్మి మోస పోయిన వాలెంటర్లు : జగన్ ప్రభుత్వాన్ని నమ్మి వాలంటీర్లుగా పనిచేసిన చాలా మంది బడుగు వర్గాల యువతతో రాజీనామా చేయించిన జగన్ వైఖరి దారుణమని రాబోయే ప్రభుత్వాలు వాలంటరీగా పని చేసిన వారి జీవితాల్ని కాపాడాలన్నారు.

## సీఎస్ జవహర్ నిరూపిస్తే కాళ్లు పట్టుకుంటా

**జనసేన నేత, జీవీఎంసీ కార్పొరేటర్ మూర్తి యాదవ్**



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్లో సీఎస్ జవహర్ రెడ్డి వర్సెస్ జనసేన నేత, జీవీఎంసీ కార్పొరేటర్ మూర్తి యాదవ్ మధ్య మాటల యుద్ధమే నడుస్తోంది. ఈ ఇద్దరి సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పెరిగిపోతోంది. జవహర్ రెడ్డి కుమారుడు ఆధ్వర్యంలో జరిగిన భూ కుంభకోణంపై తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని మూర్తి మరోసారి స్పష్టం చేశారు. ఆదివారం విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడుతూ చట్టబద్ధంగా తీసుకునే ఎటు వంటి చర్యలకైనా తాను సిద్దంగా ఉన్నానన్నారు. మే 13, 20 తేదీల్లో విశాఖపట్నం వచ్చినట్లు సీఎస్ స్పష్టం చేశారని, మరి మే 9న విశాఖపట్నం నగరానికి ఆయన ఎందు కు వచ్చారని సందేహం వ్యక్తం చేశారు. ఒకవేళ స్నేహితుల వివాహానికి వస్తే భోగాపురం ఎయిర్ పోర్ట్ సమీక్షకు ఎందుకు వెళ్లారని సీఎస్ను మూర్తి యాదవ్ ప్రశ్నించారు.

**నిజమే..కొట్టేశారు** : ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక రాష్ట్రంలో 26 జిల్లాలుంటే ఉత్తరాంధ్రకు మాత్రమే ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. భోగాపురం పరిసర గ్రామాలు ఫ్రీ హోల్డ్ సర్టిఫికేట్లు ముందుగానే ఇచ్చారని గుర్తు చేశారు. ఆనందపురం, పద్మనాభం, భీమిలీలో సుమారు 700 ఎకరాల వరకు ఫ్రీ హోల్డ్ సర్టిఫికెట్లు ఎలా ఇచ్చారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. జీవో 596 ద్వారా వేల కోట్ల రూపాయిల కుంభకోణం జరిగిందని మరోసారి ఆరోపించారు. సీఎస్ కుమారుడు ఆధ్వర్యంలోనే ఈ భూ కుంభకోణం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో ముఖ్యంగా ఐఏఎస్లు, వైసీపీ నేతలే ఈ భూములను ప్రధానంగా కొట్టేశారని విమర్శించారు. సర్వాధికారాలు కలిగిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రైతుల వద్ద నుంచి భూమి మారలేదని చెప్పగలరా? ఈ భూములపై జరిగిన రిజిస్ట్రేషన్స్ రద్దు చేయగలరా? అని జవహర్ రెడ్డికి మూర్తి యాదవ్ ప్రశ్నలు సంధించారు.

**సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండి** : ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో సీఎస్గా సర్వాధికా రాలు కలిగి ఉన్నారన్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే ఈ భూ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. పోనీ సీబీఐ ఎంక్వైరీ అయి నా వేయించగలరా?. నేను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నాను. అందుకు నా వద్ద రుజువులు సైతం ఉన్నాయి. నేను చేసిన ఆరోపణల్లో నిజం లేదని నిరూపిస్తే సీఎస్ జవహర్ రెడ్డి కాళ్లు పట్టుకొని, మీడియా ముందు క్షమాపణ చెబుతానని మూర్తి యాదవ్ స్పష్టం చేశారు.

### బెంగళూరు రేవ్ పార్టీ కేసులో
## ఏపీ మంత్రి అనుచరుడి అరెస్ట్

● కేసు దర్యాప్తును వేగవంతం చేసిన బెంగళూరు పోలీసులు
● మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారణ ● పార్టీ ఏర్పాటులో మంత్రి కాకాణి అనుచరుడికి ముఖ్యపాత్రగా గుర్తింపు

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తున్న బెంగళూరు రేవ్ పార్టీ కేసు దర్యాప్తును స్థానిక పోలీసులు వేగవంతం చేశారు. ఈ కేసును సీసీబీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రధాన నిందితుడు వాసుతో పాటు మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వీరిలో ఏపీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, అన్నమయ్య జిల్లా రాయచోటి వైసీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిల అనుచరులు కొందరు ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే పార్టీలో మంత్రి కాకాణి పేరు ఉన్న కారు స్టిక్కర్ ను సీసీబీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని ఆధారంగా హైదరాబాద్ కు చెందిన పూర్ణారెడ్డి అనే వ్యక్తిని అరెస్టు చేశారు.

రేవ్ పార్టీ ఏర్పాటులో ఆయనది ముఖ్య పాత్ర అని, ఆయన మంత్రి అనుచరుడేనని పోలీసులు ధ్రువీకరించారు. ఇప్పటికే అరెస్టయిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అనుచరుడు అరుణ్ కుమార్ సెల్ ఫోన్ ఆధారంగా దర్యాప్తు సాగిస్తున్నామని వెల్లడించారు. ఈ పార్టీలో పాల్గొన్న సినీ నటి హేమ సహా మొత్తం ఎనిమిది మందికి సీసీబీ పోలీసులు శనివారం నోటీసులు జారీ చేశారు. మొత్తం 86 మంది డ్రగ్స్ తీసుకున్నట్టు వైద్య పరీక్షల్లో బయటపడిందని తెలిపారు. వీరిలో 59 మంది పురుషులు, 27 మంది మహిళలు ఉన్నట్టు తెలిపారు.


'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 27 మే 2024

editpage@suryaa.com

## ప్రేమంటే!



నువ్వు రాకమునుపు
ఏకాకిగా నేను
ఏ కాకా హెూటల్ లో కాఫీ చెప్పినా
రివ్వున వచ్చేది
అయినా గుటక గుటక కీ నడుమ
ఋతువులు మారినట్టుండేది
తాపీగా తాబేలు వాహనంపై
స్వారీ చేసినట్టుండేది
నువ్వు వచ్చాక,తోడొచ్చాక
తారల హెూటల్ లో కూర్చున్నప్పుడు
వెయిటర్ కోసం వెయిటింగ్ లోనూ
మన్వంతరం వచ్చే మెనూ కార్డ్ లోనూ
యుగాలు కూడా క్షణాలే ప్రియా!
మౌనంగా మెనూ నంతా అధ్యయనం
చేస్తావు
అభ్యంతర పెట్టక ఆరాధన గా
చూస్తుంటాను
ఒట్టు! పెసరట్టు చెప్పాక లోకం మరచి
పోతావు ఆనక...కన్నెత్తక ఫోన్ లో
మునిగి పోతావు
నిన్ను చూస్తూ కాలం మర్చిపోతాను
ఋతువులెన్నయినా..
చిటికెలో కరిగిపోతాయి అంతరిక్ష
యాత్ర అంతలోనే ముగిసినట్టు
ఇది కాదా ప్రియా,ప్రేమంటే.

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.**
**9440836931**


## పంచభూతాల సాక్షిగా



భూమి చెప్పింది
సహనంతో ఉండు
జ్ఞానాన్ని సముపార్జించుమని!
గాలి పలికింది
కార్యక్రమ నిర్వహణలో
ఆగకుండా కదలిపొమ్మని!
నిప్పు తెలిపింది
వెలుగులు చిమ్ముతూ
సాహసంతో సాగిపొమ్మని!
ఆకాశం ఆదేశం
ఆశయం గొప్పగా
సమ భావనతో ఉండుమని!
నీరు సందేశం
స్వచ్ఛమైన మనసుతో
నీతిగా మసులుకోమని!
గెలుపు పలకరిస్తుంది
కీర్తి కిరీటమవుతుంది
పంచభూతాల సాక్షిగా!
ఇదేగా ప్రకృతి సందేశం!!

**జగ్గయ్య.జి9849525802**

## ఇదేనా ప్రేమ?



వెన్నెల వెలుగులలో ధగ ధగ
మెరుస్తున్న తాజ్
కళ్లు మిరుమిట్లు గొలుపుతున్న
పాలరాతి మందిరం తాజ్
యమున ఒడ్డున ఠీవిగా నిలబడిన తాజ్
ప్రేమ అస్థిత్వాన్ని ప్రపంచానికి చాటి
చెపుతున్న తాజ్
షాజహాన్ హృదయావిష్కరణ చేస్తున్న
తాజ్
ముంతాజ్ మహల్ పేరును
చిరస్థాయిగా నిలిపిన తాజ్
ప్రపంచపు ఏడు వింతలలో ఒకటిగా
చరిత్రలో నిలబడిన తాజ్
యుగాలుగా తరాలుగా ప్రేమ ప్రతీకగా
నిలిచిన తాజ్
ఆనాటి మొఘల్ సామ్రాజ్య
స్వర్ణయుగానికి గుర్తుగా
నిలిచిన తాజ్
చరిత్రలో ఎన్నో అందమైన ప్రేమ
కథలు
ప్రతి ప్రేమ కోరుతుంది త్యాగం
ప్రతి ప్రేమ నౌక చేరదుతీరం
ప్రతి ప్రేమ విషాదాంతం
చక్రవర్తి చివరి దినాలలో కార్చిన అశ్రు
వులు
అనార్కలి ఘోరి నుంచి వినిపిస్తున్న
ఆర్తనాదాలు
తెలిసి తెలిసి ప్రేమ అగ్నిలో
మాడిపోతున్న శలభాలు
ఎప్పటికీ ఎడబాటేనా ప్రేమ?

**అరుణ డేనియల్**
**9000606889**

# అల్లసాని పెద్దనామాత్య రాసిన మనుచరిత్ర కథాసంగ్రహం



**వనం జ్వాలా నరసింహారావు**
**8008137012**

శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో, ఆయన భువనవిజయ అష్టదిగ్గజాలలో పేరొందిన పెద్ద కవీంద్రుడు అల్లసాని పెద్దనామాత్యుడు. ఆయనే "ఆంధ్ర కవితా పితామహుడు" అన్న బిరుదు కలవాడు. ఏదైనా మంచి ప్రబంధ కావ్యం రచించి లోకానికి పరమోపదేశం చేయాలని భావించిన అల్లసాని పెద్దన్న మనుచరిత్ర రచన చేశాడు. సాక్షాత్తు శ్రీకృష్ణదేవరాయలు ఈ గ్రంథానికి కృతిపతి. కృతిని అందుకొనే సమయంలో పెద్దన ఎక్కిన పల్లకిని తన చేత్తో లేవనెత్తి రాయలు ఆయన పట్ల తన గౌరవాన్ని ప్రదర్శించాడు.

స్వారోచిషమనువు జన్మ వృత్తాంతం ఇతిహాసంగా రచించబడిన మార్కండేయ పురాణం ఆధారంగా అల్లసాని మనుచరిత్ర రాశాడని అంటారు. మనుచరిత్రలోని ప్రతిపదం 'అల్లసానివాని అల్లికజిగిబిగి' అన్న మాటను సార్థకపరుస్తున్నది. పెద్దన మనుచరిత్ర రచనానంతరం అనేక ప్రబంధాలు దానికి ప్రతిరూపాలుగా వచ్చాయి. శ్రీకృష్ణదేవరాయలు కృతి రచించమని అల్లసానిని కోరినప్పుడు పెద్దన్నగారు ఈ పద్యం చెప్పారని అంటారు.

**"నిరుపహతి స్థలంబు, రమణీప్రియ దూతిక తెచ్చి యిచ్చు క**
**ప్పుర విడె మాత్మ కింపైన భోజన ముయ్యెల మంచ మొప్పు త**
**ప్పరయు రసజ్ఞు లూహ తెలియంగల లేఖక పాఠకోత్తముల్**
**దొరకని గాక ఊరక కృతుల్ రచియింపుమనంగ శక్యమే!"**

ఇల్లాలికి ఇష్టురాలైన చెలికత్తె (రమణీప్రియదూతిక) ప్రియమారగా తెచ్చి ఇచ్చే కర్పూర తాంబూలం (కప్పురవిడెము) ఉండాలి. మనసుకు నచ్చిన (ఆత్మకింపైన) భోజనమూ, భోజనం చేశాక కర్పూర తాంబూలం వేసుకొని విలాసంగా ఊగడానికొక ఉయ్యాలమంచం ఉండాలి. తాను చెప్పే కవిత్వంలో తప్పొప్పులు చూడగలిగే రసజ్ఞులూ, కవి ఊహను ముందుగానే తెలుసుకోగల వారూ అయిన ఉత్తమలేఖకులూ, ఉత్తమపాఠకులూ దొరకాలి. వీళ్ళందరూ దొరికినప్పుడే కానీ ఊరికే కృతులు రచించమంటే కుదురుతుందా (శక్యమే)? కుదరదు అంటున్నాడు అల్లసాని పెద్దన. అల్లసాని పెద్దన చెప్పిన ఈ పద్యం తెలియని సాహిత్యోపజీవులు తెలుగునాట దుర్లభులనే చెప్పొచ్చు. మనుచరిత్ర అనగానే అందరికీ గుర్తొచ్చే పద్యాలు, అర్థం తెలిసినా తెలియకపోయినా, చదవగానే (వినగానే) "ఓహెూ!" అనిపించే పద్యాలు:

**"అటజని కాంచె భూమిసురు డంబర చుంబి శిరస్సరజ్ఝరీ**
**పటల ముహుర్ముహుర్ లుఠ దభంగ తరంగ మృదంగ నిస్వన**
**స్ఫుట నటనానుకూల పరిఫుల్ల కలాప కలాపి జాలమున్**
**గటక చరత్కరేణు కర కంపిత సాలము శీతశైలమున్"**
**"ఎవ్వతెవీవు భీతహరిణేక్షణ ఒంటి చరించె దోటలే**
**కివ్వనభూమి భూసురుడ నే ప్రవరాఖ్యుడ త్రోవతప్పితిన్**
**క్రొవ్వన నిన్నగాగ్రమునకున్ చనుదెంచి పురంబుచేర నిం**
**కెవ్విధి కాంతు తెల్పగదవే తెరువెద్ది శుభంబు నీకగున్"**
**"ఇంతలు కన్నులుండ తెరువెవ్వరి వేడెదు భూసురేంద్ర ఏ**
**కాంతమునందునున్న జవరింద్ర నెపంబిడి పల్కరించు లా**
**గింతియ కాక నీవెరుగవే మునువచ్చిన త్రోవచొప్పు నీ**
**కింత భయంబులే కడుగ నెల్లిదమైతిమె మాటలేటికిన్"**

ఇక మనుచరిత్ర కథ విషయానికొస్తే......ఆర్యావర్త దేశంలో, వరణానది ఒడ్డున, అరుణాస్పదం అనే ఒక పురం వున్నది. ఆ పురంలో ప్రవరాఖ్యుడు అనే సద్బ్రాహ్మణుడు నివసిస్తున్నాడు. ఆయన వేదవేదాంగ పారంగతుడు. ధనికుడు. సచ్ఛీలుడు. ఆయన భార్య సోమిదమ్మ భర్తకు అన్ని విధాల అనుకూలవతి. ప్రవరుడికి అతిథి పూజ అంటే పరమానందం. భర్త ఆనందానికి అనుగుణంగా ఆయన భార్య సోమిదమ్మ ఎంతమంది అతిథులు వచ్చినా వంటచేసి వడ్డించడానికి వెరువదు. అతిథులు అర్థరాత్రి వచ్చినా మహానందంతో వారికి కావాల్సినవన్నీ సమకూరుస్తుంది.

ఇలా వుండగా ఒకనాడు ఒక సిద్ధుడు వారింటికి అతిథిగా వచ్చాడు. ఆయనకు సకలోపచారాలు చేసిన తరువాత, ఆయన ఎక్కడెక్కడ తిరిగాడని, ఎక్కడి నుండి ఎక్కడికి పోతున్నాడని ప్రశ్నించాడు ప్రవరుడు. అయన చూడని ప్రదేశం లేదని చెప్పి అదంతా తన దగ్గరున్న పాదలేపం మహిమని చెప్పాడు. ప్రవరుడి ప్రార్థనను మన్నించి సిద్ధుడు ఆయనకు ఆ పసరు ఇచ్చి పాదాలకు పూసాడు. తక్షణమే ప్రవరుడు హిమగిరిని చూడాలనుకోవడం, వెంటనే అక్కడికి పోయి నిలవడం జరిగింది. అక్కడ అనేక దివ్యస్థలాలను చూసి మధ్యాహ్నానికల్లా ఇంటికి పోదామని అనుకున్నాడు. అయితే ఆయన కాలికున్న పసరు హిమాలయాల మంచుకు కరిగిపోవడం వల్ల ఎగరలేకపోయాడు. దిగులుతో ఏంచేయాలో తోచక అటూ-ఇటూ తిరగసాగాడు.

ఇంతలో సమీపంలో ఆయనకొక గంధర్వ రమణి వీణ వాయిస్తూ కనిపించింది. ఆమె ఎవరని అడిగి, తన విషయం చెప్పి, తనకు ఇంటికి పోవడానికి దారి చూపమని కోరాడు ప్రవరుడు. అతడిమీద ఆపాటికే మది తగిలిన ఆమె, తన పేరు వరూధిని అనీ, తన చెలికత్తెలతో అక్కడు వుంటున్నాననీ, తన ఇంటికి రమ్మనీ, విందు ఆరగించమనీ అన్నది. తానక్కడ వుండడానికి వీలులేదని, అగ్నిహెూత్రాది కర్మకాండలు చేయాలని, తనను ఇంటికి పంపే ఏర్పాటు చేయమని కోరాడు ప్రవరుడు. అక్కడే వుండిపోయి తనను కూడి సుఖించమని వరూధిని కోరినప్పటికీ ప్రవరుడు అంగీకరించలేదు. ఆయన తిరస్కారానికి వరూధిని భంగపడ్డది, బాధ పడింది, కోపం తెచ్చుకున్నది. కళ్లల్లో నీరు తెచ్చుకుంటూ, వరూధిని, ప్రవరుడి మీద పడి కౌగలించుకొని పెదవులను నొక్కడానికి ప్రయత్నించింది. ఆమె ప్రయత్నాన్ని కొనసాగనీయకుండా ప్రవరుడు ఆమెను తోసాడు. ఆమె తనకు జరిగిన పరాభవానికి దుఃఖించింది. చివరకు ఆమెను వదిలి ప్రవరుడు ఏదో విధంగా స్వస్థలానికి చేరుకున్నాడు.


ఇదిలా వుండగా, అంతకు పూర్వం నుండి వరూధినిని మోహించి తిరస్కారానికి గురైన గంధర్వుడు ఒకడు, ఈ వృత్తాంతాన్ని ఆసాంతం గమనించి ప్రవరుడి రూపంలో ఆమెను చేరాడు. వరూధిని అతడిని చూసి నిజమైన ప్రవరుడనే భావించింది. కాసేపు అసలైన ప్రవరుడి లాగానే వరూధిని అంటే ఇష్టంలేనట్లు ప్రవర్తించాడు. చివరకు కొన్ని నిబంధనలు పెట్టి ఆమె పొందుకు అంగీకరించాడు. ఆ తరువాత వారిద్దరూ చిరకాలం సుఖాలను అనుభవించారు. వరూధిని గర్భవతి అయింది. తనకు పాదలేపనం ఇచ్చిన సిద్ధుడు కనిపించాడని అబద్ధం చెప్పి వరూధినిని ఒప్పించి, ఆమె దగ్గర సెలవు తీసుకొని, తన మార్గాన తాను పోయాడు ప్రవరుడి రూపంలో వున్న గంధర్వుడు. వరూదినికి అసలు విషయం తెలియదు.

ఒక శుభ ముహూర్తాన వరూధిని చక్కటి కుమారుడిని కన్నది. అతడికి స్వరోచి అని పేరు పెట్టింది. సకల విద్యలు నేర్పించింది. అతడు ఆ ప్రాంతంలో రాజ్యపాలన చేయసాగాడు. ఒకనాడు ఒక మహారణ్యానికి వేటకు పోయాడు సైన్యంతో. ఆ సమయంలో ఒక దుర్మార్గుడైన రాక్షసుడు ఒక అనాథ రమణిని బాధించడం చూసాడు. ఆమె గురించిన విషయాలు తెలుసుకున్నాడు. ఒక ముని శాపం వల్ల తన చెలికత్తెలు క్షయ రోగం పాలయ్యారని, తనను ఒక రాక్షసుడు వెంటాడుతున్నాడని ఆమె చెప్పింది. తానొక గంధర్వ కన్యను అన్నది. తాను ఇందీవరాక్షుడు అనే గంధర్వుడి కుమార్తె మనోరమను అని చెప్పింది. తనకు తెలిసిన 'అస్త్రహృదయం' అనే విద్యను స్వరోచికి నేర్పింది. దాని సహాయంతో తనను వెంబడిస్తున్న రాక్షసుడిని చంపమన్నది. స్వరోచి రాక్షసుడిని చంపాడు. అతడి దేహం నుండి ఒక దివ్య తేజస్సు వెలువడింది. తాను శాపవశాన వున్న ఇందీవరాక్షుడు అనే గంధర్వుడిని అన్నాడు. తనకు, తన కూతురుకు చేసిన మహెూపకారం కారణాన ఆయుర్వేద విద్యను నేర్పుతానని, తన కూతురు మనోరమను ఇచ్చి వివాహం చేస్తానని అన్నాడు స్వరోచితో. ఇరువురి అంగీకారంతో వారి పెళ్లి జరిగింది.

తనకు తెలిసన ఆయుర్వేద విద్య ద్వారా మనోరమ చెలికత్తెలకు చికిత్స చేసాడు స్వరోచి. వారికి వారి పూర్వ సౌందర్యం వచ్చింది. వారిద్దరిని కూడా స్వరోచి వివాహం చేసుకున్నాడు. ఆ ముగ్గురితో స్వరోచి చాలా కాలం సుఖంగా జీవించాడు. ఆ తరువాత ఆ అరణ్యంలోని వనదేవత కోరిక మీద ఆమెను కూడా వివాహం చేసుకున్నాడు స్వరోచి.

కొన్ని దినాలకు స్వరోచి ద్వారా వనదేవత గర్భం దాల్చింది. నవమాసాలు నిండిన తరువాత ఒక చక్కటి కుమారుడిని కన్నది. స్వారోచిషుడు అనే పేరుకల ఆ బాలుడు యుక్తసమయంలో శ్రీహరిని గురించి తపస్సు చేసాడు. శ్రీహరి ప్రత్యక్షమై, భూలోకంలో ధర్మాన్ని రక్షించమని, రెండవ మనువై పాలించమని ఆదేశించాడు స్వారోచిషుడిని. ఆయన అలాగే చేసి చివరకు శ్రీహరిలో ఐక్యం అయ్యాడు.

(వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ ప్రచురించిన మనుచరిత్రము ఆధారంగా)




# నైర్మల్యానికి నగిషీలు చెక్కే కవనసమయాలు

కవిత్వం ఎన్నో జీవనదృశ్యాలను సౌందర్యవంతం చేస్తుంది. సారవంతం చేస్తుంది. మరెన్నో భావోద్వేగాలకు అక్షరాల పరిమళాలద్దుతుంది. ఇంకెన్నో సందర్భాలను సందేశాల సమీరాలుగా చేస్తుంది. తాత్విక సూర్యకిరణాలతో వేకువలా ఉద్భవించి శతాబ్దాల హృదయమాలిన్యపు చీకటిని తొలగిస్తూనే వుంటుంది. జీవితాలకు మనిషితనం పచ్చదనాలను తొడగడానికి అది ఆమని అవుతూనేవుంటుంది. వెన్నెలంత మార్మికత్వాన్ని మనసుపొరల్లో ప్రసరింప జేయడానికి అది చంద్రోదయమవుతూనేవుం టుంది. శ్రమైకజీవన సౌందర్యాలను మనము ందు కుప్పలుగా పరుస్తూనేవుంటుంది. బ్రతుకు పోరులోని పలు దృశ్యాలకు భాష్యం చెబుతూనే వుంటుంది. ఆనందపు జల్లులతో మనల్ని మురిపించే అనుబంధాల తొలకరి అవుతుంటుం ది. బ్రతుకు చింతనలో హృదయ నైర్మల్యానికి దారితీసే సూఫీతత్వాన్ని బాగా ఆకలింపు చేసు కొని ఈ కవితా సౌందర్యాలను తన తాజా కవితాసంపుటి 'నేను.. కొన్ని సూఫీ సమయాలు' ద్వారా సాహితీలోకంలోకి వొంపుతున్న వర్తమాన కవి మెట్టా నాగేశ్వరరావు. ఈ కవి నిరంతర కవిగా సూఫీతత్వాన్ని ప్రతిఫలింపజేసే ఒక ముసాఫిర్ ఆత్మగీతం, మనిషోక పద్యం, మెట్టా మాణిక్యాలు(రుబాయిలు), నాగన్ సుడుల సవ్వడి అనే సంపుటాలను వెలువరించాడు. విమర్శ వైపుగా బలమైన అడుగులు వేస్తున్నాడు. చదివించే వ్యాసనిర్వహణ కళ వున్నోడు. తన జీవితానుభవాలకు సామాజిక చింతనతో బాటు తాత్విక చింతననూ జోడించి కవిత్వం చేశాడు. జీవనకల్లోలంలోని పలు పార్శ్వాలనూ స్పృశిం చాడు. ఒంటరితనపు నదులను దాటించే పడవ లాంటి, విరక్తి మోడు మీద మొలిచే ఆశచిగురు వంటి కవిత్వాన్ని వెలువరించాడు. ఈ కవిత్వం శ్రామిక జీవనలోతుల్నీ స్పృశించింది. తాను తిరు గాడిన నేల శ్వాసల్నీ అక్షరీకరించింది. అందుకే పొడిబారిన గుండెలే కనిపించే ఊరిలో లేని వాగు, మనిషికి సూక్ష్మదృష్టిని అణువణువూ చేసే చీమలు, ఒక జీవితకాలపు రమణీయ జ్ఞాపకమైన నెమలికన్ను, ధాన్యంతో పాటు విరివిగా హృదయ ధనమూ పండించే మబ్బులు, జీవనవైభవాన్ని యెరుకగా ఇచ్చి పంపే తాండా, సీతాకోకల్లా రెక్క లు తొడుక్కొని హృదయాలపై వాలే నేలవరా లు(పసిపిల్లలు), నాన్న తుదిశ్వాస విడిచిన సమయాన్ని చూపించినప్పుడు చెరగని జ్ఞాపకమై తనను విషాదవానగా కురిపించే గడియారం, ఉబుసుపోని మనిషి కలాలు చింతగింజలాట లాడుకున్న చింతలతోపు, అలలూయెల్లెక్కి కన్నె పిల్లల నడుముల్లా ఊగే నది మీది పడవలు...

ఇవన్నీ ఈకవికి కవితా వస్తువులయ్యాయి. ప్రకృతిలో హైకూ కవిలా, ఇస్మాయిల్ కవిలా తనదైన సిరావిహారం చేస్తున్నాడు. రాజకీయ పెద్దమనుషులుగా చెలామణి అయ్యే వారి స్వార్థం తో దేశాల మధ్య జరిగే బీభత్స యుద్ధాలకు పసి మొగ్గలు బలయ్యే దైన్యస్థితిని ఈ కవి కలం వొడిసిపట్టుకుంది. గాజాజాగాలో పసిపిల్లలు సమాధులవుతుంటే కలతపడుతున్నాడు. పిల్లలను గొప్పగా తలపోస్తున్నాడు. అందుకే 'పెద్దరికాలు దేశం కొమ్ములుగా మొలిచాక/సాంకేతికత అరాచకమైంది/ అక్షింతలు వేసి దీవెనలివ్వాల్సిన/ పెద్దల చేతులు అన్యాయుధాలై/పిల్లల నెత్తిపై మరణపిడుగుల్ని కురిపిస్తున్నాయి'(యుద్ధమూ... పిల్లలు)అంటూ ఈకలం వాపోతుంది. 'అతడి గుండె ఒక నాగలి/పంటసాల దాని కల/విశ్వ విద్యాలయాల్లో చదవని మట్టిశాస్త్ర ఆచార్యుడు....ఒళ్లుచీల్చుకొచ్చిన చెమటకాల్వల తోడుగా తడి/అతడి పాదం సాగినంతమేరా పంటపుత్తడి(నాగలికత) అంటూ రైతన్నకు నీరాజనాలర్పించే ఈ కవిత్వం 'వాన కురవక/కంకులు దీసే చేను వాటేస్తే/వానపడే దాకా/ఒకపూట పస్తులుండే రైతుది ప్రేమ'(ప్రేమ దృశ్యాలు) అంటూ రైతుకు, మట్టికి వున్న అనుబంధాన్నీ తెలియజేస్తుంది. 'చీపురు కట్టలు/ సూర్యుడికన్నా ముందు మేల్కొంటాయి/




వాకిలిని అద్దం చేసి దాని ప్రతిబింబంగా సూర్యుణ్ణి హీనపరుస్తాయి/ చీపురుకట్టలు పట్టు కొని వీధులూడ్చే తల్లులు/బతుకు యుద్ధాన్ని గెలిచే ఝాన్సీరాణులు'(పనిముట్లు)...'రోజంతా రేవుబడిలో/శ్రమాక్షరాలను దిద్దుకొచ్చిన ఉతుక మ్మలు/జీవితంపై సాధికారతను సంపాదించారు/ పెనిమిటి మృత్యుగాలికి కొట్టుకుపోయినా/గుండె ను ఉక్కుపిండం చేస్కుని/దిగులును రేవుబండపై ఉతికిపారేస్తారు. వాళ్లు చేస్తున్నదంతా యుద్ధమ ని/వాళ్లు దాచుకున్న కన్నీరే చెప్పగలదు/కానీ ఆ కన్నీటిని ఒక్కసారైనా తాకాలి/ మలినమైన జీవితం శుభ్రపడుతుంది' (ఉతుకమ్మలు) అంటూ బహుజనుల శ్రమజీవన సౌందర్యాల్నీ, దుఃఖాల్నీ, ఆత్మవిశ్వాసాల్నీ ఆవిష్కరిస్తుంది. 'గోదావరి సాక్షిగా ఆమె నాలోకి ప్రవహించింది/నా మనసును సారవంతమైన పంటగా పండించి' (స్త్రీనాన్న) అంటూ పురుషుని జీవితంలోకి స్త్రీమూర్తి ప్రవేశాన్ని ప్రకృతి ప్రతీకలతో కవితామయం చేస్తుంది. సహచరి గొప్పతనాన్ని నాన్నతనంగా భావన చేయడం మెట్టాలోని ఉదాత్త చేతన. కొత్త అభివ్యక్తి. జీవనవైవిధ్యాన్ని గమనిస్తూ మైదానంలో నిలబడ్డ మనిషిలో ఇరుకుతనాన్నీ, ఇరుకుసందులో నడిచే మనిషిలో విశాలత్వాన్నీ ఈ కవిత్వం దర్శిస్తుంది. 'నన్ను తెల్లంగిలో చూస్తే/ఆధిపత్యపు కండ్లు కోపాలు పోతాయి/నలిగిపోయేలా కనబడాలె వాండ్లకు/ తెల్లంగిలో వెలిగితే కుత కుత లాడతారెందుకో... మా అస్తిత్వం వెలుగులు ప్రజ్వరిల్లితే/అదే మా తెల్లంగి(తెల్లంగి మా కల) అంటూ ఆత్మగౌరవా నికి ప్రతీకగా కనిపించే తెల్లంగి కలను సాకారం చేసుకోవాలని ఈ కవిత్వం తపిస్తుంది. సూఫీ తత్వంతో పరిమళించే ఈ కవిత్వం అక్షరాల తాత్వికతతో బ్రతుకుల్ని పలురకాలుగా శుభ్రప రచడానికి ప్రయత్నిస్తుంది. 'మార్మికత తేటతెల్లం కావాలంటే/మనిషి ముసుగుల్ని చించిపారేసే యుద్ధం చేయాలి/ఏ కురుపుల్లేని దేహం లానే/ ఏ దిగజారుడుతనం లేని మనసే మహామార్మికం' అంటూ మనసు ఏవిధంగా మార్మికం కావాలో సూచిస్తుంది. 'పూలతోటలో తిరిగితేనే/పరిమళభ రితం అవుతుందా బతుకు/మనుషుల మధ్య విరికోమలంగా/మనసును విరబూయిస్తేనేగా తావి'(ప్రపంచకాలు అంటూ బ్రతుకు పరిమ ళభరితం అయ్యే మార్గాన్ని సూచిస్తుంది. 'కూసింత చాలు ఆత్మజాగాలో తచ్చాడు/కాళ్ల కింద ధూళిపొరలన్నీ రాలిపోయి/సత్యాన్ని మాత్రమే దృష్టికిస్తావు (కుసింతచాలు)...'రాతిని శిల్పంగా చెక్కుతున్నట్టు /ముఖాన్ని కూడా వంపులు దీర్చాలి/ ఒంపులన్నీ సొంపులుగా కాదు/ఆత్మీయతకు అద్దం పట్టాలే'(సుముఖంగా) అంటూ ఆత్మజ్ఞానాన్ని ప్రబోధిస్తుంది. 'ఇక్కడున్నవన్నీ పురోగమనాల రూపంలోని తిరోగమనాలు/లోపలీర్ష్య బైట నవ్వనట నావైదు ష్యం/పతనాల్ని ఉత్సవాలుగా చేస్కునే బుధులు/కోరి మరీ వెలుగు రస్తాలో చీకటడుగులు'(ఇక్కడ) అంటూ మలినమైపోయిన మానవ మనస్తత్వాన్ని ఎత్తి చూపుతుంది. ఈ కవి కవిత్వంలో 'మసిలోంచి నక్షత్రాల్ని తీసింది అమ్మ/అంట్లు తోమినప్పుడల్లా'... 'కత్తికీ హృదయసౌందర్యముంది/లేకుంటే దాని పదును గౌడ జీవితాన్ని పోషించలేదా'...'వాన అద్దంగా మారిపోయింది/ చినుకులషవర్ కింద బర్రెలు స్నానం చేశాక'(చిట్టి కవనాలు) వంటి వైవిధ్యభరితమైన పదచిత్రాలూ, భావప్రతిమలు కనిపిస్తాయి. హృదయంలో నిలిచే బొమ్మలవీ. 'సూర్యబావిలోంచి కాంతిజలాన్ని తోడుకొని లోపలితానంచేస్తాను/నేనే సూర్యోదయమయ్యాక /బతుకొక వేకువరాగం పాడుతోంది/పుత్తడి మెరుపులో చిత్తాన్ని ఆశించలేను/మమతలతడి పారించి/నన్నోమనిషిగా పండించుకుంటాను (నేను...కొన్ని సూఫీ సమయాలు) అంటూ సూఫీ వెలుగులో మనిషి తనను మనిషిగా మలచుకునే క్రమాన్ని ఆవిష్కరించిన ఈ కవి కవిత్వం 'పాప పుట్టింది/చంద్రోదయం అప్పట్నుంచి మా లోగిలి నుంచే... పాప నవ్వుల్లో వెన్నెల సముద్రం'(పాపాయి లోకాలు) అంటూ అనుబంధ పరిమళాన్ని వెదజల్లుతుంది. ఆడ పిల్లలను అపురూపంగా పెంచాలనే సందేశంగా కూతురమ్మ దీర్ఘకవితను రాస్తున్నాడు. యూనివ ర్సల్ డాటర్ గా ఆడపిల్లలను ధైర్యశాలులుగా, ప్రేమస్వరూపులుగా నిలబెట్టడంలో ఈ కావ్యం సఫలమవుతున్నది. దాని భూమికలు పాపాయి లోకాల్లో వున్నాయి. 'చింతలతోపు యిపుడు గతం/నల్లకోబ్రాలా వచ్చిన తార్రోడ్డు/ప్రతి చెట్టునీ కాటేసింది/నీడలు మరణించాయి/అప్పటినుంచే తీపి దృశ్యాలు కనుమరుగై/మావూరి వూపిరి చేదుగా మారిపోయింది'(చింతలతోపు) అంటూ ప్రియమైనవాటినెన్నింటినో పురాజ్ఞాపకాలుగా మార్చివేసే ప్రపంచీకరణ వికృత స్వరూపాన్ని దర్శిస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ కవి త్వం మనిషి నైర్మల్యానికి నగిషీలు చెక్కుతూ మని షితనం కోసం తపిస్తుంది. మెట్టా నాగేశ్వరరాను నాణ్యమైన సృజనకు అభినందనలు.

నేను...కొన్ని సూఫీ సమయాలు, మెట్టా నాగేశ్వరరావు కవితాసంపుటి, పుటలు 170, వెల రూ.220, 9951085760


**-డాక్టర్ కొత్వాలు అమరేంద్ర**
**9177732414**

# చరిత్ర మరచిన చెరగని సంతకం సోయం గంగులు

**ఐనాల భరత్,**
**9640266152**

**(గత వారం తరువాయి)**

ఈ సందర్భాలలోనే ఆ కోయ గూడెలలో ఉండే కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, విందువినోదాలు, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయం వంటి విషయాలును వివరణాత్మ కమైన శైలిలో వివరించారు. తన మిత్రుల గురించి, తన తండ్రి కోయ కుల పెద్ద అయిన రాములు, ఆయన భార్య పాపమ్మ సంతానం విషయాలను వివరించారు. 22 సంవత్సరాల వయస్సులో అప్పటికే పెళ్ళి అయిన రెండేళ్ళ బిడ్డతో ఉన్న వాళ్ళ చుట్టాల అమ్మాయిని మాములుకట్టి మరి పెళ్ళి చేసుకోవాలి. అని నిర్ణయం తీసుకున్నాడు. ఆలోచన వచ్చిందే తడవుగా ఏలూరులో సాగు పనికి కుదిరిన సందర్భలో వ్యవసాయ పనులు, వాటిని ఆశక్తితో నేర్చిన గంగులు పనితనం వర్ణించిన తీరు బాగుంది. గంగులు అక్కడ పని చేస్తున్న కాలంలోనే స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా క్విట్ ఇండియా ఉద్యమం జరుగుతున్న, క్రమాన్ని ప్రజలు పాల్గొని అరస్ట్ అవుతున్న అంశాలు వివరించారు. మొదటిగా ఈ ఉద్యమాలను చూస్తూనే గంగులులో జాతీయ ఉద్యమాల పట్ల ఆశక్తి, పోరాటాల పట్ల ఇష్టానికి బీజం పడ్డట్టు అర్థం చేసుకోవచ్చు. ఇవన్నియు జరుతున్న కాలంలోనే డబ్బు సంపాదించి తన గూడె తను వచ్చి ఈ ప్రాంతంలో మారిన పరిస్థితులను అవగతం చేసుకున్న సంగతులు ప్రస్తావించారు. కోయల్లో గట్టుల ఏర్పాటు గురించి , వాటి వలెనే పెళ్ళిళ్ళు, బంధుత్వాలు ఏర్పాటు అవుతాయి అన్న విషయాలను వివరించారు. కోయ జనుల పై ఫారెస్ట్ ఉద్యోగులు 32 రకాల పన్నులు వసూలు చేసేవారు. గంగులుకు ఈ సంగతులు తెలిసిన అందరితో పాటు తాను ఉన్నాడు. దేశ స్వాతంత్ర్య గురించి మిత్రులతో ఆలోచనలు, చర్చలు జరిపేవాడు. ఈ క్రమంలోనే దేశానికీ స్వాతంత్ర్య వచ్చింది. ఆ పండుగ ఆదివాసీ జనులతా జరువుకున్నారు. కానీ వాళ్ళ కోయ ప్రాంతం అంత నైజం ఏలుబడిలో ఉంది. ఒక 20 గ్రామాలు నైజంతో పనిలేదు అని స్వతంత్ర ప్రకటించడం వంటి చరిత్రకారుల కథనాలు వివరించారు. ఈ విధంగా కొనసాగుతున్న తరుణంలోనే నైజం రజాకార్ల సైన్యంతొ మన్యం సైన్యం ఎదురుతిరిగి యుద్ధం ప్రకటించారు. ఈ విధంగా అన్ని విషయాలను యదార్థంగా, చారిత్రక విషయాలకు పెద్ద పీత వేయడంతో పాటు, భావి పరిశోధనలకు ఆస్కారం కల్పిస్తూ ఆధారాలు వెలువరించారు. అధికంగా ఆయుద సంపత్తి వున్న నిజాం సైన్యం, బాణాలు, అమ్ములు, చిన్న తుపాకులు, గుండెల్లో ధైర్యం మాత్రమే ఉన్న కోయ సైన్యం దాటికి తట్టుకోలేక వెనుదిరిగిపోవడంతో,వారి యొక్క యుద్ధనీతి, పోరాట పటిమను అర్థం చేసుకోవచ్చు.తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట లేని కడు పేదరికంలో కొట్టుమిట్టాడే, కోయ యువకులు, నిజాంను ఎదురించడం, ఆయన సేనలు తోకముడవడం, నిజాంకు నచ్చలేదు, తత్ఫలితంగా వాళ్ళ మీద పగ ప్రతీకారం పెంచుకున్నాడు. కమ్యూనిస్ట్ పార్టీ దళాలపై అడవి ప్రజలలో ఉన్న అపనమ్మకాన్ని, గంగులు అనేక ఇబ్బందులకు ఓర్చిమరి క్రమక్రమంగా వారిలో ధైర్యాన్ని నింపి, వారికి ఆసరాగా నిలబడిన తత్వ గమనిచవచ్చు. అడవి ప్రాంతంలో ఏమిలేకున్నా, ఏమి చేయకుండా ఉన్నప్పటికీ, పెత్తందార్లకు, ఇనాం కట్టవలసిందే, ఫారెస్ట్ ఆఫీసర్లకు బయపడి వణికిపోతు బ్రతకాల్సిదే, అనే సంఘటనలు ఇందులో చాలా ఉన్నాయి. వీటిని బట్టి నాటి అధికారుల మొదలు, కింది స్థాయిలో ఉన్న పోలీసులు, ఫారెస్ట్ ఆఫీసర్లు, ముఖ్యంగా స్త్రీలను ఎంత ఘోరమైన ఇబ్బందులు పెట్టి ఉంటారో మనం అర్థం చేసుకోవచ్చు. దళాలను గంగులు నమ్మిన ఘట్టాలను, ఆదివాసిల గురించి, బడుగు ప్రజల గురించి సంఘం పడ్డ తాపత్రయం ఆదివాసీ యువకుడిగా ఉన్న గంగులు అర్థం చేసుకోవడంతో పాటు తన మిత్రులతో మిగతా ప్రజలతో గొంతెత్తి చెప్పడం, చప్పట్లు కొట్టించి ఆమోదం తెల్పడం వంటి సన్నివేశాలు మంచి స్క్రిప్ట్ చదువుతున్న అనుభూతిని, అచ్చమైన నవలగా నిజాలను పాఠకులకు పంచి ఇస్తాయి. గెరిల్లా వీరుడిగా ఆలోచనతొ చాకచక్యమైన నిర్ణయాలు తీసుకుని దండును నడిపినాడు. ఒకటి,రెండు సందర్భాలలో,తన సైన్యం ఇబ్బందులు పడకుండా తప్పించాడు. ఎర్ర జెండా పట్ల ప్రజలకు నమ్మకం కల్గించి, ఆ జెండానే ప్రజలకు అండ రక్షణ అని నమ్మి తన పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలు ఆకళింపు చేసుకొని అగ్ర నాయకులైన సుందరయ్య గారు, నలమల్ల గిరి ప్రసాద్ గారు, ఎలమద్ది రామయ్య గారు మొదలిన వారి మన్ననలను పొందడం మాములు విషయం కాదు. ఒకనొక సందర్భలో సుందరయ్య, గంగులు గురించి అన్న మాటలు మనం ప్రస్తావించుకుంటే మనం ఈ విషయాన్ని తేలికగా అర్థం చేసుకోవచ్చు. ఎంతో శ్రద్ధతో పార్టీ నాయకత్వం అతడి అభివృద్ధికి దోహదం చేసింది. అతను పార్టీ ఎడల గౌరవపూర్వకంగా నమ్రతతో మేళిగేవాడు.. ఆయన ధైర్యశాలి, సైనికంగా ఎత్తుగడలు వేయడంలో నేర్పరి. శత్రువుల జాడను పసిగట్టి చాలా మెలుకువగా మాటుగాచి దెబ్బకొట్టే శక్తి ఉండేది. చాలాసార్లు యుద్ధం అనివార్యం అనుకున్న సందర్భాలలో కూడా తన సేనలను సునాయాసంగా తప్పించేవాడు. దీనివల్ల గంగులు వ్యక్తిత్వం మిగతా వారికంటే ఎందుకు విలక్షణ అనేది, అగ్ర నాయకత్వం అర్థం చేసుకొని, ఏ అంచనాతో ఉండేదో అనే విషయం స్పష్టమవుతుంది. తనకు సంబంధలేని కేసులో నాటి అధికారులు, గంగులు పేరు చేర్చిన సంఘటన కూడా చాలా వివరణాత్మకగా రాశారు. దానిలో ప్రధాన విషయం నాటి హైదరాబాదు పోలీసులు, మద్రాసు పోలీసులు, గంగులును పట్టుకున్న వారికి 10 వేలు బహుమానం ప్రకటించారు. ఆ పైకం కోసం కుట్ర పూరితంగా ఇరికించారని అర్థంచేసుకోవచ్చు, ఈ విషయాలు సవివరగా రాశారు. 1951లో గంగులు ఒకానొక పంచాయితీ కోసం ఒంటరిగా రావడం చూసి వాళ్ళ దూరవు చుట్టం అయిన చంద్రమ్మను సామ ధన భేద దండోపాయలు రచించి, ఒప్పించి, డబ్బు ఆశ చూపి మత్తుకల్లు తాగించి, స్పృహలో లేని సమయంలో సైనికాధికారులు, పోలీసులు, భూస్వాములు వచ్చి తన దగ్గర ఉన్న గైడర్ ను దక్కించుకొని గంగులును బంధించిన ఘటన చాలా బాధాకరంగా వర్ణించారు. 3 రోజులపాటు తీవ్ర ఇబ్బందులకు గురిచేసి, రుదక్ష పల్లిలో కళ్ళుపీకి శరీరం అంతా కిరోసిన్తో తడిపి, కాల్చి, తోలు ఉడిపోయేలా రాచి రంపాన పెట్టి, చెట్టుకు కట్టి కొట్టి, రహస్యలు చెప్పమని గోళ్ళు పీకి, చిత్రవధ చేసిన సంఘటనలు చాలా ఉద్వేగపూరితంగా కళ్ళవెంట నీరు కారి పోయేలా చాలా హృద్యంగా రాశారు. 1951 మార్చ్ 27-29 మధ్య ఘోరంగా కాల్చి చంపినారని వివరించారు. అన్నిటిని భరించి ప్రాణం అర్పించాడే కానీ తాను నమ్మిన పార్టీ రహస్యలను ఒక్కటికూడా బయటి పెట్టిన ప్రాణ త్యాగం, గంగులులో చూడవచ్చు. ఆయన మరణనంతరం ఎన్నో సభలు, స్మారక సమావేశాలు నిర్వహించినట్లు రచయితలు పేర్కొన్నారు. ప్రజలకు నిజాలను చెప్పి అన్యాయాన్ని ఎత్తిచూపి, అభాగ్యులకు అండగా నిలవాల్సిన ప్రజలకు గొంతుకలా మారాల్సిన పత్రికలు గంగులు మరణం వాస్తవాలు దాచి, ఎలా పాలక పక్షాల అడుగులకు మడుగులు ఒత్తుతాయో వివరిస్తూ కొన్ని శీర్షికలును పాఠకులకు విశదం చేశారు. కోయ ప్రజల ఆహారం ఆకులలమే అని ఆంధ్రపత్రిక 1950 ఆగస్ట్ లో రాసింది. మళ్ళీ అదే పత్రిక ఆగస్ట్ 7న భద్రాచలం ఏజన్సీలో తిండి గింజల ఇబ్బంది అని లేఖలలో ప్రకటించిది. తరువాత దుమ్మగూడెంలో అన్నార్తుల బాధలుఅనే వివరమైన వార్త కథనాన్ని రాసింది. ఈ విధంగా ప్రభుత్వానికి కష్టం రాకుండా కాపలా కాస్తున్న విధివిధానాలను సునిశితమైన విమర్శ దృష్టితో వివరించారు.




ఉపసంహార: సోయం గంగులు కోయ జాతి బిడ్డ అయినాప్పటికి ఆయన పోరాట పటిమ తన జాతి కోసం, తన ముందు జరిగే అన్యాయాలను, అక్రమాలను, అసమానతలను ఎదురించడంలో తాను ఎంచుకున్న పోరాట స్పూర్తి ఈనాటి తరం అందరికి ఆదర్శంగా నిలిచేలా అధ్యతం ఈ రచనలో చూడవచ్చు. నిజాం రజాకార్ మూకలకు, స్థానిక జమీందారు, జాగిర్దారు, పటేల్, పట్వారి, గ్రామాధికార్లు, అమానుషాలకు, వారు వేసిన పన్నులకు, వ్యేతిరేకంగా చేసిన పోరాటం చిరస్మరణీయ. అడుగడుగునా పోరాటమే అనేలా యూనియన్ సైన్యాలకు, సైతం వ్యేతిరేకంగా దండు కట్టి, తన జాతిని సమకట్టి చేసిన వీరోచిత పోరాటం ఈ చారిత్రక నవల నిండా దర్శనమిస్తుంది.

చివరిగా ఆయన ఆశయాలు కొనసాగించాల్సిన బాధ్యత అందరి పైన ఉంది. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు, ఆదిమవాసి ప్రాంతాల స్వ పరిపాలన గురించి ఆలోచించాలి. అలాగే రచయితలు కోరుకున్నట్లు పరిశోధనాత్మకగా క్షేత్రంలో తిరిగి చేసిన సందర్భాలలో ఆయా ప్రజలకు కావల్సిన చేయవలసిన పనులు వివరించారు. వాటిని అమలు చేయాలి. అటువంటి వాటిలో కొన్ని ఏజన్సీలో పెట్టె ఫ్యాక్టరీలు-బిపిఎల్, సింగరేణి వంటి సంస్థలు సంపాదించే లాభాలలో 20% ఆ ఏజన్సీ సంక్షేమం కోసం ఖర్చు చేయాలి. కానీ అలా జరగడం లేదు. ఇది 1996 సమత జడ్జిమెంట్ చెప్పిందే. ఏజన్సీ గ్రామసభలకు అధికారాన్ని కల్పించే పెసా చట్టం(2005)దాని సవరణ (2011) ప్రకారం కానీ అధికారులు ఈ పని చేయడం లేదు.

గిరిజన ప్రాంతాల్లో భూ బదలాయివులు జరగాలని, వాళ్ళు సేకరించిన అటవీ ఉత్పత్తులను, వారికే చెందేలా చూడాలి. ఫారెస్ట్ శాఖలో అవినీతి లేకుండా చూడాలి. వ్యవసాయ కార్మికులకు కరువు పనులు కల్పించాలి. వారిని మన తోటి మనుషులుగా చూస్తూ వారి హక్కులు కాల రాయకుండా,ఉండాలి. వారికీ రావాల్సిన ప్రయోజనాలు, అందరికి అందించి కాలయాపన కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉంది. అప్పుడే గంగులు ఆకాంక్షించిన మన్యం స్వ పరిపాలన సాధ్యం అవుతుంది. కేవలం 105 పేజీలలో జీవితం ఉన్నత కాలం ప్రజలకోసం జీవించి మరణచిన మహానుభావుడ్ని మనకు సాక్షాత్కరింప చేసిన రచయితలు ముత్యం, శివలింగం గార్లకు నమస్సులు. ఇటువంటి త్యాగధనులను వెలికితీసి సమాజానికి అందించాల్సిన బాధ్యత సాహితి వేత్తలమీద ఉన్నది. మట్టి మనుషుల నెత్తుటి సంతకంతొ తడచిన జమేదారు బంజర పొరలను తడమి చూసి మన పనిలో మనం కార్యోన్ముఖుల కావాల్సిఉంది.

# తగ్గిన గోల్డ్, సిల్వర్ మెరుపులు

యూఎస్లో వడ్డీ రేట్లు తగ్గుతాయన్న అంచనాలు క్రమంగా ఆవిరి అవుతుండడంతో అంతర్జాతీయ మార్కెట్లో పసిడి రేటు తగ్గుతోంది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,335.20 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలో, ఈ రోజు బంగారం ధరల్లో ఎలాంటి మార్పు లేదు. వెండి రేటు కూడా స్థిరంగా ఉంది.

**తెలంగాణలో బంగారం, వెండి ధరలు** :హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ 72,440 వద్దకుబీ 22 క్యారెట్ల బంగారం ధర రూ 66,400 వద్దకుబీ 18 క్యారెట్ల బంగారం ధర రూ 55,060 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్లో రూ 96,000 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది.

**ఆంధ్రప్రదేశ్లో బంగారం, వెండి ధరలు** :విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ 72,440 వద్దకుబీ 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర రూ 66,400 వద్దకుబీ 18 క్యారెట్ల బంగారం ధర రూ 55,060 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర రూ 96,000 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.



## 26 నుంచి అమెజాన్ బిజినెస్ వాల్యూ డేస్




బెంగళూరు : అమెజాన్ బిజినెస్ తన ఫ్లాగ్షిప్ ఈవెంట్, బిజినెస్ వాల్యూ డేస్ను ఫిబ్రవరి 26 నుండి ప్రారంభించి 1 మార్చి 2024 వరకు వ్యాపార కస్టమర్లందరికీ ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ఈవెంట్ సరిపోలని డీల్లను ఆస్వాదించగల వ్యాపార కస్టమర్లకు అదనపు ప్రయోజనాలను అందిస్తుంది. స్మార్ట్వాచ్లు, గృహ మరియు వంటగది ఉపకరణాలు, ల్యాప్టాప్లు, ఆఫీస్ ఫర్నిచర్, సెక్యూరిటీ కెమెరాలు, స్మార్ట్ టీవీలు మరియు మరిన్ని వంటి ఉత్పత్తులపై ఆఫర్లు. వ్యాపార కస్టమర్లు ల్యాప్టాప్లు, మానిటర్లు, స్మార్ట్వాచ్లు ఆఫీస్ ఫర్నిచర్, చిన్న మరియు పెద్ద ఉపకరణాలు, సెక్యూరిటీ కెమెరాలు, డెకర్ మరియు ఫర్నిషింగ్ ఉత్పత్తులు, స్మార్ట్ టీవీలు మరియు ఇతర ఆఫీస్ ఇంప్రూవ్మెంట్ ఉత్పత్తులలో లక్షల ఉత్పత్తులపై 70% వరకు తగ్గింపును పొందవచ్చు. పెరుగుతున్న కొద్దీ, వ్యాపార కస్టమర్లు ఈ ఉత్పత్తులపై రూ 49999 కంటే ఎక్కువ ప్రీ-పెయిడ్ ఆర్డర్లపై రూ 5000 వరకు అదనపు క్యాష్బ్యాక్లను కూడా పొందవచ్చు.

## జావా 42 బాబర్ కొత్త వేరియంట్



జావా మోటార్సైకిల్స్ తన '42 బాబర్' బైకును కొత్త 'రెడ్ షీన్' వేరియంట్లో లాంచ్ చేసింది. ఇది కొత్త పెయింట్ స్కీమ్ పొందటమే కాకుండా.. కొత్త అల్లాయ్ వీల్స్, కొన్ని కాస్మెటిక్ ట్వీక్లను పొందుతుంది. ఈ బైక్ ధర రూ. 2.29 లక్షలు (ఎక్స్ షోరూమ్). స్టాండర్డ్ వేరియంట్ కంటే దీని ధర రూ. 9550 ఎక్కువ. కొత్త కలర్ జావా 42 బాబర్.. రెడ్ షీన్ ట్రిమ్ ట్యూబ్లెస్ డైమండ్ కట్ అల్లాయ్ వీల్స్తో పాటు రెడ్ అండ్ క్రోమ్లలో పూర్తి చేసిన సరికొత్త డ్యూయల్ టోన్ కలర్ స్కీమ్ను పొందుతుంది. ఇది దాని మునుపటి మోడల్స్ కంటే కొంత ఆకర్షణీయంగా ఉంటుంది. జావా 42 బాబర్ కొత్త వేరియంట్లో కాస్మెటిక్ అప్డేట్స్ కాకుండా.. ఇంజిన్, పర్ఫామెన్స్ వంటి వాటిలో ఎటువంటి అప్డేట్స్ లేదు. కాబట్టి ఇందులో అదే 334 సీసీ సింగిల్ సిలిండర్ లిక్విడ్ కూల్డ్ ఇంజిన్ పొందుతుంది. ఇది 29.5 బిహెచ్పి పవర్ మరియు 30 న్యూటన్ మీటర్ టార్క్ అందిస్తుంది. ఇంజిన్ 6 స్పీడ్ గేర్బాక్స్తో జత చేయబడి ఉంటుంది.

## హాట్ కేకుల్లా మహీంద్రా ఎక్స్ యు వి 3ఎక్స్ వో పెట్రోల్ వేరియంట్ బుకింగ్స్..



మహీంద్రా ఎక్స్యువి 3ఎక్స్వో ఎస్యువి డెలివరీలు మే 26 2024 నుండి ప్రారంభం మయ్యాయి. మే 15న బుకింగ్లు ప్రారంభమైన గంటలోపే సబ్-కాంపాక్ట్ ఎస్యువి 50,000 బుకింగ్లను సంపాదిం చిందని ఆటోమేకర్ గతంలో ప్రకటించింది. ఎక్స్యువి 3ఎక్స్వో 9 వేరియంట్లలో అందుబాటులో ఉంది. దీని బేస్ మోడల్ ఎక్స్-షోరూమ్ ధర రూ.7.49 లక్షలు. మహీంద్రా ఎక్స్యువి 3ఎక్స్వోకొత్త ఎస్యువిని కస్టమర్లు ఈ రోజు నుంచి సొంతం చేసుకోవచ్చు. అయితే 70 శాతం మంది ప్రజలు 70 శాతం ఈ ఎస్యువి పెట్రోల్ వేరియంట్ను బుక్ చేశారు. ఇప్పటికే బుకింగ్స్ ఫుల్ అయ్యాయని మహీంద్రా అండ్ మహీంద్రా వెల్లడించింది. ఈ వేరియంట్ భారీ బుకింగ్స్ను అందుకుంది. మహీంద్రా ఎక్స్యువి 3ఎక్స్వో 9 ట్రిమ్స్ ఎం1, ఎం2, ఎం2 ప్రో, ఎం3, ఎం3 ప్రో, ఏఎక్స్ 5, ఏఎక్స్5 లగ్జరీ, ఏఎక్స్7, ఏఎక్స్7 లగ్జరీలలో అందుబాటులో ఉంది. నివేదిక ప్రకారం ప్రారంభ డెలివరీలు 4 వేరియంట్లు ఏఎక్స్5, ఏఎక్స్5 ఎల్, ఏంఎక్స్3, ఏంఎక్స్3 ప్రో. ఏఎక్స్5 ట్రిమ్ ప్రారంభ ధర రూ. 10.69 లక్షలు కాగా ఏఎక్స్5 ఎల్ ధర రూ. 11.99 లక్షలతో ప్రారంభమవుతుంది. కాగా ఏంఎక్స్3, ఏంఎక్స్3 ప్రో వేరియంట్ల ధర వరుసగా రూ. 9.49 లక్షలు, రూ. 9.99 లక్షలు. నివేదికల ప్రకారం పెట్రోల్ వేరియంట్కు అత్యధిక డిమాండ్ ఉంది. ఎక్స్యువి 3ఎక్స్వో బుకింగ్లలో దాదాపు 70 శాతం పెట్రోల్ వేరియంట్కే. ఇది మునుపటి మోడల్ ఎక్స్యువి 300 విక్రయాలలో కనిపించిన డిమాండ్ నుండి భిన్నంగా ఉంటుంది. ఈ డిమాండ్ను తీర్చడానికి మహీంద్రా ఇప్పటికే ఎక్స్యువి 3ఎక్స్వోను 10,000 యూనిట్ల కు పైగా ఉత్పత్తి చేసింది. ఉత్పత్తి సామర్థ్యాన్ని నెలకు 9,000 యూనిట్లకు పెంచారు. అవుట్గోయింగ్ ఎక్స్యువి 300 మోడల్ ఉత్పత్తి సంఖ్యలతో పోల్చినప్పుడు ఈ పెరుగ దల ముఖ్యమైనది. మహీంద్రా అండ్ మహీంద్రా ఆటో ఫార్మ్ ఎక్విప్మెంట్ సర్వీసెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సిఈఓ అయిన రాజేష్ జెజురికర్, సకాలంలో డెలివరీ చేయడా నికి మహీంద్రా నిబద్ధతను నొక్కిచెప్పారు. ముఖ్యంగా మొదటి సారి కారు కొనుగోలు దారులు ఎక్కువ కాలం వేచి ఉండకపోవచ్చు. తొలిసారిగా కారు కొనుగోలు చేసేవా రు కారు కోసం నెలల తరబడి నిరీక్షించాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.

## గృహవినియోగ గ్యాస్ సిలిండర్ ధరలు



నిత్యావసర వస్తువుల్లో ఒకటైన గ్యాస్ సిలిండర్ ధరలు అంతర్జాతీయ ముడి చమురు రేట్లపై ఆధారపడి ఉంటుంది. ఈ ధరలను ప్రతి నెల ఒకటో తారీఖున సవరిస్తుంటారు. అయితే, ఈ మధ్య కాలంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ రేట్లను పెంచారు. కానీ ప్రజలు నిత్యం ఉపయోగించే గృహ వినియోగ ధరలు మాత్రం స్థిరంగా కొనసాగుతున్నాయి.

హైద్రాబాద్ : రూ.966, వరంగల్ : రూ.974, విశాఖపట్నం: రూ. 912, విజయవాడ : రూ.927, ,గుంటూరు : రూ.944

# మళ్లీ తెరపైకి సంపద పన్ను

**అమల్లోకి వచ్చిందంటే 2 శాతం బాదుడు**

**భారతదేశ స్థూల దేశీయోత్పత్తిలో 2.73 శాతానికి సమానం**

**భారీ ఆదాయాన్ని ప్రభుత్వం ఆర్జించవచ్చు**



మన దేశంలో ధనిక - పేద అంతరం తరాలుగా కొనసాగుతోంది, ఆ అగాథం ఎప్పటికప్పుడు పెరుగుతోంది. గత కొన్నేళ్లుగా దాఖలవుతున్న ఇన్కమ్ టాక్స్ రిటర్నులను పరిశీలిస్తే, భారత్లో లక్షాధికారుల సంఖ్య వేగంగా వృద్ధి చెందుతున్నట్లు తెలుస్తుంది. అదే సమయంలో, పేదల పరిస్థితులు మాత్రం మెరుగుపడలేదు.

తెర పైకి వచ్చిన 'సంపద పన్ను' చర్చ ప్రస్తుతం, దేశంలో లోక్సభ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో, దేశంలో సంపద పన్ను చర్చ మరోసారి తెర పైకి వచ్చింది. ఆర్థిక అసమానతలను దృష్టిలో ఉంచుకుని, సంపన్నులపై ప్రత్యేక పన్ను విధించాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. దేశంలోని ధనవంతులపై సంపద పన్ను విధించాలన్న వాదనను సమర్థిస్తూ ఇటీవలే బయటకు వచ్చిన ఒక పరిశోధన పత్రం, ఆ చర్చను మళ్లీ తీవ్రతరం చేసింది.'భారతదేశంలో తీవ్ర అసమానతలను తొలగించేందుకు సంపద పన్ను ప్యాకేజీ ప్రతిపాదన' పేరుతో వెలువడిన పరిశోధన నివేదికను రూపొందించడంలో ప్రఖ్యాత ఆర్థికవేత్త థామస్ పికెట్టీ కూడా సహకరించారు. సంపన్నుల ఆస్తులపై 2 శాతం సంపద పన్ను విధించాలని ఆర్థికవేత్తలు పరిశోధన పత్రంలో సిఫార్సు చేశారు. దీనితో పాటు, 33 శాతం వారసత్వ పన్నును కూడా సూచించారు. రూ.10 నికర విలువ దాటిన వ్యక్తులపై...ఆ పరిశోధన ప్రకారం... "రూ.10 కోట్ల కంటే ఎక్కువ నికర సంపద ఉన్న వ్యక్తులపై సంపద పన్ను విధించాల్సిన అవసరం ఉంది. ఆర్థిక అసమానతలను తగ్గించడంలో ఇది సాయపడుతుంది. ఆర్థిక వ్యవస్థ కూడా ప్రయోజనం పొందుతుంది. సంపద పన్ను విధిస్తే, భారతదేశ స్థూల దేశీయోత్పత్తిలో 2.73 శాతానికి సమానమైన భారీ ఆదాయాన్ని ప్రభుత్వం ఆర్జించవచ్చు".

చాలా తక్కువ మందిపై మాత్రమే ప్రభావంరూ. 10 కోట్ల కంటే ఎక్కువ నికర సంపద కలిగిన వ్యక్తులపై ప్రతిపాదిత పన్ను విధిస్తే, అది అతి తక్కువ మంది వ్యక్తులపై ప్రభావం పడుతుందని ఆర్థికవేత్తలు పరిశోధన పత్రంలో వెల్లడించారు. నివేదిక ప్రకారం, 99.96 శాతం మంది జనాభాపై పన్ను భారం పడదు. ఎందుకంటే, రూ.10 కోట్ల కంటే ఎక్కువ నికర విలువ కలిగిన వ్యక్తుల శాతం చాలా తక్కువగా ఉంది. భారతదేశంలో ఆర్థిక అసమానతలకు సంబంధించిన చాలా నివేదికలు, పరిశోధన పత్రాల్లో తీవ్రమైన ఆందోళనలు వెల్లువెత్తాయి. 2014-15 నుంచి 2022-23 మధ్య కాలంలో దేశంలో ఆర్థిక అసమానతలు వేగంగా పెరిగాయని, ధనవంతుల వద్ద సంపద పోగుపడుతోందని కూడా తాజా పరిశోధనలో తేలింది. 2022-23 నాటికి, దేశంలోని మొత్తం సంపదలో 40 శాతం పైగా వాటా కేవలం 1 శాతం మంది సంపన్నుల చేతుల్లోనే ఉంది. మొత్తం దేశ ఆదాయంలో వాళ్ల 22.6 శాతం వాటాదార్లు. దక్షిణాఫ్రికా, బ్రెజిల్, అమెరికా సహా చాలా దేశాల కంటే చాలా ఎక్కువ. దేశంలో లోక్సభ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో సంపద పన్నును సిఫారసు చేస్తూ పరిశోధన నివేదికను ప్రచురించడం గమనార్హం. ఓటింగ్ ప్రక్రియ గత నెలన్నర రోజులుగా కొనసాగుతోంది. ఏడు చివరి దశ పోలింగ్ జూన్ 01న జరుగుతుంది. జూన్ 04న లోక్సభ, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

# జూన్ 14 తర్వాత ఆధార్ కార్డులు పనిచేయవా?

న్యూఢిల్లీ: ఆధార్కు సంబంధించి సోషల్ మీడియా సహా బయట ఈ మధ్య తెగ చర్చ జరుగుతోంది. జూన్ 14 లోపు వ్యక్తిగత వివరాలు అప్డేట్ చేయకపోతే కార్డు పని చేయదంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ వదంతులను భారత విశిష్ట గుర్తింపు ప్రాధికారిక సంస్థ కొట్టిపారేసింది. ఆధార్లో కేవలం ఉచితంగా వివరాలు సవరించుకోవడానికి మాత్రమే జూన్ 14 గడువని తెలిపింది. మార్చుకోకపోయినా ఆధార్ పనిచేస్తుందని స్పష్టం చేసింది. తర్వాత కూడా వివరాలు మార్చుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపింది. ఆధార్ కేంద్రాలకు వెళ్లి నిర్దేశిత రుసుము చెల్లిస్తే సరిపోతుందని వివరించింది. వివరాల మార్పునకు విధించిన జూన్ 14 గడువు సమీపిస్తుండటంతో అనేక వదంతులు వ్యాపిస్తున్నాయి. ఉచితంగా ఆన్లైన్లో ఆధార్ వివరాలు అప్డేట్ చేసుకునేందుకు ఉడాయ్ తొలుత 2023 డిసెంబర్ 14 వరకు అవకాశం ఇచ్చింది. తర్వాత దాన్ని రెండు దఫాల్లో జూన్ 14 వరకు



పొడిగించింది. ఆలోపు ఆన్లైన్లో తగిన పత్రాలు సమర్పించి ఉచితంగా వివరాలు అప్డేట్ చేసుకోవచ్చు. ఆధార్ కార్డు కోసం పేరు నమోదు చేసుకున్న నాటి నుంచి పదేళ్లు పూర్తయిన వారు వివరాలను అప్డేట్ చేసుకోవాలని ఉడాయ్ గతంలో సూచించింది. కనీసం పదేళ్లకోసారి గుర్తింపుకార్డు, చిరునామా ధ్రువీకరణ పత్రాలు సమర్పించి కేంద్ర గుర్తింపు సమాచార నిధి (సెంట్రల్ ఐడెంటిటీస్ డేటా రిపాజిటరీ లోని వివరాలను అప్డేట్ చేసుకోవాలని ఉడాయ్ పేర్కొంది. ఈ ప్రక్రియ వల్ల పౌరుల సమాచారం సీఐడీఆర్ వద్ద ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ ఉంటుందని వివరించింది. తద్వారా కచ్చితమైన సమాచారం నిక్షిప్తమవడానికి దోహదం చేస్తుందని తెలిపింది.

వివరాలు అప్డేట్ చేసుకోవడానికి ఉడాయ్ వెబ్సైట్లోకి లాగిన్ అయ్యి తాజా గుర్తింపు కార్డు, అడ్రస్ వివరాలను సబ్మిట్ చేయాలి. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ, కిసాన్ పాస్బుక్, పాస్పోర్ట్ వంటివి గుర్తింపు, చిరునామా రెండింటికీ ధ్రువీకరణ పత్రాలుగా వినియోగించుకోవచ్చు. టీసీ, మార్క్షీట్, పాన్/ఇ-పాన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి గుర్తింపు ధ్రువీకరణ పత్రంగా.. విద్యుత్, నీటి, గ్యాస్, టెలిఫోన్ బిల్లులను (మూడు నెలలకు మించని) చిరునామా ధ్రువీకరణ పత్రంగా ఉపయోగించుకోవచ్చని ఉడాయ్ పేర్కొంది. ధ్రువీకరణ పత్రాలను స్కాన్ చేసి 'మై ఆధార్' వెబ్సైట్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది.

# తొలి యులిప్ ఐసీఐసీఐ ప్రు ప్లాటినం

ముంబై: డిస్ట్రిబ్యూటర్లకు వారి కస్టమర్ల ఫండ్ వేల్యూ ఆధారంగా చెల్లింపులు జరిపే విధానంలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ తమ తొలి యూనిట్ లింక్డ్ ప్రోడక్ట్ అయిన ఐసీఐసీఐ ప్రూ ప్లాటినంను ఆవిష్కరించింది. ఈ విధానంలో డిస్ట్రిబ్యూటర్లకు వారి కస్టమర్ల అసెట్స్ను బట్టి (నిర్వహణలో ఉన్న అసెట్స్) కమీషన్లు చెల్లించబడతాయి. పాలసీ వ్యవధి ఆసాంతం పెట్టుబడులను కొనసాగించే విధంగా కస్టమర్లను ప్రోత్సహించేలా డిస్ట్రిబ్యూటర్లకు ఈ విశిష్టమైన ఉత్పత్తి ప్రోత్సాహకాలు అందిస్తుంది. అలాగే దీర్ఘకాలంలో సంపదను పెంచుకునేందుకు వ్యయాలు, పన్నులపరంగా ఇది కస్టమర్లకు అనువైన మార్గంగా ఉంటుంది. ఎటువంటి వ్యయాలు లేదా పన్నులపరమైన భారాలు లేకుండా కస్టమర్లు వివిధ అసెట్ క్లాస్లకు ఉచితంగా ఎన్నిసార్లయినా మారే సౌలభ్యాన్ని ఐసీఐసీఐ ప్రూ ప్లాటినం అందిస్తోంది. ఈ ప్రోడక్ట్ కింద కస్టమర్లు 21 ఫండ్స్ నుంచి దేన్నయినా ఎంచుకోవచ్చు. వీటిలో ఈక్విటీకి సంబంధించి 13, డెట్ మరియు బ్యాలెన్స్ కేటగిరీల్లో చెరి నాలుగు ఫండ్స్ ఉన్నాయి. అలాగే నాలుగు పోర్ట్ఫోలియో వ్యూహాల ఆప్షన్లు ఉన్నాయి. "డిస్ట్రిబ్యూటర్లకు వారి కస్టమర్ల ఫండ్ విలువను బట్టి చెల్లింపులు జరిపే విధంగా





రూపొందించిన ఐసీఐసీఐ ప్రూ ప్లాటినం ప్రోడక్టు అనేది, ఈ తరహాలో మా కంపెనీ అందిస్తున్న తొలి యూనిట్-లింక్డ్ ప్రోడక్టు. ఇది ఇరువర్గాలకు దీర్ఘకాలంలో ప్రయోజనం చేకూర్చగలదు. మేము నిరంతరంగా సరళతరమైన, వినూత్నమైన ప్రోడక్టులు, ప్రక్రియలను రూపొందించేందుకు కృషి చేస్తుంటాం. సరైన మాధ్యమం ద్వారా సరైన ధరకు సరైన కస్టమరుకు సరైన ఉత్పత్తిని అందించాలన్నది మా లక్ష్యం. ఇందులో భాగంగా మేము యాన్యుటీ, పెన్షన్ సేవింగ్స్ ప్లాట్ఫాంపై పలు విశిష్టమైన ఉత్పత్తులను ప్రవేశపెట్టాం. కొనుగోలు తేదీ నుంచి కట్టిన ప్రీమియంలు అన్నీ కూడా 100 శాతం రీఫండ్ చేసే విధమైన యాన్యుటీ ప్రోడక్టు కూడా వీటిలో ఉంది. కస్టమర్లు తమ అవసరాల నిమిత్తం పాక్షికంగా విత్డ్రా చేసుకునేందుకు కూడా వీలు కల్పించే సాంప్రదాయ పాలసీని కూడా ఆఫర్ చేస్తున్నాం. డిస్ట్రిబ్యూటర్లకు అదే రోజున పేఅవుట్ కమీషన్లను చెల్లించే ఏకైక జీవిత బీమా సంస్థ కూడా మాదే కావడం గమనార్హం. 2024 ఆర్థిక సంవత్సరంలో మా సేవింగ్స్ పాలసీల్లో సుమారు 45 శాతం పాలసీలను అదే రోజున జారీ చేసిన మైలురాయిని కూడా సాధించాం. జీవిత బీమాకు సంబంధించి క్లెయిమ్లు చాలా కీలకమైన అంశం. కస్టమర్లకు స్నేహపూర్వకమైన సంస్థగా మేము అన్ని క్లెయిమ్లను అత్యంత వేగంగా సెటిల్ చేయాలనే లక్ష్యంగా పనిచేస్తున్నాం. 2024 ఆర్థిక సంవత్సరంలో కేవలం 1.3 రోజుల సగటు టర్నెరౌండ్ సమయంతో పరిశ్రమలోనే అత్యుత్తమ స్థాయిలో 99.2% క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి సాధించడం దీనికి నిదర్శనం" అని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ శ్రీ అమిత్ పల్టా తెలిపారు.

ఐసీఐసీఐ ప్రూ ప్లాటినం రెండు లైఫ్ కవర్ వేరియంట్స్ను అందిస్తోంది. గ్రోత్ ప్లస్ వేరియంట్ కింద నామినీకి సమ్ అష్యూర్డ్ లేదా ఫండ్ వేల్యూ, రెండింటిలో ఏది ఎక్కువైతే అది లభిస్తుంది. ఇక ప్రొటెక్ట్ ప్లస్ వేరియంట్ కింద నామినీకి సమ్ అష్యూర్డ్ అలాగే ఫండ్ వేల్యూ కూడా లభిస్తుంది.

# 100 నగరాల్లో విజన్ ఐఏఎస్ యుపిఎస్సి అభ్యాస్ ప్రిలిమ్స్

హైదరాబాద్ : ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ టీచింగ్లో అగ్రగామి సంస్థ అయిన విజన్ ఐఏఎస్ , భారతదేశంలోని 100కి పైగా నగరాల్లో యుపిఎస్సి అభ్యాస్ ప్రిలిమ్స్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. యుపిఎస్సి అభ్యాస్ ప్రిలిమ్స్ ఏ వి కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, సైన్స్ కామర్స్ (హైదరాబాద్లోని ఆఫ్లైన్ సెంటర్) లో జరిగింది . హైదరాబాద్లో 1,000 కంటే ఎక్కువ మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా 28,000 మందికి పైగా దీనిలో పాల్గొననున్నారు. మే 26, 2024న దీనిని నిర్వహించటానికి షెడ్యూల్ చేయబడింది.



హైదరాబాద్, బెంగళూరు, అహ్మదాబాద్, భోపాల్, చండీగఢ్, ఢిల్లీ, గౌహతి, జైపూర్, జోధ్పూర్, లక్నో, ప్రయాగ్రాజ్, పూణే మరియు రాంచీ సహా పలు నగరాల్లోని వివిధ కేంద్రాలలో పరీక్ష జరుగుతుంది. యుపిఎస్సి ప్రిలిమ్స్ పరీక్ష యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ పరీక్ష ప్రయాణానికి నాంది పలికుతుంది. దీని ప్రాముఖ్యతను గుర్తిస్తూ, ఆబ్జెక్టివ్ థింకింగ్ మరియు రీజనింగ్ స్కిల్స్ను విశ్లేషించడంలో మరియు పెంపొందించడంలో ఔత్సాహికులకు సహాయప డేందుకు విజన్ ఐఏఎస్ అభ్యాస్ ప్రిలిమ్స్ను నిర్వహిస్తోంది విజన్ఐఏఎస్, హైదరాబాద్, బ్రాంచ్ హెడ్, హరేకృష్ణ సింగ్ మాట్లాడుతూలి 'యుపిఎస్సి అభ్యర్థులకు ఇది సంతోషకరమైన రోజు! దేశవ్యాప్తంగా 100కి పైగా పరీక్షా కేంద్రాలలో అభ్యాస్ ప్రిలిమ్స్ మాక్ టెస్ట్ 3లో హాజరయ్యే అభ్యర్థులకు విజన్ఐఏఎస్ తన తలుపులు తెరుస్తోంది. వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులు నిజమైన యుపిఎస్సి ప్రిలిమ్స్ అనుభవాన్ని పొందేలా రూపొందించబడిన వాతావరణంలో తమకు కేటాయించిన కేంద్రాలలో పరీక్ష రాస్తున్నారు. ఇది వారి పరీక్ష సంసిద్ధత ను పరీక్షించటం తో పాటుగా జాతీయ స్థాయిలో తులనాత్మక విశ్లేషణను అందిస్తుంది. కఠోరమైన అభ్యాసం ద్వారా ఆశావహులకు మార్గనిర్దేశం చేయడంలో ఈ సిరీస్ కీలకపాత్ర పోషిస్తుంది, వారి బలాలు గుర్తించటం మరియు అభివృద్ధి చేసుకోవాల్సన అంశాలను వెల్లడించటం చేస్తుంది. ప్రారంభించినప్పటి నుండి, అభ్యాస్ దేశవ్యాప్తంగా యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్లో రాణించాలనే లక్ష్యంతో వున్న అందరినీ ఏకం చేస్తుంది" అని అన్నారు అభ్యాస్ ప్రిలిమ్స్ అంటే అభ్యాస్ ప్రిలిమ్స్ అనేది యుపిఎస్సి ప్రిలిమ్స్ పరీక్ష యొక్క వాస్తవిక అనుభవాన్ని ఔత్సాహికులకు అందించడానికి రూపొందించబడిన కార్యక్రమం. ఈ పరీక్షలో పాల్గొనడం ద్వారా, ఔత్సాహికులు పోటీ పరీక్ష పై తగిన పరిజ్ఞానం పొందుతారు. తమ వ్యూహాలను మెరుగుపరచుకోవడానికి , తార్కిక నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి నిర్మాణాత్మక అభిప్రాయాన్ని పొందుతారు. అభ్యాస్ ప్రిలిమ్స్ ఎందుకు?లిజాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ఖచ్చితమైన సంసిద్ధత అవసరం. అభ్యాస్ ప్రిలిమ్స్ పోటీని అంచనా వేయడానికి , తమ వ్యూహాలను సమర్థవంతంగా రూపొందించడంలో సహాయపడుతుంది. ఇది ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తుంది , యుపిఎస్సి ప్రిలిమ్స్ విజయానికి కీలకమైన పరీక్ష వాతావరణంపై సమగ్ర అవగాహనను అందిస్తుంది. పరీక్ష ఫార్మాట్: యుపిఎస్సి ప్రిలిమ్స్ పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి: పేపర్ 1 (జిఎస్) మరియు పేపర్ 2 (సిఎస్ఏటి). అభ్యాస్ ప్రిలిమ్స్ ఈ ఫార్మాట్కు అద్దం పడతాయి, రెండు పేపర్లు మే 26న 100ం నగరాల్లోని సంబంధిత పరీక్షా కేంద్రాల్లో నిర్వహించబడతాయి. పాల్గొనేవారికి ఆల్ ఇండియా ప్రాతిపదికన ర్యాంక్ ఇవ్వబడుతుంది.

ప్రత్యక్ష పరీక్ష చర్చ: - పరీక్ష తేదీ %ద% సమయ స్లాట్లు:- పేపర్ 1 (సిఎస్): ఉ 9:30 - 11:30 - పేపర్ 2 (సిఎస్ఏటి): మ 2:30 - 4:30

# జూన్లో బ్యాంకులు పని చేసే రోజులివి



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జూన్ నెలలో బ్యాంక్ సెలవుల జాబితాను విడుదల చేసింది. ఆర్బీఐ హాలిడే క్యాలెండర్ ప్రకారం ఈ నెలలో మొత్తం 12 రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. ఈ మూసివేతలలో పబ్లిక్ సెలవులు, ప్రాంతీయ సెలవులు, రెండవ %ద% నాల్గవ శనివారాలు.. అన్ని ఆదివారాలలో సాధారణ మూసివేతలు ఉన్నాయి.

జూన్ 2024లో సెలవుల జాబితా

2 జూన్ 2024 (ఆదివారం)- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం (తెలంగాణ)

8 జూన్ 2024 - రెండో శనివారం

9 జూన్ 2024 (ఆదివారం) - మహారాణా ప్రతాప్ జయంతి సందర్భంగా హిమాచల్ ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్ బ్యాంకులకు సెలవు

10 జూన్ 2024 (సోమవారం) - శ్రీ గురు అర్జున్ దేవ్ మార్టిర్డమ్ డే సందర్భంగా పంజాబ్లో సెలవు.

14 జూన్ 2024 (శుక్రవారం) - పహిలి రాజా డే సందర్భంగా ఒడిశాలో బ్యాంకులకు సెలవు

15 జూన్ 2024 (శనివారం) - రాజా సంక్రాంతి సందర్భంగా ఒరిస్సాలో, %హీూ% డే సందర్భంగా మిజోరం బ్యాంకులకు సెలవు

16 జూన్ 2024 - ఆదివారం

17 జూన్ 2024 (సోమవారం) - బక్రీద్ సందర్భంగా జాతీయ సెలవుదినం

21 జూన్ 2024 (శుక్రవారం) - వట్ సావిత్రి వ్రతం కారణంగా అనేక రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు

22 జూన్ 2024 (శనివారం) - సంత్ గురు కబీర్ జయంతి సందర్భంగా ఛత్తీస్గఢ్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, పంజాబ్ బ్యాంకులకు సెలవు

23 జూన్ 2024 - ఆదివారం

30 జూన్ 2024 (ఆదివారం) - శాంతి దినోత్సవం (మిజోరం)

## రూ.56 లక్షలు తగ్గనున్న రేంజ్ రోవర్ ప్రైజ్



టాటా మోటార్స్ అనుబంధ సంస్థ జాగ్వార్ లాండ్ రోవర్ కీలక నిర్ణయం తీసుకుంది. జాగ్వార్ ల్యాండ్ రోవర్ భారతదేశంలో తన ఫ్లాగ్షిప్ ఎస్యువి లు రేంజ్ రోవర్, రేంజ్ రోవర్ స్పోర్ట్ సికెడీకిట్లను దిగుమతి చేసుకోవాలని నిర్ణయించుకుంది. కంపెనీ ఇప్పుడు ఈ ఎస్యువి లను భారతదేశంలోనే అసెంబుల్ చేస్తుంది. కాబట్టి దానిపై చాలా తక్కువ పన్ను ఉంటుంది. దీని ప్రయోజనం ఏమిటంటే ఈ వాహనం ఎక్స్-షో రూమ్ ధర రూ.56 లక్షల వరకు తగ్గుతుంది. దేశంలో ఈఎస్యువి ని చాలా తక్కువ మంది కొనుగోలు చేస్తున్నారు. అయితే ఇది దేశంలో అసెంబుల్ చేయడంతో ఈ వాహనం ఇప్పుడు కొంత సరసమైనదిగా మారుతుంది. ల్యాండ్ రోవర్ రేంజ్ రోవర్ ఇప్పుడు స్థానికంగా పూణే వెలుపల ఉన్న జెఎల్ఆర్ యొక్క చకాన్ తయారీ కేంద్రంలో సికెడి కిట్లతో అసెంబుల్ చేయబడుతుంది. రేంజ్ రోవర్ మాత్రమే కాదు.. చిన్న రేంజ్ రోవర్ స్పోర్ట్ కూడా అసెంబ్లింగ్ చేయవచ్చు. ఫుల్ సైజ్ ల్యాండ్ రోవర్ రేంజ్ రోవర్ ధరలు రూ.56 లక్షలు తగ్గే అవకాశం ఉన్న సంగతి తెలిసిందే. చిన్న రేంజ్ రోవర్ స్పోర్ట్ ధరలు రూ. 29 లక్షలు తగ్గే అవకాశం ఉంది. రేంజ్ రోవర్, రేంజ్ రోవర్ స్పోర్ట్ రెండూ స్థానికంగా పూణేలోని జెఎల్ఆర్ ప్లాంట్లో అసెంబుల్ చేయబడతాయి. ఇక్కడ రేంజ్ రోవర్ ఎవోక్, రేంజ్ రోవర్ వెలార్, ల్యాండ్ రోవర్ డిస్కవరీ స్పోర్ట్, జాగ్వార్ ఎఫ్-పేస్ ప్రస్తుతం స్థానికంగా అసెంబుల్ చేయబడ్డాయి. జెఎల్ఆర్ గ్రూప్ స్థానికంగా తయారు చేయబడిన ఎస్యువి జాగ్వార్ ఎఫ్-పేస్. అయితే రేంజ్ రోవర్ స్పోర్ట్ అన్ని వేరియంట్లు ఇకపై సికెడిమార్గం ద్వారా అందించబడవు. పూర్తి రేంజ్ రోవర్ విషయానికి వస్తే భారతదేశంలో 3.0 లీటర్ పెట్రోల్ ఎల్బడ్ల్యూబి ఆటోబయోగ్రఫీ, 3.0 లీటర్ డీజిల్ఎల్బడ్ల్యూబి హెచ్ఎఈ మాత్రమే అసెంబ్లింగ్ చేయవలసి ఉంది. రేంజ్ రోవర్ స్పోర్ట్తో పాటు జెఎల్ఆర్స్థానికంగా 3.0 లీటర్ పెట్రోల్ డైనమిక్ ఎల్ఈ, 3.0 లీటర్ డీజిల్ డైనమిక్ ఎస్ఈ వేరియంట్లను మాత్రమే అసెంబుల్ చేస్తుంది. రేంజ్ రోవర్ స్పోర్ట్ రెండింటి కోసం లైనప్లోని ఇతర వేరియంట్లు సిబ ఇయు మార్గం ద్వారా తీసుకురావడం కొనసాగుతుంది. ఈ వేరియంట్లు యునైటెడ్ కింగ్డమ్లోని కంపెనీ సోలిహల్ ఫెసిలిటీలో తయారు చేయబడ్డాయి. స్థానికంగా అసెంబుల్ చేయబడిన రేంజ్ రోవర్ స్పోర్ట్ డెలివరీలు ఆగస్టు 16 నుండి ప్రారంభమవుతాయి. మహారాష్ట్రలోని అలీబాగ్లోని ల్యాండ్ రోవర్ హౌస్లో ప్రదర్శించబడతాయి. అదే సమయంలో స్థానికంగా అసెంబుల్ చేసిన రేంజ్ రోవర్ కూడా అక్కడ ప్రదర్శించబడే అవకాశం ఉంది. అయితే స్థానికంగా అసెంబుల్ చేయబడిన రేంజ్ రోవర్ డెలివరీ టైమ్లైన్ ఇంకా వెల్లడి కాలేదు. గతంలో ల్యాండ్ రోవర్ రేంజ్ రోవర్ 3.0ఎల్ డీజిల్ ఎల్డబ్ల్యుబి హెచ్ఎస్ఇ ధర రూ.2.80 కోట్లు కాగా, 3.0లీటర్ పెట్రోల్ ఎల్డబ్ల్యుబి ఆటోబయోగ్రఫీ ధర రూ.3.16 కోట్లుగా ఉంది. స్థానికంగా అసెంబుల్ చేసిన మోడల్స్ ధర రూ.56 లక్షల వరకు తగ్గవచ్చు. చౌకగా మారిన తర్వాత 3.0 లీ డీజిల్ ఎల్బిడబ్ల్యూ హెచ్ఎస్ఈ ధర రూ. 2.36 కోట్లు, 3.0 లీ పెట్రోల్ ఎల్బిడబ్లూ ఆటోబయోగ్రఫీ ధర రూ. 2.60 కోట్లుగా అంచనా వేయబడింది. మోడల్ మెర్సిడెస్- బెంజ్ జీఎల్ఎస్ , బిఎండబ్ల్యూ ఎక్7, ల్యాండ్ రోవర్ డిఫెండర్ 130 వంటి ఎస్యువి లతో పోటీపడుతుంది.

## సిట్రోయెన్ బ్రాండ్ అంబాసిటర్గా మహేంద్ర సింగ్ ధోనీ..!



ఫ్రెంచ్ ఆటోమొబైల్ కంపెనీ సిట్రోన్ భారత్లో మహేంద్ర సింగ్ ధోనీని బ్రాండ్ అంబాసిడర్గా నియమించింది. కెప్టెన్ కూల్ ధోని సిట్రోయెన్తో తన అరంగేట్రం చేయబోతున్నాడు. ఇది త్వరలో లైవ్ కానుంది. భారతదేశంలో ఈ కంపెనీ ప్రస్తుత లైనప్లో సి3, సి3 ఎయిర్క్రాస్, ఈసి3, సి5 ఎయిర్క్రాస్ వంటి కార్లు ఉన్నాయి. సిట్రోయెన్ 2020లోనే భారతదేశంలోకి ప్రవేశించాల్సి ఉంది. అయితే కరోనా మహమ్మారి కారణంగా ఇది సాధ్యం కాలేదు. సిట్రోయెన్ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ శిశిర్ మిశ్రా మాట్లాడుతూ.. సిట్రోయెన్ కుటుంబానికి మహేంద్ర సింగ్ ధోనీని స్వాగతించడానికి మేము సంతోషిస్తున్నాము. నిరంతరం విజయవంతంగా ముందుకు సాగడం, ఆవిష్కరణలు చేయడంలో అతని సామర్థ్యం అతన్ని భారత చరిత్రలో అత్యంత విశ్వసనీయ కెప్టెన్గా చేసింది. దేశంలోని అత్యుత్తమ క్రికెటర్లలో ఒకరైన ధోనీతో కంపెనీ అనుబంధం భారత మార్కెట్ పట్ల మా నిబద్ధతను బలోపేతం చేయడంలో చాలా దోహదపడుతుందని మేము నమ్ముతున్నాము. అతని వినయం శ్రేష్ఠత పట్ల అంకితభావం మా బ్రాండ్ సంపూర్ణంగా సరిపోతాయి. దీని తరువాత అసోసియేషన్ గురించి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మహేంద్ర సింగ్ ధోనీ మాట్లాడుతూ ఒక ఆటోమొబైల్ ప్రేమికుడిగా వినూత్న ఆలోచనలు, ఇంజనీరింగ్ నైపుణ్యంతో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ప్రతిష్టాత్మక బ్రాండ్ సిట్రోయెన్తో అనుబంధం కలిగి ఉన్నందుకు నేను సంతోషిస్తున్నాను. ఈ బ్రాండ్ ఎలక్ట్రిక్ మొబిలిటీ స్థిరమైన పరిష్కారాల పట్ల నా నిబద్ధతను పంచుకుంటుంది. నాలానే ధృడత్వాన్ని పెంచుతుంది. కంపెనీ తన వినియోగదారుల అవసరాలను నిజంగా అర్థం చేసుకుంటుంది. సిట్రోయెన్ 100-సంవత్సరాల వారసత్వాన్ని, కంపెనీతో ప్రయాణాన్ని నిర్మించడానికి నేను సంతోషిస్తున్నాను. మేము మంచి భవిష్యత్తు వైపు వెళుతున్నాము.

## ఎఫ్వై24 నాలుగో త్రైమాసికంలో దేశ జీడీపీ 6.1-6.7 శాతం వృద్ధి

భారతదేశ జీడీపీ 2023-24 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో 6.1-6.7 శాతం పరిధిలో వృద్ధి చెందుతుందని ఆర్థిక వేత్తలు అంచనా వేశారు. జనవరి-మార్చి 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తాత్కాలిక అంచనాలను మే 31న ప్రభుత్వం విడుదల చేయనున్న నేపథ్యంలో తాజాగా ఆర్థిక వేత్తలు ఈ అంచనాను లెక్కగట్టారు. ప్రస్తుతం దేశంలో పెట్టుబడులకు సానుకూల అంశాలు ఉన్నాయి. ముఖ్యంగా ఎన్నికల ఫలితాల తరువాత ఏర్పడే కొత్త ప్రభుత్వంలో పరిశ్రమలకు పెట్టుబడులకు సంబంధించిన ప్రోత్సహకాలు, రాయితీలు వచ్చే అవకాశం ఉంటుంది, కాబట్టి రానున్న రోజుల్లో దేశ జీడీపీ మరింత వృద్ధి చెందుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. కోటక్ మహీంద్రా బ్యాంక్ చీఫ్ ఎకనమిస్ట్ ఉపాస్న భరద్వాజ్ మాట్లాడుతూ, తయారీ కార్యకలాపాలు బాగున్నాయి, నిర్మాణ ఆధారిత, పెట్టుబడి విభాగాలు మెరుగ్గా పని చేయాలి, అయితే వ్యవసాయ రంగం వృద్ధి వెనుకబడి ఉండవచ్చు, కానీ అది కూడా త్వరలో సానుకూలంగా ఉంటుంది. నాల్గవ త్రైమాసికంలో 6.1 శాతం జీడీపీ వృద్ధిని మేము ఆశిస్తున్నామని ఆయన అన్నారు. గ్రామీణ వినియోగ డిమాండ్ వేగం పుంజుకుంటుంది, అయితే పట్టణ డిమాండ్ వైపు కొంత తగ్గింపును చూడవచ్చు. అందువల్ల, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వినియోగంపై కొంత సానుకూల ప్రభావం ఉండవచ్చని భరద్వాజ్ చెప్పారు. ఈవై ఇండియా చీఫ్ పాలసీ అడ్వైజర్ డీకే శ్రీవాస్తవ 2024 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 6.5 శాతానికి మించి ఉంటుందని అంచనా వేశారు. ఇదే సమయంలో ఇండియా రేటింగ్స్ రీసెర్చ్ మార్చి త్రైమాసికంలో జీడీపీ 6.2 శాతంగా ఉంటుందని అంచనా వేసింది. ఇంతకుముందు ఏప్రిల్లో రిజర్వ్ బ్యాంక్ తన ద్రవ్య విధాన సమీక్షలో, 2023-24కి భారత జీడీపీ వృద్ధిని 7 శాతంగా అంచనా వేసింది.

# నాపై విమర్శల్లో నిజం లేదు : మంత్రి ఉత్తమ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విపక్షాలపై ధ్వజమెత్తారు. హైదరాబాదు గాంధీ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్, బీజేపీ కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఆ రెండు పార్టీలు చేస్తున్న విమర్శల్లో నయాపైసా నిజం లేదని అన్నారు. అవాస్తవాలను ప్రచారం చేస్తూ, అవే నిజమని నమ్మించేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని, బాధ్యత లేకుండా ఇలా తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. గత ప్రభుత్వంలో పౌరసరఫరాల విభాగం రూ.58 వేల కోట్లు అప్పులు చేసిందని, అందులో రూ.11 వేల కోట్ల మేర నష్టాలేనని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలోనూ గత పాలకులు రూ.20 కోట్ల విలువైన ధాన్యాన్ని రైస్ మిల్లుల వద్దే వదిలేశారని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. తాము ఈసారి ముందుగానే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించామని, రైతులకు చెల్లింపులు కూడా వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు జరిగింది రూ.200 కోట్లేనని, అలాంటిది రూ.2,000 కోట్ల అవినీతి జరిగిందని ఎలా అంటారని ఉత్తమ్ మండిపడ్డారు. నేను ఉత్తమ్ కుమార్ రెడ్డిని... నాపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు అని ఆగ్రహం వెలిబుచ్చారు. రాష్ట్రంలో తాను యూ ట్యాక్స్ వసూలు చేస్తున్నానంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి అంటున్నారని ఉత్తమ్ కుమార్ మండిపడ్డారు. వినతిపత్రాలు ఇవ్వాలంటూ సీఎం అపాయింట్ మెంట్ తీసుకుని, తీరా సీఎం చాంబర్లోకి వెళ్లాక ల్యాండ్ సెటిల్మెంట్ గురించి మాట్లాడింది ఎవరని ఎద్దేవా చేశారు. తాను వెయ్యి కోట్లు తీసుకున్నట్టు ఆరోపిస్తున్నారని, బీజేపీ శాసనసభాపక్ష పదవి కోసం ఆయనే ఢిల్లీకి డబ్బులు పంపారేమో అంటూ ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీకి డబ్బులు పంపే సంస్కృతి బీజేపీకే ఉందని, ఇకనైనా మహేశ్వర్ రెడ్డి నీచపు మాటలు మానుకోవాలని హితవు పలికారు.

# విరిగిపడిన కొండచరియలు



- 670 మంది సజీవ సమాధి..!
- ప్రాణనష్టం మరింత ఉండొచ్చన్న ఐరాస
- ఉదయం 3 గంటలకు ప్రజలు ఘాడ నిద్రలో ఉన్న సమయంలో దుర్ఘటన

పపువా ... పసిఫిక్ దేశమైన పపువా న్యూ గినియాలోని ఎన్గా ప్రావిన్స్లో పెద్దఎత్తున కొండచరియలు విరిగిపడి బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. శుక్రవారం నాటి ఈ ప్రకృతి విపత్తు కారణంగా తొలుత 100 మందికిపైగా మృతి చెందినట్లు వార్తలు వచ్చాయి. ఈ సంఖ్య భారీగానే ఉన్నట్లు ఐరాస తాజాగా అంచనా వేసింది. దాదాపు 670 మందికిపైగా ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని అంతర్జాతీయ వలసల సంస్థ తెలిపింది. దాదాపు నాలుగు ఫుట్బాల్ మైదానాల మేర విస్తీర్ణంలో శిథిలాలు పరచుకున్నట్లు సమాచారం. ప్రమాద సమయంలో తొలుత 60 ఇళ్లు కొండచరియల కింద నేలమట్టమైనట్లు భావించాం. అయితే, స్థానిక అధికారుల లెక్కల్లో మొత్తం 150 ఇళ్లు శిథిలాల కింద కూరుకుపోయినట్లు తేలింది. దాదాపు 670 మంది సమాధి అయినట్లు వారు భావిస్తున్నారు. ఆరు నుంచి ఎనిమిది మీటర్ల లోతులో చిక్కుకుపోయిన వారు ప్రాణాలతో బయటపడే అవకాశం దాదాపు లేనట్లే అని వలసల సంస్థ అధికారులు వెల్లడించారు. ఆదివారం నాటికి కేవలం అయిదు మృతదేహాలు మాత్రమే వెలికితీసినట్లు సమాచారం. మరోవైపు.. ప్రాణాలతో బయటపడిన వారిని అధికారులు సురక్షితమైన ప్రదేశాలకు తరలిస్తున్నారు. పపువా న్యూ గినియా రాజధాని పోర్ట్ మోర్స్బీకి 600 కిలోమీటర్ల దూరంలోని ఎన్గా ప్రావిన్స్లో ఈ విపత్తు సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3 గంటలకు ప్రజలు నిద్రలో ఉన్న సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకోవడంతో ప్రాణనష్టం భారీగా వాటిల్లింది. ఒకవైపు మరిన్ని కొండచరియలు విరిగిపడే ముప్పు పొంచివుండటం.. మరోవైపు ప్రావిన్స్ రాజధాని వాబాగ్ నుంచి ఘటనాస్థలానికి చేరుకునే మార్గంలో తెగల ఘర్షణల కారణంగా బాధితులకు సహాయక సామగ్రి చేరవేయడంలో ఆటంకాలు ఎదురవుతున్నాయని అధికారులు తెలిపారు. సహాయక కాన్వాయ్లకు సైనికులు భద్రత కల్పిస్తున్నారు.

# చైనాతో కలిసి పనిచేసేందుకు సిద్ధం

- దూకుడు తగ్గించిన తైవాన్ అధ్యక్షుడు
- ద్వీపదేశం చుట్టు చైనా సైనిక విన్యాసాలు
- తైవాన్ జలసంధిలో అలజడులను అంతర్జాతీయ సమాజం అంగీకరించదు



తైపీ: తైవాన్ కు నూతన అధ్యక్షుడు లాయ్ చింగ్–తె బాధ్యతలు స్వీకరిస్తూ చేసిన ప్రసంగంలో చైనా పై విరుచుకుపడ్డారు. ఈ విషయం బీజింగ్కు ఆగ్రహం తెప్పించిన విషయం తెలిసిందే. దీనికి ప్రతిస్పందనగా ఆ ద్వీపదేశం చుట్టూ డ్రాగన్ భారీ ఎత్తున సైనిక విన్యాసాలు చేపట్టింది. దీంతో లాయ్ చింగ్ దూకుడు కాస్త తగ్గించారు. చైనాతో కలిసి సమన్వయం చేసుకొంటూ.. పని చేసేందుకు సిద్ధమేనన్నారు. ఆదివారం ఓ సమావేశంలో పాల్గొన్న ఆయన.. ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రాంతీయ స్థిరత్వం చాలా కీలకం. తైవాన్ జలసంధిలో అలజడులను అంతర్జాతీయ సమాజం అంగీకరించదు. ఈ నేపథ్యంలో చైనాతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. పరస్పర అంగీకారంతో సంయుక్తంగా ఈ అంశాన్ని స్వీకరించాలని కోరుతున్నా అని లాయ్ చింగ్ బీజింగ్కు పిలుపునిచ్చారు.

ఇటీవల తైవాన్లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో చైనా వ్యతిరేకిగా పేరొందిన లాయ్ చింగ్–తె విజయం సాధించిన సంగతి తెలిసిందే. అధ్యక్షుడిగా ప్రమాణస్వీకార సందర్భంగా తమను బెదిరించడం ఆపాలంటూ డ్రాగన్కు గట్టిగా చెప్పారు. దీంతో ఆగ్రహించిన చైనా, తైవాన్ చుట్టూ భారీ ఎత్తున సైనిక విన్యాసాలు చేపట్టింది. ఈ క్రమంలోనే దూకుడును తగ్గించిన లాయ్ చింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# తెలంగాణలో గుట్కా నిషేధం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఆహార భద్రతా విభాగం తాజాగా సంచలన నిర్ణయం ప్రజల అనారోగ్యానికి కారకాలైన పొగాకు, నికోటిన్తో కూడిన గుట్కా, పాన్ మసాలాలపై నిషేధం విధించింది. పొగాకు, నికోటిన్తో కూడిన గుట్కా, పాన్ మసాలా తయారీ, నిల్వ, పంపిణీ, రవాణా, విక్రయాలపై నిషేధం విధిస్తూ తెలంగాణ ఆహార భద్రత కమిషనర్ తాజాగా నోటిఫికేషన్ జారీ చేశారు.

**ఏడాదిపాటు నిషేధం :** ఆహార భద్రత, ప్రమాణాల చట్టం 2006లోని సెక్షన్ 30లోని సబ్సెక్షన్ (2)లోని క్లాజ్ (ఎ) కింద వచ్చిన అధికారాలను ఉపయోగించి ఆహార భద్రత, ప్రమాణాల శాఖ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. పొగాకు, నికోటిన్లను పొగాకు/పౌచ్లు/ప్యాకేజీ/కంటెయినర్లు మొదలైన వాటిలో ప్యాక్ చేసిన గుట్కా/పాన్ మసాలాల తయారీ, నిల్వ, పంపిణీ, రవాణా, విక్రయాలను నిషేధించారు. వీటి అమ్మకాలపై నిషేధం, పరిమితి రెగ్యులేషన్ 2011లోని 2.3.4 ప్రకారం ప్రజారోగ్య ప్రయోజనాల దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమిషనర్ ఈ చర్య తీసుకున్నారు. మే 24 వతేదీ నుంచి ఒక సంవత్సరం పాటు తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద ఏ పేరుతో పిలిచినా గుట్కాలను నిషేధించారు.

**గుట్కాతో ఆరోగ్య సమస్యలు :** గుట్కా, పాన్ మసాలా వాడకం వల్ల నోటి క్యాన్సర్, నోటి సబ్మ్యూకస్ ఫైబ్రోసిస్, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. దేశంలోని వారణాసిలో 55 శాతం క్యాన్సర్లు పొగాకు వినియోగానికి సంబంధించినవని తాజా పరిశీలనలో వెల్లడైంది. స్మోక్ లెస్ పొగాకు వాడకం దేశంలో 21.4 శాతం పెరిగిపోయింది. దేశంలో 10.7 శాతం అంటే 99.7 మిలియన్ల మంది పెద్దలు పొగాకును ఉపయోగిస్తున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నందమూరి బాలకృష్ణ



తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, టాలీవుడ్ అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదు జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన బాలకృష్ణ... పుష్పగుచ్ఛం అందించి సీఎంతో సమావేశమయ్యారు. ఈ భేటీలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. బాలయ్యతో పాటు రేవంత్ రెడ్డి నివాసానికి వచ్చిన వారిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ట్రస్టు సభ్యులు కూడా ఉన్నారు. కాగా, బాలకృష్ణ, రేవంత్ మధ్య సమావేశంలో ఏపీ రాజకీయాలు కూడా ప్రస్తావనకు వచ్చినట్టు తెలుస్తోంది. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక గత డిసెంబరులోనూ బాలయ్య ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్కు సర్వం సిద్ధం

- నేడు ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక
- ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- జూన్ 5న ఓట్ల లెక్కింపు




తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్కు సర్వం సిద్ధమైంది. నేడు సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు. అన్ని జిల్లా కేంద్రాల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటుచేసి సిబ్బందికి 32 రకాల పోలింగ్ సామాగ్రిని అందజేశారు. పోలింగ్ స్టేషన్లకు జంబో, మిని బ్యాలెట్ బాక్సను తరలించారు.. సాయంత్రంలోగా వారికి కేటాయించిన కేంద్రాలకు సిబ్బంది చేరుకున్నారు. ఉదయం 6 గంటలకు పోలింగ్ ఏజెంట్లను నియమించుకుని మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభిస్తారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ముగిసిన తర్వాత అన్ని బ్యాలెట్ బాక్సులు నల్లగొండలోని దుప్పలపల్లి వేర్ హౌసింగ్ గౌడన్కు చేరుకోనున్నాయి. జూన్ 5న ఓట్లను లెక్కిస్తారు.

# మలేషియా మాస్టర్స్ ఫైనల్లో పీవీ సింధు ఓటమి



డబుల్ ఒలింపిక్ పతక విజేత సింధు మలేషియా మాస్టర్స్ 2024 మహిళల సింగిల్స్ ఫైనల్లో చైనా క్రీడాకారిణి వాంగ్ జియితో ఓడిపోయింది. భారత షట్లర్ తొలి గేమ్లో 21–16 తేడాతో ఫైనల్ను ప్రారంభించింది. చైనా షట్లర్ రెండో స్థానంలో పునరాగమనం చేసి 21–5తో విజయం సాధించింది. చివరి గేమ్లో సింధు ఆధిపత్య ధోరణిని ప్రదర్శించి 11–3తో ఆధిక్యంలో నిలిచింది. అయినప్పటికీ, వాంగ్ తన నరాలను పట్టుకుని స్టైల్గా పుంజుకుంది మరియు 16–21తో గేమ్ను కైవసం చేసుకుంది. ఓటమి వైపు ఉన్నప్పటికీ, సింధు అద్భుతమైన టోర్నమెంట్ను కలిగి ఉంది, ఇది పారిస్ ఒలింపిక్స్కు ముందు ఆమెకు సానుకూలంగా ఉంది.



భారత రాజ్యాంగాన్ని బీజేపీ ఎప్పటికీ మార్చదన కేంద్ర రక్షణశాఖ మంత్రి

### భారత రాజ్యాంగాన్ని ఎప్పటికీ బీజేపీ మార్చదు

# సవరణలు చేస్తాం..!

రాజ్నాథ్ సింగ్ అన్నారు.

కాంగ్రెస్, ఇతర పార్టీలు బీజేపీ రిజర్వేషన్లను తొలగించడానికి ప్రయత్నిస్తుండటంతో పాటు రాజ్యాంగ ప్రవేశికను తాము మార్చాలని చూస్తున్నట్లు చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరా గాంధీ 1976లో భారత రాజ్యాంగ పీఠికలో మార్పులు చేశారు..

కానీ ఇప్పుడు అనవసరంగా భారతీయ జనతా పార్టీని లక్ష్యంగా చేసుకుని ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని రాజ్నాథ్ సింగ్ వెల్లడించాం

# రైతులకు గుడ్ న్యూస్

### ఎన్నికల కోడ్ తర్వాత ఎకరానికి రూ.15వేలు

తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎకరానికి రూ. 15వేలకు పెంచుతామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీనిచ్చింది. ఆరు గ్యారంటీల్లో ఇది కూడా ఒకటి. ప్రస్తుతం రైతు బంధు కింద ఐదు ఎకరాల్లోపు రైతులకు ఎకరానికి రూ. 10వేలు మాత్రమే ఇచ్చారు. మిగిలినవారికి లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జమ చేయనున్నారు. వచ్చే వర్షాకాలం నుంచి రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15వేలు ఇవ్వనున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంట వేసుకున్న రైతులకే వీటిని ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ రైతుల నుంచి కౌలు రైతులు అఫిడవిట్లు తీసుకోవాలని, అలా తీసుకున్న వారికే భరోసా నిధులు అందుతాయన్నారు. రైతు భరోసాపై అఖిలపక్షంతోపాటు రైతులు, రైతు సంఘాల అభిప్రాయాన్ని తీసుకోబోతున్నట్లు చెప్పారు. శాసనసభలో దీనిపై చర్చ జరుగుతుందన్నారు. రూ. 2 లక్షల రుణమాఫీని కచ్చితంగా అమలు చేయాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఉందని, గత ప్రభుత్వం రూ. లక్ష రుణమాఫీని కూడా సరిగా చేయలేదని మంత్రి తుమ్మల విమర్శించారు. నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులు తీసుకున్న రూ. 2 లక్షల్లోపు పంట రుణాలపై వాస్తవ లెక్కలను ఇవ్వాలని ఇప్పటికే బ్యాంకులను ఆదేశించినట్లు తుమ్మల వెల్లడించారు. రైతులకు మేలు జరిగేలా కోడ్ ముగిసిన తర్వాత కటాఫ్ తేదీపై మంత్రిమండలిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తుమ్మల చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలతోపాటు అకాల వర్షాలు, వరదలవల్ల, కరవు వల్ల పంటలు నష్టపోయినవారిని ఆదుకునేలా పంటల బీమా పథకం ఉంటుందని, పంట వేయలేని పరిస్థితి ఉన్నా, దిగుబడులు తగ్గినా సాయం అందుతుందన్నారు. ఈ పథకానికి రూ. 3500 కోట్ల మేర ఖర్చు చేయడానికి సిద్ధమయ్యామన్నారు. బీమా కంపెనీలకు కాకుండా రైతులకు మేలు జరిగేలా తమ ప్రభుత్వ విధివిధానాలు ఉంటాయని స్పష్టం చేశారు.

# బీసీలు మరో ఉద్యమానికి సిద్ధం కావాల్సిందే

- బీసీ కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళనంలో
- రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్
- టి. చిరంజీవులు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:బీసీలు అందరూ ఏకమై చైతన్యవంతంతో ముందుకెళ్లి బీసీల హక్కుల కొరకు, రాజ్యాధికారం కొరకు మరో ఉద్యమం చేయవలసిందేనని ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవిలు అన్నారు. ఆదివారం బీసీ సమాజ్ మరియు బీసీ టైమ్స్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన బీసీ కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళనం కి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. భవిష్యత్తులో బీసీలందరూ ఏకమై రాజ్యాధికార దిశగా అడుగులు వేయకుంటే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారం అనుభవించేందుకు మంచి అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు..రోజురోజుకు చట్టసభల్లో బీసీల సంఖ్య తగ్గుతుందే తప్ప పెరగటం లేదని దీనికి ప్రధాన కారణం అగ్రవర్ణాల ఆధిపత్య ధోరణియే కారణమన్నాడు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఈ ప్రభుత్వం కులగన చేసి బీసీల సంఖ్య తేల్చి రిజర్వేషన్లు పెంచి ఎన్నికలకు వెళ్తే బీసీలకు సరైన న్యాయం జరిగినట్లు అవుతుందన్నారు.బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు మాట్లాడుతూ ప్రతి నెల చివరి ఆదివారం బీసీ కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఉంటుందని దీంట్లో బీసీ కులాల మధ్య ఐక్యత మరియు సమన్వయంతో పని చేస్తే సాధించనిది అంటూ ఉండదని ఆయన పేర్కొన్నారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలు కుల గణన జరిపిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్ని కుల సంఘ నాయకులతో, ప్రజా సంఘాల నాయకులతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు..

ఈ ఆత్మీయ సమ్మేళనంలో కింది 10 తీర్మానాలను ఏకగ్రీవ తీర్మానంతో ఆమోదించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పది తీర్మానాలను ఆమోదించారు. ఈ సమావేశంలో వివిధ కుల సంఘ నాయకులు మాట్లాడుతూ బీసీ సమాజ్ ఆధ్వర్యంలో ఇటువంటి సమావేశాలు నిర్వహించడం బీసీలందరూ ఒక్కతాటిపైకి వచ్చే విధంగా కృషి చేయడం భవిష్యత్తులో బీసీల రాజ్యాధికార దిశగా అడుగులు వేసేందుకు ఒక పునాదిరాయిగా మిగులుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ యువజన విభాగం అధ్యక్షులు పెద్దబుద్ధుల సతీష్ సాగర్, బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్,నల్ల తీగల రాజు, లక్ష్మీకాంతం, డాక్టర్ ఓర్స్ కృష్ణయ్య, దేవాంగ రాజేశ్వర్, నరేందర్ సాగర్ మహిళా నాయకురాలు పాతకోటి ఉమా, నిర్మల, వినోద, బాలమణి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# పౌర సరఫరాల శాఖలో భారీ స్కాం

- 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పేరుతో 700 నుంచి 750 కోట్లు
- మధ్యాహ్న భోజన పథకం కింద 2.20 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కొనుగోలు పేరిట మరో 300 కోట్లు
- మొత్తంగా వెయ్యి కోట్ల కుంభకోణం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: పౌర సరఫరాల శాఖలో భారీ స్కాం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పేరుతో 700 నుంచి 750 కోట్లు, మధ్యాహ్న భోజన పథకం కింద 2.20 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కొనుగోలు పేరిట మరో 300 కోట్లు.. మొత్తంగా వెయ్యి కోట్ల కుంభకోణం చేశారని అన్నారు. హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో కేటీఆర్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. స్కాం వివరాలను వెల్లడించారు. ఈ కుంభకోణం రెండు భాగాలుగా జరిగిందని వివరించారు. ముందుగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సేకరించి మిల్లర్ల దగ్గర ఉంచిన 35 లక్షల మెట్రిక్ ధాన్యాన్ని విక్రయించేందుకు మూడు నెలల కింద రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో పౌరసరఫరాల శాఖ గ్లోబల్ టెండర్ల కహానీకి తెరలేపింది. అధికారంలోకి వచ్చి 50 రోజులు కాకముందే ఈ దోపిడీకి తెరలేపి.. జనవరి 25న కమిటీ వేసింది. అదే రోజు మార్గదర్శకాలు జారీ చేసి.. టెండర్లను పిలిచింది. ఇంకా విచిత్రమేంటంటే.. క్వింటాలుకు రూ. 2100 కు కొనుగోలు చేయానికి రైస్ మిల్లర్లు సుముఖత వ్యక్తం చేసినప్పటికీ దాన్ని రిజెక్ట్ చేసి.. గ్లోబల్ టెండర్లు పిలిచారు. ప్రత్యేక నిబంధలు పెట్టి కేవలం నాలుగు కంపెనీలకే టెండర్లు వచ్చేటట్టు చేశారు. కేంద్రీయ బండార్, ఎల్జీ ఇండస్ట్రీస్, హిందూస్తాన్ కంపెనీ, నాక్ఫాఫ్ అనే నాలుగు సంస్థలు ఈ టెండర్లను దక్కించుకున్నాయి. గురుకులాల్లో కాంట్రాక్ట్ దక్కించుకున్న తర్వాత సరిగ్గా పనిచేయలేదని కేంద్రీయ బండార్ అనే సంస్థను 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కేంద్రీయ బండార్ సంస్థ కోసం రూల్స్ను రిలాక్స్ చేశారు. మిల్లర్లు క్వింటాలుకు 210 చెల్లించి కొనుగోలు చేస్తామని సుముఖత వ్యక్తం చేసినప్పటికీ.. ఆ నాలుగు కంపెనీలకే టెండర్లు కట్టబెట్టారు. క్వింటాలుకు దాదాపు 200 తగ్గించి.. 1885–2007 రూపాయలకు కొనుగోలు చేసేలా ఒప్పందం చేశారు. ఈ టెండర్ మార్గదర్శకాల ప్రకారం 90 రోజుల్లో 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని లిఫ్ట్ చేసి.. ప్రభుత్వానికి రూ. 7500 కోట్లు చెల్లించాలని నిబంధన పెట్టింది. టెండర్ గైడ్లైన్స్ ప్రకారం.. ఈ నాలుగు కంపెనీలు ధాన్యాన్ని లిఫ్ట్ చేయాలి.. తప్ప ఏ లావాదేవీల్లో పాల్గొనవద్దు. కానీ వీళ్లు మిల్లర్లతో నేరుగా ఆర్థికపరమైన లావాదేవీలు చేస్తూ మనీలాండరింగ్కు పాల్పడ్డారు. గోదాముల్లోని ధాన్యాన్ని తీసుకుపోకుండా రైస్ మిల్లర్లపై బెదిరింపులకు పాల్పడ్డారు. టెండర్లు వేసింది 1885–2007 రూపాయలకు గానీ.. క్వింటాలుకు 2230 రూపాయలు చెల్లించాల్సిందే అని రాష్ట్రంలో ఉన్న నాలుగు వేల మంది రైస్ మిల్లర్లను కాంట్రాక్ట్ సంస్థలు బ్లాక్మెయిల్ చేస్తున్నాయి. క్వింటాలుకు రూ. 2007 కొనుగోలు చేయాలని కోట్ చేసినప్పటికీ మిల్లర్లు ఇంకో రూ. 236 అదనంగా ఇవ్వాల్సిందేనని జలసౌధలో అనధికారికంగా ఒక ఒప్పందం కుదర్చుకున్నారు. సీఎం పేషీకి ఖర్చయ్యింది.. ఢిల్లీకి పోవాలి.. ఎలక్షన్స్ ఉన్నాయి కాబట్టి క్వింటాలుకు 150 నుంచి 236 రూపాయలు అదనంగా చెల్లించి తీరాలని రైస్ మిల్లర్లను ఒత్తిడి చేశాయి. దీనికి సహకరించకపోతే విజిలెన్స్, జీఎస్టీ దాడులు జరుగుతాయని బెదిరిస్తున్నాయి. క్వింటాలుకు రూ. 236 ఎక్కువగా ఇస్తే.. ధాన్యం లిఫ్ట్ చేయకపోయినా చేసినట్టు క్లియరెన్స్ ఇస్తామని బంపరాఫర్ కూడా ఇచ్చారు. అలా రైస్ మిల్లర్లపై పెద్ద ఎత్తున ఒత్తిడి తీసుకొచ్చి భారీ స్థాయిలో నగదు బదిలీ జరిగిందని సమాచారం అందింది. దాదాపు 35లక్షల మెట్రిక్ టన్నులకు 200 చొప్పున చూసుకున్నా 700 కోట్ల అదనపు డబ్బు మనీలాండరింగ్ ద్వారా మిల్లర్ల దగ్గర వసూలు చేస్తున్నారు. కాంట్రాక్ట్ పొందిన సంస్థలు కేవలం 90 రోజుల్లో ధాన్యం లిఫ్ట్ చేయాలి.. చేయకపోతే ఏకారణంతో చేయలేదో చెప్పాలి.. 7,500 కోట్లు కట్టాలి. కానీ టెండర్ దక్కించుకున్న నాలుగు కంపెనీలు మాత్రం రైస్ మిల్లర్ల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నాయి. అసలు సంబంధంలేని ప్రైవేటు సంస్థలు.. ప్రభుత్వం తరఫున డబ్బులు ఎలా వసూలు చేస్తాయి? 2100కు కొంటామని మిల్లర్లు కొంటామని సుముఖత వ్యక్తం చేసినా 1800–2007 కింద బ్యాండ్ ఫిక్స్ చేసి.. ఎలిజిబిలిటీ క్రిటిరియా కింద ఎందుకు చిన్న చిన్న సంస్థలను ఎందుకు ఎగరగొట్టారో సమాధానం చెప్పాలి. మిల్లర్లకు ఇచ్చిన 90 రోజుల గడువు అయిపోయింది.. ఇప్పటికీ 20 శాతం కూడా లిఫ్ట్ చేయలేదు.. దీని వెనుక ఏం జరుగుతుంది. డెడ్లైన్ అయిపోయిన తర్వాత నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి.. బ్లాక్ లిస్టో పెట్టాలి. కానీ తమకు రావాల్సిన 700 కోట్లు మొత్తం వాళ్ల చేతికి రాలేదు కాబట్టి ఈ డెడ్లైన్ను పెంచే ప్రయత్నం చేస్తున్నారు. మిల్లర్లను బెదిరించి ఇవాళ అదనంగా డబ్బులు వసూలు చేయాలని చూస్తున్నారు. మిల్లుల్లోని ధాన్యాన్ని లిఫ్ట్ చేస్తేనే.. స్థలం ఖాళీ అవుతుంది.. అప్పుడు ప్రభుత్వానికి డబ్బులు వస్తాయి.. ఒకవేళ జరగకపోతే 150 కోట్ల వడ్డీని అదనంగా చెల్లించాల్సిన పరిస్థితి పౌరసరఫరాల శాఖకు వస్తుంది. అని కేటీఆర్ తెలిపారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు.. ఎంత లిఫ్ట్ చేశారో శ్వేతపత్రం ప్రచురించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ బ్లాక్ లిస్టో పెట్టిన కేంద్రీయ బండార్పై వెంటనే బ్లాక్లిస్ట్ నుంచి తీసేసి టెండర్లో పాల్గొనేందుకు అనుమతించారో ప్రజలకు వివరంగా చెప్పాలన్నారు. ఇందులో వందల కోట్లు ముట్టిన మాట వాసస్తవమో కాదో ఎంక్వైరీ ద్వారా తేల్చాలన్నారు.

కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలనే ఉద్దేశంతో సన్న బియ్యం అందించే స్కీమ్ తీసుకొచ్చామని కేటీఆర్ తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అందులో కూడా స్కామ్ చేశారని చెప్పారు. మధ్యాహ్న భోజన పథకానికి 2.20 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కావాలి. దీనికోసం పౌరసరఫరాల శాఖ గ్లోబల్ టెండర్ పిలిచింది. ఇందులో కూడా అవే నాలుగు కంపెనీలు పాల్గొన్నాయి. బహిరంగ మార్కెట్లో సన్న బియ్యం ధర 42–45 రూపాయలు ఉంది. కానీ బహిరంగ మార్కెట్, మిల్లర్లను పక్కనబెట్టి టెండర్లు పిలిచారు. కిలోకు 15 రూపాయలు అదనంగా అంటే 57 రూపాయలతో టెండర్ ఖరారు చేశారు. 2.20 లక్షల మెట్రిక్ టన్నులకు 15 రూపాయలు అదనంగా అంటే 300 కోట్ల స్కామ్ జరిగింది. మొత్తంగా వెయ్యి, 1100 కోట్ల స్కామ్ జరిగింది. అని కేటీఆర్ వివరించారు.

ప్రతి సంవత్సరం రాష్ట్రంలోని రైతుల నుంచి పౌరసరఫరాల శాఖ కొని.. ఎఫ్సీఐకి అమ్ముతుంది. రైతుల నుంచి దొడ్డు, సన్న రకాల వడ్లు కొంటాం. మా ప్రభుత్వం హయాంలో కొనుగోలు చేసిన దాంట్లో 1.6 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం ఉంది. దాన్ని మిల్లింగ్ చేసి స్కూల్ డిపార్ట్మెంట్కు ఇస్తే.. కేవలం 60 వేల టన్నులు కొనాల్సి వచ్చేది. కానీ 1.6 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం ఉన్నప్పటికీ దాన్ని రూ. 22.59 పైసలకు అమ్మేశారు. అలా కాకుండా ఈ ధాన్యాన్ని మిల్లర్లకు ఇచ్చి సన్న బియ్యం తీసుకోవచ్చు. తద్వారా లక్ష టన్నుల సన్న బియ్యం కేవలం రూ. 35కే వచ్చేది. ఈ లక్ష టన్నులు పోనూ మిగిలిన దానికి టెండర్లు పిలుచుకోవాల్సింది. కానీ ఆ ధాన్యాన్ని అమ్మి.. సన్న బియ్యాన్ని ఎక్కువ ధరకు కొనుగోలు చేశారు అని తెలిపారు



# రూ. 2 కోట్ల విలువైన సెల్‌పోన్‌లు సీజ్ : హైదరాబాద్‌లో 31 మంది అరెస్ట్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో సెల్ఫోన్ల చోరీకి పాల్పడుతున్న 31 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముఠా నుంచి 713 సెల్ఫోన్లు, రెండు కంప్యూటర్లు, ఒక ల్యాప్టాప్, స్కూటర్, ఆటో రిక్షాను స్వాధీనం చేసుకున్నారు. ఈ 31 మందిని పోలీసులు రిమాండ్కు తరలించారు. సీజ్ చేయబడిన ఫోన్ల విలువ రూ. 2 కోట్లు అని పోలీసులు తెలిపారు. లంగర్హౌజ్లో ఈ నెల మొదట్లో ఓ వ్యాపారిని గుర్తు తెలియని దుండగులు హత్య చేశారు. ఇద్దరు దొంగలు కలిసి వ్యాపారిని హత్య చేసినట్లు పోలీసులు విచారణలో తేలింది. దీంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, సెల్ఫోన్ల చోరీ బయటపడింది. దొంగలు ఫోన్లను చోరీ చేసి, మరో గ్యాంగ్కు అప్పగిస్తున్నట్లు తేలింది. వీరు ఆ ఫోన్లను ఆఫ్రికన్ దేశాల్లో విక్రయిస్తున్నట్లు నిర్ధారణ అయింది. 15 మంది కలిసి సెల్ ఫోన్లను చోరీ చేస్తే మరో 16 మంది వాటిని కొనుగోలు చేసి, ఇతర దేశాల్లో విక్రయిస్తున్నారు.
ఆపిల్ ఐఫోన్, శ్యాంసంగ్, వివో, రియల్మీ, వన్ ప్లస్, ఒప్పో లాంటి ఖరీదైన ఫోన్లను చోరీ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. దొంగిలించిన ఫోన్లను ఎవరైతే కొనుగోలు చేస్తున్నారో.. వారు ముందే దొంగలకు డబ్బులు అప్పజెప్పి చోరీలకు ప్రోత్సహించినట్లు తేలింది.

# నేడే ఎమ్మెల్సీ ఎన్నికలు




**ఓటు హక్కు వినియోగించుకోనున్న 4.63 లక్షల మంది పట్టభద్రులు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి తెలంగాణ శాసనమండలికి సోమవారం ఉప ఎన్నికకు రంగం సిద్ధమైంది . అవిభాజ్య జిల్లాలైన వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోని 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తరించి ఉన్న ఈ నియోజకవర్గంలో మొత్తం 4.63 లక్షల మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. నవంబర్ 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగాం నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికైన తర్వాత బిఆర్ఎస్ కు చెందిన పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడింది. 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ, ప్రధాన పోటీ కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి మధ్యే ఉంది. , భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు. లోక్సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఉప ఎన్నిక ప్రధాన వర్గాల మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్కు ఇది ప్రతిష్టాత్మక పోరు, ఎందుకంటే గ్రాడ్యుయేట్ల మద్దతును కొనసాగిస్తున్నట్లు నిరూపించడానికి అది ప్రతిష్టాత్మకంగా మారింది. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు అనేది అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ ఇచ్చిన ముఖ్య వాగ్దానాలలో ఒకటి , 2024 చివరి నాటికి రెండు లక్షల ఖాళీలను భర్తీ చేయడానికి కట్టుబడి ఉన్నామని పార్టీ ఓటర్లకు భరోసా ఇవ్వడానికి ప్రయత్నించింది. తీన్మార్ మల్లన్నకు మద్దతుగా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు, ముఖ్య నేతలు ప్రచారంలో పాల్గొన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుని వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కాంగ్రెస్ నాయకులు ఓటర్లకు తెలిపారు. పార్టీ అభ్యర్థి రాకేశ్రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, సీనియర్ నేత టీ హరీశ్రావు సమావేశాల్లో ప్రసంగించారు. శాసనమండలిలో ప్రజల గళం వినిపించేలా రాకేష్ రెడ్డిని ఎన్నుకోవాలని పట్టభద్రుల ఓటర్లకు బీఆర్ ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

# కేసీఆర్ చేతిలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలుబొమ్మ



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః బీఎస్పీ లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేరింది కూడా కేసీఆర్ ఆదేశాల మేరకే అనేది అందరికి తెలుసని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లురవి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రవీణ్ కుమార్.. కొల్లాపూర్, అచ్చంపేట ని కల్లోలిత ప్రాంతంగా ప్రకటించాలని అంటున్నారని మండపడ్డారు. ఆయన వ్యాఖ్యలు కండిస్తున్న అన్నారు. వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారన్నారు. ఐపీయస్ అధికారిగా పని చేశారని గుర్తుచేశారు. అనంతపురంలో ఎస్పీ గా ఉన్నప్పుడు పరిటాల రవి హత్య జరిగిందన్నారు. అప్పుడు నీ మీద చర్యలు తీసుకుందా అప్పటి ప్రభుత్వం అని ప్రశ్నించారు. శ్రీధర్ రెడ్డి హత్య వెనక ఎవరున్నారు.. ఏంటి అని విచారణ జరుగుతుందన్నారు. దోషులను పెట్టుకుంటారు పోలీసులు అన్నారు. బుల్డోజర్ తో కొల్లాపూర్ లో ఇండ్లు కూల్చుతున్నారని ఆర్ఎస్పీ అన్నాడని, బుల్డోజర్ లకు కాంగ్రెస్ వ్యతిరేకం అన్నారు. మతిస్థిమితం లేకుండ మాట్లాడుతున్నాడు అన్నారు. ఆయన దారి తప్పిన పోలీసు లెక్క మట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ లో ఎస్పీగా ఉన్నప్పుడు బడుగు..బలహీన వర్గాల పిల్లల్ని కాల్చి చంపిన చరిత్ర నీది అంటూ మండిపడ్డారు. కల్లోలిత ప్రాంతాలు ఎంకౌంటర్ చేసినట్టు అనుకుంటున్నవా? అని ప్రశ్నించారు. కేటీఆర్.. కేసీఆర్ వ్యూహాలను అమలు చేస్తున్నాడు బీఎస్పీ లో ఉన్నప్పుడు కేసీఆర్ ని తిట్టి.. బీఆర్ఎస్ లో చేరి కేసీఆర్ పార్టీ టికెట్ తీసుకుని పోటీ చేశారన్నారు. కేసీఆర్ చేతిలో ఆటబొమ్మ అన్నారు. రేవంత్ మీద అక్కసు వెళ్లగక్కుతున్నాడు అన్నారు. ఏ రోజైన కేసీఆర్ఎమ్మెల్యే లను..ప్రతిపక్ష నేతలను పిలిచి మాట్లాడారా..? అని ప్రశ్నించారు. అందరిని పిలిచి మాట్లాడుతున్న రేవంత్ పై విమర్శలు సరికాదన్నారు. జూన్ 4 తర్వాత నాగర్ కర్నూల్ లో సభ పెట్టి చెప్తామన్నారు. భారీ మూల్యం చెల్లించుకుంటారు మీరు అంటూ సవాల్ విసిరారు.

# 5 నుంచి భారీగా బదిలీలు?

● 11లోగా అన్ని శాఖల్లో ప్రక్షాళన ● తహసీల్దార్ నుంచి ఐఏఎస్ దాకా ● సిద్ధమవుతున్న బదిలీల చిట్టా
● ఇంటెలిజెన్స్ నివేదికలే ప్రాథమికం ● సంఘాలతోనూ చర్చించిన సర్కారు
● ఉద్యోగ సంఘాలతోనూ చర్చించిన సర్కారు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎన్నికలు పూర్తవ్వడంతో ఇప్పుడు పూర్తిస్థాయిలో పరిపాలనపై దృష్టి సారించిన సీఎం రేవంతడ్డి.. ప్రభుత్వ శాఖల్లో సుదీర్ఘకాలంగా ఒకేచోట పాతుకుపోయిన వారికి స్థానచలనం కలిగించనున్నారా? ఆ స్థానాల్లో సమర్థులైన అధికారులను నియమిస్తారా? ఇందుకోసం పాలనాయంత్రాంగంలో తహసీల్దార్ మొదలు సీనియర్ ఐఏఎస్ అధికారి దాకా అన్ని స్థాయుల్లో భారీ బదిలీలకు కసరత్తు జరుగుతోందా? ఈ ప్రశ్నలకు అత్యంత విశ్వసనీయవర్గాలు ఔననే చెబుతున్నాయి. జూన్ 4న లోక్సభ ఎన్నికల కౌంటింగ్ పూర్తవ్వగానే కోడ్ ముగుస్తుంది. జూన్ 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ప్రభుత్వ యంత్రాంగంలో భారీ ప్రక్షాళన ఉంటుందని.. వరుసగా బదిలీల ఉత్తర్వులు వెలువడతాయని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. రేవంత్ సర్కారు అధికారంలోకి రాగానే అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ)ని బలోపేతం చేసింది. ఆ శాఖలో సమర్థులైన అధికారులతోపాటు.. కోర్టుల్లో కేసులు బలంగా నిలబడి, నిందితులకు శిక్షపడేలా పకడ్బంది చార్జిషీట్లు రూపొందించే సిబ్బంది, నిందితులు బెయిల్ పిటిషన్తో కోర్టులను ఆశ్రయిస్తే.. శక్తిమంతమైన కౌంటర్ వేసే సామర్థ్యమున్న సిబ్బందిని ఏసీబీకి తీసుకొచ్చింది. దాంతో.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది మొదలు.. అవినీతి అధికారులపై దాడులు పెరిగాయి. ఆదాయానికి మించి ఆస్తులున్న అధికారుల అరెస్టులు కూడా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో.. కొన్ని శాఖల్లో ఉన్నతాధికారులు మొదలు మధ్యస్థాయి అధికారులను బదిలీ చేయాలని రేవంత్ సర్కారు నిశ్చయించినట్లు తెలుస్తోంది.గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు బదిలీలు జరిగినా.. ఒకేచోట తిష్టవేసిన వారిపై సర్కారు ఇప్పుడు దృష్టిసారించింది. కొత్త జిల్లాల విభజన సమయంలోనూ ఆర్డర్ టు సర్వ్ కింద సర్దుబాట్లు జరిగినా.. కొందరు ఒకేచోట ఉండిపోయారని గుర్తించింది. నిబంధనల ప్రకారం రెండేళ్లకు మించి ఒకేచోట పనిచేసేవారిని బదిలీ చేయాలి. ఈ క్రమంలో.. ఆర్థిక, రెవెన్యూ, పోలీసు, వైద్య ఆరోగ్యం, పురపాలక-పట్టణాభివృద్ధి, వ్యవసాయం, విద్యుత్తు, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాలు, రవాణా ఇలా అన్ని శాఖల్లో బదిలీలు చేపట్టేందుకు సర్కారు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఒకరిద్దరు కీలక ఐఏఎస్ అధికారులను, పెద్ద సంఖ్యలో ఐపీఎస్లను బదిలీ చేయనున్నట్లు సమాచారం. పోలీసు శాఖలో ఇన్స్పెక్టర్లు మొదలు ఎస్పీల దాకా రెవెన్యూ శాఖలో తహసీల్దార్ మొదలు ఆర్డీవో, డీఆర్వో, కలెక్టర్ వరకూ బదిలీలు ఉంటాయని స్పష్టమవుతోంది. అటు పంచాయతీరాజ్ శాఖలో ఎక్స్టెన్షన్ అధికారులతోపాటు.. డివిజనల్ పంచాయతీ ఆఫీసర్లు, జిల్లా పంచాయతీ ఆఫీసర్లు(డీపీవో), జిల్లా పరిషత్ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్లకు స్థానచలనం తప్పదని తెలుస్తోంది. మరోవైపు.. స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖలో కొంత మంది సబ్-రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లు, డీఐజీలను బదిలీ చేయనుంది. ఈ శాఖలో 2023 ఆగస్టులో భారీస్థాయిలో బదిలీ జరిగాయి. కొంత మంది సబ్-రిజిస్ట్రార్లు, కింది స్థాయిలో అధికారుల బదిలీలు జరగలేదు. వీరి వల్ల సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు చెడ్డ పేరు వస్తోందన్న ఆరోపణలున్నాయి. ఇలాంటివారిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని సమాచారం. వీటితోపాటు.. ఇంటెలిజెన్స్ నివేదికలు, ఉద్యోగ సంఘాల నేతలతో అంతర్గత చర్చలు జరిగిన సమయంలో సేకరించిన వివరాలను తాజా బదిలీల్లో పరిగణనలోకి తీసుకునే అవకాశాలున్నట్లు సచివాలయ వర్గాల చెబుతున్నాయి.

## గ్రాడ్యుయేట్ ఓట్లను కొనుగోలు చేసేందుకు

# బీఆర్ఎస్ ప్రయత్నిస్తుంది

● తెలంగాణలో రేపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు
● బీఆర్ఎస్ పార్టీ రూ.30 కోట్లు కుమ్మరిస్తోందన్న రఘునందన్ రావు
● సీఈసీకి, తెలంగాణ సీఈవోకి లేఖ బీఆర్ఎస్‌కి చెందినవి
● పలు బ్యాంకు ఖాతాల వివరాలలో రఘునందన్ రావు ఫిర్యాదు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో అధికారం కోల్పోయిన భారత రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పట్టభద్రులు ఉప ఎన్నికల్లో ఓట్లు కొనుగోలు చేసేందుకు కోట్లాది రూపాయలు లావాదేవులు చేసిందని మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు ఆరోపించారు.
తెలంగాణలో సోమవారం మరో కీలక ఎన్నికల సమరం జరగనుంది. సోమవారం నాడు ఖమ్మం, నల్గొండ, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తున్నారు. బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి రాకేశ్ రెడ్డి ప్రధాన అభ్యర్థులుగా ఉన్నారు. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.
ఈ నేపథ్యంలో బీజేపీ నేత రఘునందన్ రావు బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేశారు. గ్రాడ్యుయేట్ ఓట్లను కొనుగోలు చేసేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని, అందుకు ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు. రూ.30 కోట్లతో గ్రాడ్యుయేట్ ఓట్లను కొనుగోలు చేయాలన్నది బీఆర్ఎస్ ప్రణాళిక అని ఆరోపించారు.
ఈ మేరకు రఘునందన్ రావు కేంద్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్, తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారికి లేఖ రాశారు. ఈ లేఖతో పాటు, బీఆర్ఎస్ వ్యక్తులకు చెందినవిగా పేర్కొంటూ పలు బ్యాంక్ ఖాతాల వివరాలను కూడా జోడించారు.
ఈ బ్యాంకు ఖాతాల్లో ఉన్న నగదును వెంటనే స్తంభింపజేయాలని, ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగేలా చూడాలని రఘునందన్ రావు ఎన్నికల సంఘాన్ని కోరారు.

# కీరవాణి స్టూడియోకు సీఎం రేవంత్ రెడ్డి

● తెలంగాణ రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ ● సంగీతం అందించాలని కీరవాణిని కోరిన సీఎం రేవంత్ రెడ్డి
● కీరవాణితో రేవంత్ రెడ్డి సమాలోచనలు ● జూన్ 2న సోనియా చేతుల మీదుగా గీతం ఆవిష్కరణ!



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'కు సంగీతం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రముఖ సినీ సంగీత దర్శకుడు కీరవాణిని కోరడం... మన తెలంగాణ గీతానికి పొరుగు రాష్ట్రం వారు సంగీతం అందించడమేంటని తెలంగాణ సినీ మ్యూజీషియన్స్ సంఘం (టీసీఎంఏ) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడం తెలిసిందే. ఆ మేరకు టీసీఎంఏ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసింది. అయితే, ఈ అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ రాయదుర్గంలోని కీరవాణి స్టూడియోకి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర గేయం రికార్డింగ్ పూర్తయిన నేపథ్యంలో... మరోసారి మార్పులు, చేర్పులపై కీరవాణితో సీఎం రేవంత్ రెడ్డి సమాలోచనలు చేశారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో, ఈ గీతాన్ని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ చేతుల మీదుగా విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే వీలైనంత త్వరగా పాటకు ఫైనల్ మిక్సింగ్ చేయాలని కీరవాణి భావిస్తున్నారు.
ఈ పాటను ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ 2003లోనే రాసిన సంగతి తెలిసిందే. ముందు నాలుగు చరణాలతో పాట రాసిన అందె శ్రీ 2009 నాటికి పూర్తి పాటను రూపొందించారు. అప్పటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా ఈ గీతం విశేష ప్రజాదరణ పొందింది.

# బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా మారిన 'రెమాల్'

● కానింగ్ ప్రాంతానికి దక్షిణ ఆగ్నేయ దిశగా 230 కి.మీ దూరంలో కేంద్రీకృతం ● ఈ రాత్రికి బెంగాల్, బంగ్లాదేశ్ మధ్య తీరాన్ని దాటే అవకాశం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:ఉత్తర బంగాళాఖాతంలో కొనసాగుతున్న 'రెమాల్' తుపాను నేడు తీవ్ర తుపానుగా రూపాంతరం చెంది. ప్రస్తుతం ఇది పశ్చిమ బెంగాల్ లోని కానింగ్ ప్రాంతానికి దక్షిణ ఆగ్నేయంగా 230 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. రెమాల్ తీవ్ర తుపాను ఈ రాత్రికి పశ్చిమ బెంగాల్ లోని సాగర్ ఐలాండ్స్, బంగ్లాదేశ్ లోని ఖేపుపారా మధ్య తీరం దాటనుందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. ఈ తీవ్ర తుపాను ప్రభావం పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీర ప్రాంతాలపై అధికంగా ఉండనుంది. ఈ తుపాను ప్రభావంతో గరిష్ఠంగా 135 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని ఐఎండీ చెబుతోంది. దీని ప్రభావం ఏపీపై లేనప్పటికీ, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని స్పష్టం చేసింది.

# ఇంటర్ పరీక్షల వాల్యుయేషన్‌లో అవకతవకలు?



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:విద్యార్థుల జీవితాలతో ఇంటర్ బోర్డు అధికారులు చెలగాటమాడారు. మూల్యాంకనంలో చేసిన తప్పిదానికి ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివిన సిల్వేరు సంహిత తీవ్రంగా నష్టపోయింది. ఆమె ద్వితీయ సంవత్సరం కామర్స్ అండ్ అకౌంటెన్సీ సబ్జెక్టులో 97 మార్కులు సాధిస్తే మూల్యాంకనం చేసిన అధ్యాపకులు మాత్రం 77 మార్కులు వేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం లో ఇంగ్లీష్లో 93, తెలుగు లో 93, మ్యాథమెటిక్స్ ఏలో 45, మ్యాథమెటిక్స్ బీలో 42, ఎకనామిక్స్లో 95, కామర్స్ అండ్ అకౌంటెన్సీ లో 98 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఇంగ్లీష్లో 92, తెలుగులో 99, మ్యాథమెటిక్స్ ఏలో 46, మ్యాథమెటిక్స్ బీలో 47, ఎకనామిక్స్లో 99 మార్కులను పొందారు. కానీ ద్వితీయ సంవత్సరం కామర్స్ అండ్ అకౌంటెన్సీ లో మాత్రం 77 మార్కులు వచ్చాయి. ఇంటర్ ఫలితాలను చూసి ఆమె తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆమె చదివిన కాలేజీ అధ్యాప కులు కూడా షాక్కు గుర య్యారు. రీవెరిఫికేషన్కు దరఖాస్తు చేయాలని సూచించారు.
దీంతో ఆమె రీవెరిఫికేషన్కు దరఖాస్తు చేశారు. కానీ ఆమెకు రీవెరిఫికేషన్లోనూ 77 మార్కులే వచ్చాయం టూ ఇంటర్ బోర్డు ప్రకటిం చింది. కానీ ఆమె రాసిన జవాబు పత్రాన్ని గమనిస్తే మూల్యాం కనం చేసిన అధ్యాపకులు తీవ్ర తప్పిదం చేశారు. తొలుత 97 మార్కులు వేసి దాన్ని 77 మార్కులకు తగ్గించడం గమనార్హం. ప్రతి ప్రశ్నకు తొలుత వేసిన మార్కులను చెరిపేసి తర్వాత మళ్లీ మార్కులు వేయడమే అందుకు నిదర్శనం.
ఇంటర్ బోర్డు అధికారులు సిల్వేరు సంహితకు న్యాయం చేయాలనీ, ఆ సబ్జెక్టులో ఆమె సాధించిన 97 మార్కులను వేయాలని, ఆమె కాలేజీ అధ్యాపకులు, తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# ఎన్టీయార్ జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి



**టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి దశరథ్**

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి దివంగత యన్ టి రామారావు జయంతి వేడుకలు ను ప్రభుత్వం నిర్వహించాలని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి. జె దశరథ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ విజ్ఞప్తి చేశారు ఈ నేల.28.05.2024..నాడు. సమిస్టే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన ఎన్ టి రామారావు 101.జయంతి వేడుకలను తెలంగాణ వ్యాప్తంగా జరుగుతోన్న దృష్యశ్యం ముఖ్యమంత్రి కి తెలుగు దేశం పార్టీ విజ్ఞప్తి చేసింది..ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎన్టీయార్ జయంతి వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలి.

# విశాఖలో వెలుగులోకి భారీ స్కామ్..




**బిహెచ్ సిరీస్ వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు..!**

విశాఖలో కొత్తరకం స్కామ్ వెలుగులోకి వచ్చింది. కార్ షోరూమ్లలో బీహెచ్ సిరీస్ రిజిస్ట్రషన్ పేరుతో భారీ మోసం బయటపడింది. ఈ మాయాజాలం కారణంగా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయల ఆదాయానికి గండి పడుతోంది. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టిన రవాణా శాఖ అధికారులు, అటు డీలర్లు, ఇటు వినియోగదారులకు షాక్ ఇస్తున్నారు.
విశాఖపట్నంలో ఫోర్ వీలర్ రిజిస్ట్రేషన్ స్కామ్ వెలుగు చూసింది. వాహన డీలర్లు ఈ స్కామ్కు పాల్పడ్డారు. సాధారణ వినియోగదారులు చెల్లించాల్సిన 17 శాతం లైఫ్ టాక్స్ను పక్క దారి మళ్లించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కొందరికి మాత్రమే అవకాశం ఉండే బిహెచ్రిజిస్ట్రేషన్ మినహాయింపు లను నొక్కేశారు. కేవలం 4 శాతం టాక్స్ జమ చేస్తూ ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారు కొందరు డీలర్లు. దీంతో విషయం తెలుసుకున్న రవాణా శాఖ అధికారులు రంగంలోకి దిగారు. విచారణ చేపట్టి చర్యలకు సిద్ధమయ్యారు.
నకిలీ పత్రాలతో వాహనాలను బిహెచ్ సిరీస్లో రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించిన డీలర్ల ఆథరైజేషన్ను సస్పెండ్ చేశారు రవాణా శాఖ అధికారులు. మోసానికి పాల్పడుతున్న త్రై స్టార్ మోటార్స్, వరుణ్ మోటార్స్, శివశంకర మోటార్స్ ఆథరైజేషన్ను సస్పెండ్ చేశామని, మరో 16 మంది డీలర్లకు నోటీసులు ఇచ్చామని టీవీ9కి వివరించారు విశాఖ డీటీసీ రాజారత్నం. అలా అక్రమంగా బిహెచ్ రిజిస్ట్రేషన్ చేయించిన వాహనాల రిజిస్ట్రేషన్ను రద్దు చేసి 17 శాతం లైఫ్ టాక్స్ కట్టిస్తున్నామన్నారు.
విశాఖపట్నంలో నివాసం ఉంటున్న వారికి అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో నివాసం ఉంటున్నట్లుగా, కేంద్ర ప్రభుత్వ, మల్టీనేషనల్ కంపెనీ ఉద్యోగులుగా తప్పుడు నివాస, ధృవీకరణ పత్రాలను సృష్టించి తద్వారా వాహనాలను ఆ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించారు కొందరు ప్రబుద్ధులు. తమ సేల్స్ను పెంచుకోవడం కోసం కొంతమంది డీలర్లు చేసిన ఈ తప్పుడు భాగోతం విశాఖలో వెలుగు చూసింది. దీంతో తనిఖీలు చేపడుతున్న రవాణా శాఖ అధికారులు సంబంధిత వాహనాన్ని సీజు చేయడంతో పాటు సదరు వాహనానికి తాత్కాలిక రిజిస్ట్రేషన్ జారీ చేసినందుకు డీలరు గుర్తింపును సస్పెండ్ చేస్తున్నారు.
విశాఖపట్నంలో నివాసం ఉంటూ, ఇతర రాష్ట్రాలైన అరుణాచలప్రదేశ్, నాగాలాండ్, ఇతర రాష్ట్రాల నకిలీ అడ్రస్ ప్రూఫ్ తో సిరీస్లో రిజిస్ట్రేషన్ పొందిన ప్రతి ఒక్క వాహనాన్ని సీజు చేయడంతో పాటు సంబంధిత వాహనాన్ని తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేసిన డీలర్లు, వాహన యజమానుల పై ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించినందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు.
మరోవైపు ధర తగ్గుతుందనే ఉద్దేశంతో ఈ రకంగా కార్లను కొనుగోలు చేసిన వినియోగదారులు అధికారుల చర్యలతో దిక్కుతోచని స్థితిలో పడిపోతున్నారు.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

● గత కొన్ని రోజులుగా హైదరాబాద్ లో తీవ్ర ఎండలు ● ఉదయం నుంచి ఎండ వేడిమి ● సాయంత్రానికి మారిన వాతావరణం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:గత కొన్ని రోజులుగా తీవ్ర ఎండలతో ఇబ్బంది పడుతున్న హైదరాబాద్ వాసులకు ఈ సాయంత్రం కురిసిన వర్షం ఉపశమనం కలిగించింది. నగరంలో సాయంత్రం వరకు ఎండ మండిపోగా, సాయంత్రానికి వాతావరణంలో మార్పు వచ్చింది. హైదరాబాదులోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఉప్పల్, దిల్ సుఖ్ నగర్, వనస్థలిపురం, సరూర్ నగర్, ఎల్బీ నగర్, నాచారం, హబ్సీగూడ, తుర్కయాంజాల్, నల్లకుంట, కాచిగూడ, మల్కాజ్ గిరి, హయత్ నగర్, పెద్ద అంబర్ పేట్ ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయం కావడంతో ట్రాఫిక్ కు ఇబ్బందులు ఎదురయ్యాయి.





# ఐపిఎల్ -17 విజేత

# కోల్కతా నైట్‌రైడర్స్

## ▪ సన్ రైజర్స్‌కు తీవ్ర నిరాశ ▪ ఏకపక్షంగా సాగిన ఐపీఎల్ ఫైనల్

ఐపీఎల్-2024 సీజన్ ముగిసింది. ఎంతో రసవత్తరంగా సాగిన సీజన్ ఫైనల్ మాత్రం అత్యంత ఏకపక్షంగా సాగింది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించిన కోల్కతా సునాయాసంగా విజయం సాధించింది. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్లో సన్రైజర్స్ హైదరాబాద్పై 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్లో ఏ దశలోనూ హైదరాబాద్ టీమ్ పై చేయి సాధించలేదు. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న హైదరాబాద్ 18.3 ఓవర్లలో 113 పరుగుల స్వల్ప స్కోరుకే ఆలౌటైంది.

హైదరాబాద్ బ్యాటర్లు అభిషేక్ శర్మ (2), ట్రావిస్ హెడ్ (0) మొదట్లోనే అవుట్ కావడంతో హైదరాబాద్ ఇన్నింగ్స్ తడబడుతూ మొదలైంది. ఆ తర్వాత బరిలోకి దిగిన రాహుల్ త్రిపాఠి (9), నితీష్ రెడ్డి (13), ఆదెల్ మార్క్రమ్ (20), షాబాజ్ అహ్మద్ (8), అబ్దుల్ సమద్ (4) వరుసగా వెనుదిరిగారు. కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 24 పరుగులతో టాప్ స్కోరర్గా నిలిచాడు. కోల్కతా బౌలర్లలో రస్సెల్ 3, స్టార్క్ 2, హర్షిత్ 2, అరోరా, వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్ తలో వికెట్ తీశారు. 114 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్కతా సునాయాసంగా ఛేదించింది. నరైన్ (6) త్వరగానే ఔటైనా మరో ఓపెనర్ గుర్బాజ్ (31 బంతుల్లో 39) రాణించాడు. వేగంగా ఆడిన వెంకటేష్ అయ్యర్ (26 బంతుల్లో 52) చివరి వరకు క్రీజులో నిలిచాడు. మరో బ్యాట్స్మెన్ శ్రేయాస్ అయ్యర్ (6 నాటౌట్)తో కలిసి కోల్కతాను విజయ తీరాలకు చేర్చాడు. దీంతో కోల్కతా 2 వికెట్లు కోల్పోయి 10.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి టైటిల్ సాధించింది.



### లబోదిబోమంటున్న బెట్టింగ్ రాయుళ్లు



చెన్నైలోని చెపాక్ స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబాద్, కోల్కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య జరుగుతున్న ఫైనల్ మ్యాచ్ చప్పగా సాగుతోంది టాస్ గెలిచిన హైదరాబాద్ పరుగుల వరద పారిస్తుందనుకుంటే 100 పరుగులు చేయడానికి నానా తంటాలు పడింది. ఈ సీజన్లో హార్డ్ హిట్టింగ్ అంటే ఏంటో రుచి చూపించిన హైదరాబాద్ ఓపెనర్లు అభిషేక్ శర్మ (2), ట్రావిస్ హెడ్ (0) మొదట్లోనే అవుట్ కావడంతో మ్యాచ్పై కోల్కతా పట్టు బిగించింది. తర్వాత బరిలోకి దిగిన బ్యాటర్లు కూడా రాణించకపోవడంతో హైదరాబాద్ 18.3 ఓవర్లలో 113 పరుగులకే ఆలౌటైంది. హైదరాబాద్ దారుణంగా నిరాశపరచడంతో ఆ జట్టు అభిమానులు నిరాశకు గురయ్యారు. అలాగే ఆ జట్టు తరఫున బెట్టింగ్ కాసిన వారు లబోదిబోమంటున్నారు. ఈ ఫైనల్ మ్యాచ్ చుట్టూ ఎన్నో అంచనాలు ఏర్పడడంతో కొన్ని వందల కోట్ల బెట్టింగ్ జరిగినట్టు తెలుస్తోంది. అయితే మ్యాచ్ ఏకపక్షంగా సాగుతుండడంతో చాలా మంది భారీగా నష్టపోయే ప్రమాదం ఉంది.

### లీగ్ మ్యాచ్లో అదరగొట్టారు.. ప్లే ఆఫ్స్లో తుస్సుమన్పించారు

ఐపీఎల్-2024 లీగ్ మ్యాచ్లో అదరగొట్టిన సన్రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ కీలకమైన ప్లే ఆఫ్స్లో చేతులెత్తేశారు. ఈ మెగా ఈవెంట్లో భాగంగా క్వాలిఫయర్-1, క్వాలిఫయర్-2లో నిరాశపరిచిన ఈ విధ్వంసకర జోడీ.. ఇప్పుడు చెపాక్ వేదికగా కోల్కతా నైట్రైడర్స్పై తుస్సుమన్పించారు. ఫైనల్ మ్యాచ్లో అభిషేక్ శర్మ రెండు పరుగులు చేయగా.. ట్రావిస్ హెడ్ అయితే ఏకంగా గోల్డెన్ డక్గా వెనుదిరిగాడు. కేకేఆర్ స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్.. అద్భుతమైన బంతితో అభిషేక్ను క్లీన్ బౌల్డ్ చేశాడు. మరోవైపు హెడ్ను వైభవ్ ఆరోరా సంచలన బంతితో బోల్తా కొట్టించాడు. హెడ్ విషయానికి వస్తే.. ఆఖరి 4 మ్యాచ్లో కేవలం 34 పరుగులు మాత్రమే చేశాడు. అందులో మూడు సార్లు హెడ్ డకౌటయ్యాడు.అదే విధంగా అభిషేక్ కూడా ఆఖరి మూడు మ్యాచ్లో కేవలం 16 పరుగులు మాత్రమే చేశాడు. ఈ క్రమంలో నెటిజన్లు వీరిద్దరిని ట్రోలు చేస్తున్నారు.


### మెగా టోర్నీలో సన్రైజర్స్ రెండు రికార్డులు


ఐపీఎల్ ఫైనల్ చరిత్రలోనే అత్యల్ప స్కోర్ నమోదు చేసిన జట్టుగా సన్రైజర్స్ రికార్డు మూటగట్టుకుంది. దాంతో, 2013లో చెన్నై సూపర్ కింగ్స్ పేరిట 125 పరుగులతో ఉన్న రికార్డు బద్దలైంది. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోర్తో రికార్డు నెలకొల్పిన సన్రైజర్స్ ఫైనల్లో స్కోర్ కొట్టిన జట్టుగా నిలిచింది. దాంతో, ఈ మెగా టోర్నీలో రెండు రికార్డులను సన్రైజర్స్ తన ఖాతాలో వేసుకుంది. ఐపీఎల్ ఫైనల్లో తక్కువ స్కోర్ కొట్టిన మూడో జట్టు రైజింగ్ పూణె సూపర్జెయింట్స్. 2017లో ఆర్పీఎస్ టీమ్ ముంబైపై 6 వికెట్ల నష్టానికి 128 రన్స్ చేసిందంతే. ముంబై ఇండియన్స్ 129 పరుగులతో నాలుగో స్థానం దక్కించుకోగా.. రాజస్థాన్ రాయల్స్ జట్టు 130 రన్స్తో టాప్-5లో నిలిచింది.

### ఈ తారల సందడి..

చెన్నై వేదికగా జరిగిన ఐపీఎల్ ఫైనల్లో కోల్కతా ఛాంపియన్ నిలిచింది. ఈమ్యాచ్కు పలువురు సినీ తారలు హాజరై సందడి చేశారు. ఐపీఎల్ ఫైనల్లో హైదరాబాద్ను 8 వికెట్ల తేడాతో ఓడించి మూడోసారి ఛాంపియన్గా కోల్కతా అవతరించింది. దీంతో రెండు నెలలకు పైగా సాగిన మెగా టోర్నీ ముగిసింది. ఫైనల్ మ్యాచ్కు పలువురు సినీ తారలు హాజరై సందడి చేశారు. టాలీవుడ్ అగ్రహీరో వెంకటేశ్, జాన్వీ కపూర్, రాజ్కుమార్ రావు, అనన్య పాండే, మహేశ్వరీ తదితరులు తళుక్కున మెరిసి అభిమానుల్లో జోష్ నింపారు. ఇక కోల్కతా టీమ్ యాజమాని షారుఖ్ ఖాన్, అతడి సతీమణి గౌరీ ఖాన్, కూతురు సుహానా ఖాన్, జుహీ చావ్లా తమ జట్టు ఆద్యంతం ఉత్సాహంగా కనిపించారు. కోల్కతా బ్యాటర్లు ఫోర్లు, సిక్సర్లు కొట్టినప్పుడు చప్పట్లతో మద్దతు తెలిపారు. చెన్నై వేదికగా జరిగిన ఈ మ్యాచ్లో హైదరాబాద్ తేలిపోయింది. ఈ సీజన్లో బ్యాటింగ్లో అద్భుతాలు చేసి అలరించిన సన్రైజర్స్.. ఫైనల్లో కేవలం 113 పరుగులకే కుప్పకూలింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 10.3 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆ జట్టులో వెంకటేశ్ అయ్యర్ (52) అర్ధశతకంతో మెరుపులు మెరిపించాడు. రహమనుల్లా గుర్బాజ్ (39) కీలక ఇన్నింగ్స్ ఆడాడు.







## తొలి బ్యాచ్‌తో వెళ్లని విరాట్ కోహ్లీ - హార్దిక్ పాండ్య

టీ20 ప్రపంచ కప్ సమరం కోసం టీమ్‌ఇండియా సమాయత్తమవుతోంది. అందులో భాగంగా కెప్టెన్‌తోపాటు కొందరు ఇప్పటికే అమెరికాకు వెళ్లిపోయారు. ఇంటర్నెట్ డెస్క్: జూన్ 2 నుంచి టీ20 ప్రపంచ కప్ (20 2024) మొదలుకానుంది. భారత్ తొలి మ్యాచ్లో ఐర్లాండ్ను ఢీకొట్టనుంది. ఇప్పటికే టీమ్‌ఇండియా తొలి బ్యాచ్ ఎందం అమెరికా బయల్దేరింది. కెప్టెన్ రోహిత్‌తోపాటు యువ క్రికెటర్లు అక్కడికి వెళ్లారు. సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లీతోపాటు ( ) వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్య ( ) ఇంకా వెళ్లలేదు. ఐపీఎల్లో వీరి మ్యాచ్లు కూడా లేవు. అయినా వెళ్లకపోవడానికి విభిన్న కారణాలు ఉన్నాయి.

**విరాట్ విషయంలో..**

ఐపీఎల్లో అద్భుత ఫామ్లో భారీగా పరుగులు సాధించిన విరాట్ కోహ్లీ యూఎస్ వెళ్లే విషయంలో ఓ సమస్య వచ్చింది. అతడి వీసాకు సంబంధించి పేపర్ వర్క్ పెండింగ్లో ఉన్నట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. మే 30న అమెరికాకు బయల్దేరతాడని సమాచారం. దీంతో బంగ్లాదేశ్తో వార్మప్ మ్యాచ్కు అందుబాటులో ఉండకపోవచ్చు. బంగ్లాతో జూన్ 1న టీమ్‌ఇండియా వార్మప్లో తలపడనుంది.


**లండన్లో హార్దిక్..?**

వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్య ప్రస్తుతం లండన్లో ఉన్నట్లు తెలుస్తోంది. తన భార్య నటాషా స్టాంకోవిచ్తో విడిపోతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో పాండ్య లండన్ వెళ్లడం గమనార్హం. ఐపీఎల్ 17వ సీజన్లో ముంబయి జట్టు ఘోర ప్రదర్శన చేయడంతో కెప్టెన్గా వ్యవహరించిన పాండ్యపై తీవ్ర విమర్శలు వచ్చాయి. తాజాగా విడాకుల వార్తలు కూడా రావడంతో అతడు లండన్ వెళ్లినట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. అక్కడ నుంచే నేరుగా యూఎస్కు వస్తాడని తెలుస్తోంది.



# నిప్పులు చెరిగిన బౌలర్స్

## 113 పరుగులకే ఆలౌట్







ఐపీఎల్ సీజన్ 2024లో సంచలన విజయాలు నమోదు చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్.. కీలకమైన ఫైనల్ పోరులో పూర్తిగా చేతులేత్తేసింది. హైదరాబాద్ బ్యాటర్లు పోటీ పడి మరీ పెవిలియన్కు క్యూ కట్టడంతో ప్రతిష్టాత్మక ఫైనల్ మ్యాచ్లో ఎస్ఆర్హెచ్ తక్కువ పరుగులకే చాప చుట్టేసింది. కాగా, ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్లో భాగంగా చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా ఆదివారం సన్ రైజర్స్ హైదరాబాద్, కోల్కతా నైట్ రైడర్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్కు దిగిన హైదరాబాద్ 18.3 ఓవర్లలో 113 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. సీజన్ ఆసాంతం అద్భుతంగా రాణించిన టాపార్డర్ కీలకమైన ఫైనల్ మ్యాచ్లో చేతులేత్తేసింది. ఈ సీజన్లో సిక్సుల వర్షం కురిపిస్తూ ఆకట్టుకున్న యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ కేవలం 2 పరుగులు మాత్రమే చేసి ఔట్ కాగా, ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ ట్రావిస్ హెడ్ డకౌట్ అయ్యి పూర్తిగా నిరాశపర్చాడు. సునామీ ఇన్నింగ్లతో రెచ్చిపోతున్న ఇండియన్ ప్లేయర్ రాహుల్ త్రిపాఠి 9 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. తెలుగు సంచలనం, బర్త్ డే బాయ్ నితీష్ రెడ్డి 10 పరుగులే చేసి ఔట్ అయ్యాడు. ఈ సీజన్లో హైదరాబాద్కు ఒంటి చేత్తో విజయాలు అందించిన క్లాసెన్ కూడా కేవలం 16 రన్స్ మాత్రమే చేసి ఈ మ్యాచ్లో ఏమి చేయలేకపోయాడు. మార్క్రమ్ 20 రన్స్ చేసి పర్వాలేదనిపించాడు. కెప్టెన్ కమిన్స్ చివర్లో 24 పరుగులు చేసి హైదరాబాద్ను మూడంకెల స్కోర్ దాటించాడు. కోల్కతా స్టార్ బౌలర్ మిచెల్ స్టార్ నిప్పులు చెరిగే బంతులతో హైదరాబాద్ బ్యాటర్లను వణికించాడు. రెండు వికెట్లు తీసి హైదరాబాద్ను ఆరంభంలోనే కోలుకోలేని దెబ్బకొట్టాడు. కేకేఆర్ స్టార్ ఆల్ రౌండర్ రస్సెల్ 3 వికెట్లు తీసి ఎస్ఆర్హెచ్ నడ్డి విరిచాడు. హర్షిత్ రాణా రెండు వికెట్లు తీయగా.. సునీల్ నరైన్, వైభవ్ ఆరోరా, వరుణ్ చక్రవర్తి తలో వికెట్ సాధించారు. అనంతరం కేకేఆర్ 114 పరుగులు స్వల్ప లక్ష్యంగా బరిలోకి దిగింది.

**కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అరుదైన రికార్డు**



ఐపీఎల్ 2024 ఫైనల్ జరుగుతోంది. అయితే ఈ మ్యాచ్కు ముందే కోల్కతా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అరుదైన రికార్డు నెలకొల్పాడు. ఐపీఎల్ 2024 ఫైనల్ సందర్భంగా శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్ చరిత్రలోనే ఓ కొత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఐపీఎల్ ఫైనల్లో రెండు వేర్వేరు జట్లకు సారథ్యం వహించిన తొలి కెప్టెన్గా శ్రేయాస్ అయ్యర్ ఘనత సాధించాడు. 2020 సీజన్ ఐపీఎల్ ఫైనల్లో ఢిల్లీ క్యాపిటల్స్కు కెప్టెన్గా వ్యవహరించిన శ్రేయస్ అయ్యర్.. 2024 ఐపీఎల్ ఫైనల్లో కోల్కతాకు కెప్టెన్గా వ్యవహరిస్తున్నాడు. 2020 సీజన్ ఫైనల్లో అయ్యర్ నేతృత్వంలో కోల్కతా నైట్రైడర్స్.. ముంబయి ఇండియన్స్తో తలపడింది. ఆ మ్యాచ్లో అయ్యర్ 50 బంతుల్లోనే 65 పరుగులు సాధించి నాటౌట్గా నిలిచాడు. అయితే అయ్యర్ పోరాటం వృథాగానే మిగిలింది. ఆ మ్యాచ్లో విజయం సాధించిన ముంబయి ఇండియన్స్ కప్పు ఎగరేసుకుపోయింది. ఆ తర్వాత ఢిల్లీ నుంచి కోల్కతాకు మారిన శ్రేయస్ అయ్యర్.. 2024 సీజన్లో కోల్కతాను సైతం ఫైనల్ చేర్చాడు. . గత మ్యాచ్ ప్రదర్శన ఆధారంగా షాబాజ్ అహ్మద్కు చోటు దక్కింది. అయితే టాస్ గెలిచిన హైదరాబాద్కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. తొలి ఓవర్లోనే ఫామ్లో ఉన్న అభిషేక్ వర్మను.. మిచెల్ స్టార్క్ క్లీన్ బౌల్డ్ చేశాడు.

స్టార్క్ వేసిన బంతికి.. అభిషేక్ వర్మ వద్ద సమాధానమే లేకుండా పోయింది. క రెండో ఓవర్లోనే డేంజరస్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ సైతం వెనుదిరిగాడు. వైభవ్ అరోరా బౌలింగ్లో ట్రావిస్ హెడ్.. కీపర్కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఐదో ఓవర్లో రాహుల్ త్రిపాఠి సైతం మిచెల్ స్టార్క్ బౌలింగ్లో క్యాచ్ అవుట్ అయ్యాడు. దీంతో ఎస్ఆర్హెచ్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది.

**ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన హైదరాబాద్**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 సీజన్లో ఆఖరి పోరుకు సమయం ఆసన్నమైంది. కోల్కతా నైట్రైడర్స్, సన్రైజర్స్ హైదరాబాద్ టైటిల్ కోసం తాడోపేడో తేల్చుకోవడానికి సిద్ధమయ్యాయి. చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా మరి కాసేపట్లో ఫైనల్ పోరు మొదలుకానుంది. ఈ మ్యాచ్లో సన్రైజర్స్ జట్టు టాస్ గెలిచింది. ఎస్ఆర్హెచ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ బ్యాటింగ్ ఎంచుకుని.. కేకేఆర్ను మొదట బౌలింగ్కు ఆహ్వానించాడు. ఎస్ఆర్హెచ్ మొదట బ్యాటింగ్ చేస్తుండటంతో భారీ స్కోర్ నమోదు అయ్యే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. బలాబలాల పరంగా ఇరు జట్లు సమవుజ్జీలుగా కనిపిస్తుండటంతో ఏ జట్టు గెలుస్తుందోనని అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. ఇప్పటి వరకు చెరో రెండు టైటిల్స్ గెలిచిన ఎస్ఆర్హెచ్, కేకేఆర్.. ముచ్చటగా మూడో టైటిల్పై కన్నేశాయి. మరి 2024 ఐపీఎల్ సీజన్ విజేత ఎవరో తెలియాలంటే మరి కొన్ని గంటలు ఆగాల్సిందే.

జట్లు:

సన్రైజర్స్ హైదరాబాద్ (ప్లేయింగ్ ): ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, రాహుల్ త్రిపాఠి, ఐడెన్ మార్క్రామ్, నితీష్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్(), షాబాజ్ అహ్మద్, పాట్ కమిన్స్(సి), భువనేశ్వర్ కుమార్, జయదేవ్ ఉనద్కత్, టి నటరాజన్

**ఫైనల్: చేతులేత్తేసిన టాపార్డర్.. పీకల్లోతూ కష్టాల్లో హైదరాబాద్**

కోల్కతా నైట్ రైడర్స్ (ప్లేయింగ్ ): రహ్మానుల్లా గుర్బాజ్ (), సునీల్ నరైన్, వెంకటేష్ అయ్యర్, శ్రేయాస్ అయ్యర్ (సి), రింకు సింగ్, ఆండ్రీ రస్సెల్, రమణదీప్ సింగ్, మిచెల్ స్టార్క్, వైభవ్ అరోరా, హర్షిత్ రాణా, వరుణ్ చకరవర్తి



## చరిత్ర సృష్టించిన

# దీపా కర్మాకర్

భారత స్టార్ జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ చరిత్ర సృాఎష్టించింది. ఏషియన్ జిమ్నాస్టిక్ ఛాంపియన్షిప్లో గోల్డ్ మెడల్ గెలిచిన తొలి భారత అథ్లెట్గా చరిత్రకెక్కింది. ఉజ్బెకిస్థాన్ వేదికగా ఆదివారం ముగిసిన ఈ టోర్నీలో వ్యక్తిగత వాల్ట్ విభాగంలో దీపా కర్మాకర్ బంగారు పతకం సాధించింది. మొత్తం 8 మంది జిమ్నాస్టు ఫైనల్ చేరగా.. అసాధారణ ప్రదర్శనతో దీపా కర్మాకర్ అగ్రస్థానంలో నిలిచి పసిడి పతకాన్ని అందుకుంది. చివరిసారిగా 2015లో ఇదే టోర్నీలో కాంస్య పతకాన్ని అందుకున్న దీపా కర్మాకర్.. తాజా



ఎడిషన్లో అసాధారణ ప్రదర్శనతో సత్తా చాటింది. 30 ఏళ్ల కర్మాకర్ ఫైనల్లో 13.566 సగటును నమోదు చేసింది. నార్త్ కోరియాకు చెందిన కిమ్ సన్ హ్యాంగ్(13.466), జో క్యోంగ్(12.966) రజత, కాంస్య పతకాలు అందుకున్నారు.



2016 రియో ఒలింపిక్స్లో దీపా కర్మాకర్ నాలుగో స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. 2014లో గ్లాస్గో వేదికగా జరిగిన కామన్వెల్త్ గేమ్స్లో దీపా కర్మాకర్ కాంస్య పతకాన్ని అందుకుంది. నిషేధిత ఉత్ప్రేరకం తీసుకుందనే కారణంతో దీపా కర్మాకర్పై 21 నెలల నిషేధం పడింది. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ బరిలోకి దిగిన దీపా కర్మాకర్.. ఫస్ట్ టోర్నీలో పసిడితో మెరిసింది.

**ఏషియన్ జిమ్నాస్టిక్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ గెలిచిన పతకాలు**

దీపా కర్మాకర్- వ్యక్తిగత వాల్ట్ విభాగం(2015)- కాంస్యం. ప్రణతి నాయక్- వ్యక్తిగత వాల్ట్ విభాగం (2019)-కాంస్యం. ప్రణతి నాయక్- వ్యక్తిగత వాల్ట్ విభాగం(2022)-కాంస్యం. దీపా కర్మాకర్- వ్యక్తిగత వాల్ట్ విభాగం(2024)- గోల్డ్ మెడల్.

# టైటిల్ కోసం తప్పని నిరీక్షణ

## మలేషియా మాస్టర్స్ ఫైనల్లో సింధు ఓటమి



ఒలింపిక్స్ సమీస్తున్న వేళ.. సూపర్ సిరీస్ టైటిల్ను నెగ్గి ఆత్మవిశ్వాసం పెంచుకుందామని భావించిన పీవీ సింధుకు నిరాశే ఎదురైంది. తెలుగు తేజం, స్టార్ షట్లర్ పీవీ సింధు (మలేషియా మాస్టర్స్ ఫైనల్లో ఓటమిపాలైంది. సూపర్ సిరీస్ టైటిళ్ల కరవు తీర్చుకోవాలని, రెండేళ్ల నిరీక్షణకు తెరదించాలని భావించిన సింధుకు మరోసారి నిరాశే ఎదురైంది. మలేషియా మాస్టర్స్ ఫైనల్లో చైనాకు చెందిన వాంగ్ జి యి చేతిలో 21-16, 5-21, 16-21 తేడాతో ఓడిపోయింది. పారిస్ ఒలింపిక్స్కు ముందు జరిగిన ఈ సూపర్ సిరీస్ టైటిల్ను నెగ్గి ఆత్మవిశ్వాసం పెంచుకుందామని పీవీ సింధు భావించింది. మొదటి రౌండ్లో ఆధిక్యం సాధించిన సింధుకు అసలైన పోటీ రెండో రౌండ్ నుంచి ఎదురైంది. ప్రత్యర్థి వాంగ్ ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా సెకండ్ రౌండ్లో చెలరేగిపోయింది. ఇద్దరు క్రీడాకారిణులు చెరొక రౌండ్ గెలిచి సమంగా నిలిచారు. విజేతగా తేల్చే చివరి రౌండ్ ఉత్కంఠభరితంగా సాగింది. వాంగ్ మరోసారి కీలక సమయంలో దూకుడు పెంచి చివరి రౌండ్లోనూ గెలిచి టైటిల్ను కైవసం చేసుకుంది. దాదాపు 79 నిమిషాలపాటు సాగిన పోరులో సింధుకు ఓటమి తప్పలేదు.

